UNIVERSAL
LIBRARY

OU_206201

UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T170 V44 J Accession No. T 1630

Author వెంకట సుబ్బారావు

Title జ్ఞాన భాస్కరము 1930

This book should be returned on or before the date last marked below.

THIS LITTLE PRODUCTION

is

WITH DEEP SYMPATHY

Most lovingly dedicated

TO ALL THOSE

THAT HAVE LAID DOWN THEIR LIVES

in the service of

THE WORLD WIDE HORRID

EUROPEAN WAR

to deside the fate
of

THIS PITEABLE WORLD

with Complete victory to the allies

The English, The French, The Americans,

&

THE INDIANS.

WITH THE STRONGEST FAITH

in

GOD AS LOVE & MAN AS BROTHER



BI DIDAS, CIGARETTE ROW, THRITHWAM & SCOUTS.
బీడీదాస్, సిగరెట్ రావ్, త్రిత్వము, స్కౌట్సు.

విజ్ఞాపనము.

ఈ లోకములో, ధర్మాధర్మపరిజ్ఞానధురంధరులును, శాంతాత్ములును, దయార్ద్రహృదయులును, నిరంతర పరోపకారపరాయణులును, నగు మహాత్ములు, మరణానంతరమున, మృతజీవులని, యెల్లవారలచేతను, బరిగణింపఁబడు చుందురట సుప్రసిద్ధంబకదా!

మృతజీవుం డనియే, చెప్పవలసిన భరతుఁ డను రాజచంద్రుండు పరిపాలించిన యీహిందూ దేశంబున కదృష్టవశముచేతనే, నిశ్చయముగా నిట్లు చెప్పవలసనే, దూరదృష్టి విరాజితంబును, శక్తిసంపన్నంబును నగు నింగ్లీషు ప్రభుత్వము లభించియున్న దని, ముమ్మాటికిం జెప్పవలసి యున్నది.

శాంతిసుఖంబుల కావాసం బగు నీప్రభుత్వంబు కలిమిచేతనే, దేశ మనేకవిధంబుల, నభివృద్ధినిం గాంచు చున్నది. లోకములోఁ గల యన్ని విషయంబులలో, నారోగ్యవిషయమే, సర్వోత్తమ మయిన దని, చక్కఁగా గ్రహించి, మనదొరతనమువారు, సంవత్సరమున కొకవారము, „ ఆరోగ్యవారము" గా, దేశములోని బాలబాలికాపాఠశాలలు, పరిగణించు చుండునట్లు లోకశాసనము **నేర్పరచి యున్నందుల కెంతయు సంతసింపవలసియే యున్నది.**

ఏతత్సందర్భంబున, సుఖాధారార్థ్యంశములెన్నియో కలిగి యుండునట్టుల చిన్నసంభాషణ పుస్తకము వ్రాయఁబడి యున్నది. ఇందలి కొంతభాగము, మాపాఠశాలయందలి విద్యార్థులచేఁ జక్కఁగా, నానందజనకంబుగఁ, బ్రదర్శింపఁబడి యున్నది.

ఇందలి యనేకాంశంబులలో, నేయొక్కయంశమైన, నేయొక్క చదువరికైన, నించుకైనను, మేలుఁ జేయఁ గలిగినచో, నాపడినప్రయాసము వ్యర్థ కాలేదుగదా యని సంతోషించుచుందు నని తెలియఁ జేయుచున్నాఁడను.

విద్యాశాఖవారును, పాఠశాలలయందలి యుపాధ్యాయులును, బాలురును, బాలికలును, దీనికిం దగినప్రోత్సాహముసు గలిగించెదరని హృదయపూర్వకముగా నమ్ముచున్నాఁడను.

1–1–1930,
ఆర్యాపురము,
రాజమహేంద్రవరం } తోలేటి వెంకటసుబ్బారావు.

కృతిపతిప్రశంస.

గీ. భాసురం బగుచుండు విజ్ఞానభాస్కరంబుఁ,
గరము భీతిగఁ బశ్చిమఖండమందు,
జరగి యున్నట్టి భీకరసమరమందు,
దయయె దైవంబు, నరుఁడె సోదరుఁ డనుకొని,
సంతసంబుగ, లోకంబ శాంతికొఱకె,
పూని, ప్రాణముల్, ధారగాఁ బోసినట్టి
ధర్మపరులకు, నాదుసోదరుల కెల్లఁ,
బరమశాంతుల కాఫీరవరుల కెల్ల,
డింపుపడ నుంచి, నామదియుంచుఁ, జేసి
నిండఁ, గృతి నొసంగెదఁ, గృతజ్ఞుండ నగుచు.

జ్ఞానభాస్కరము.

మొదటి ప్రకరణము.

ప్రదేశము:—తమాషాపట్టణము.

ధనాలధర్మాలసెట్టిగారిమేడ.

ఆరోగ్యరావు ప్రవేశించుచున్నాఁడు.

ఆరోగ్యరావు—ఆహా! నా కెంత యారోగ్యముగా నున్నది! ఎంత సంతోషముగా నున్నది! బాగుగాఁ జదువుకొనుచున్నాను. బాగుగా నాడుకొనుచున్నాను. ఏరోజుపాఠము లారోజుననే చదువుకొనుచున్నాను. ఉదయముననే లేచి, కంఠస్నానమో, శిరస్నానమో చేసి, శ్రద్ధగాఁ జదువుకొనుచున్నాను. ప్రతిరోజును, సకాలమున, బడికి వెళ్లుచున్నాను. ఉపాధ్యాయులు చెప్పుచుండుసంగతు లన్నియు బాగుగా శ్రద్ధగా వినుచున్నాను. పుస్తకములలో వ్రాసినవి, వ్రాసికొనుట మాత్రమే కాక, చదువుకొనుచున్నాను. ఎప్పటిలెక్కలు అప్పుడు తప్పకుండఁ జేసికొనుచున్నాను. అల్లరిపను లేవియుఁ జేయకుండ నున్నాను. చక్కఁగాఁ జదువుకొను మంచినడవడిగల పిల్లలతోనే సహవాసముచేయుచున్నాను. దస్తూరి బాగుగాఁ గుదురునట్లు తప్పకుండఁ బ్రతిరోజును, ఇంగ్లీషు తెలుఁగుకాపీలు అనయము, ఒక్కొక్కటి పుటను, వ్రాసికొనుచున్నాను.

ఇంక నా కేమి కావలెను? పెద్దపరీక్షలో నీయేడు గూడ తప్పకుండ జయమునే పొందెదను. మాతల్లిదండ్రులు, మాయుపాధ్యాయులు, మాస్నేహితులు, అందఱును, సంతోషించెదరు.

ఇదిగో! సిగరెట్ రావు, బీడీదాసు, త్రిశ్వముగారు, ఇంక నితరస్నేహితులు, చాలమంది వచ్చియున్నారు. భరద్వాజము, కోకిలరావు, నింకను రాలేదు. తారకరామ్ టోపీదాసు రాకపోయిన యెడల, సభకుఁ గొఱయే యుండదుగదా!

బ్రదర్స్! మనము, "జ్ఞానబోధకసమాజము" స్థాపించియున్నాముగదా! మన మేకార్యమైన నారంభించునప్పుడును, ముగించునప్పుడును, దైవప్రార్థన తప్పక చేయవలయును. విజయసంసిద్ధికి, మన మందఱమును, నిలువఁబడి, కన్నులు మూసికొని, కోరెదముగాక. ప్రార్థనాపూర్వకముగా, నా ననుకరణా [illegible] ప్రార్థన చేయవలసి యున్నది.

ఆ [illegible], [illegible], [illegible] ప్రార్థన [illegible], [illegible] [illegible]. [illegible], [illegible] [illegible] [illegible].

అందఱు—నిలువఁబడి, కన్నులుమూసికొని యున్నారు.

ఆరోగ్య—లేచి, కన్నులు మూసికొని, స్వయంభువుండవును, సంపూర్ణజ్ఞాన స్వరూపుండవును, సర్వశక్తిసంపన్నుండవును, పరమ కరుణానిధివియును, సర్వవ్యాపివియును, అగు నో పరమేశ్వరుఁడా! ఇవె మా యొక్క భక్తిపూర్వకము లైన యనేకవందనములు. పిపీలికాది బ్రహ్మపర్యంతమును గల సర్వప్రాణి [illegible]

విలాసార్థముగా సృజించి, నిరంతర కృపాతరంగితాంతరంగంబునఁ గాపాడుచుఁ, గతిశాసనంబులు శాసించి, సూర్యచంద్రాది గ్రహములును, బంచభూతంబులును, సర్వంబును, అణుమాత్రంబును, గ్రమము దప్ప కుండునట్లుగాఁ, దమతమనియమితకార్యంబులు, చక్కఁగా నెరవేర్చుకొనుచుండునట్లుగా, నత్యంతాద్భుతావహంబుగ, నడపించు చున్ననీ కనేక కృతజ్ఞతా పూర్వకములయిన వందనంబులు సమర్పించు చున్నారము.

పాపులమును, దీనులము నై నమమ్ముఁ గరుణఁ జూచి, రక్షింపఁ బదింబదిగఁ బ్రార్థించుచున్నారము. లేశమాత్రంబును, నీ కరుణలేక, మే మేకార్యంబు నయినను, జేయఁ జాలము.

ఈలోకములోఁ, గొందఱు మూఢాత్ములు, అజ్ఞానాంధకారనిమగ్నమానసు లయి, కన్న గానక, తామే సర్వజ్ఞుల మనియు, సర్వంబునకుఁ దామే కర్తల మనియు, నిర్ణయించు చుండుదురు. అట్టి గర్వాంధకారమును, మనుష్య హృదయంబులను, వాసింపక యుండు నట్లనుగ్రహింపుము ప్రార్థనాపూర్వకముగా వేఁడికొను చున్నారము.

త్రిశ్వవము—అయ్యో! నాజీవితకాలములో, నే నెన్నఁడును, బ్రార్థించినదే యుండలేదు. ప్రార్థన లాత్మబోధ లనియే నమ్ముచుండెడువాఁడను. ధ్యానము సోమరితనమనియే యెంచుచుండెడువాఁడను. ప్రార్థనలాలకించువాఁడు, దేవుఁడనువాఁడొకఁడు లేనేలేఁడనుకొనుచుండెడువాఁడను. అయ్యో! నే నెంతపాపాత్ముఁడను. మనయారోగ్యరావు ప్రార్థన వినినప్పటినుండియు,

నామన స్సాపరమపావనుం డగుదేవునివైపున కాశ్చర్యకరంబుగ నాకర్షింపఁబడు చున్నది. ఆహా! సర్వార్థప్రదాయక మగు ప్రార్థనయం దెంతబల మయిన నున్నదిగదా!

ఆరోగ్య—ఔను. మనత్రిత్వము చెప్పినట్లు ప్రార్థనయం దెంతబల మైన నున్నది! అది సత్యము. ముమ్మాటికిని సత్యము. అది హృదయపూర్వకముగాఁ బ్రార్థించువారిమనస్సులకే తెలియవలెను. వినుండు నేను జెప్పఁబోవుసంగతులు. అదంతయు దేవునిదయవల్లనేకదా కలుగు చున్నది! మన మప్పుడప్పుడు, మంచిమంచిసంగతులనుగుఱించి, మాట లాడు చుండినయెడల నది మనకు చాల మేలు చేయునుసుమా!

బీడీదాస్—ఔనురా! మనకే కాదు. చిన్నవారి కందఱికిని గూడఁ, జాల ఉపకారము చేయకమానదు.

సిగరెట్‌రావు—ఈరోజున నేవిషయమును మాటలాడునది

ఆరోగ్య—ఏవిషయమా? లోకములోఁ గలయన్నివిషయములలోను, మిక్కిలి ముఖ్య మైనది ఆరోగ్యము అని నీకుఁ దెలియదురా? దానినిగుఱించియే మాటాడుదము.

బీడీదాస్—ఆరోగ్య మన నేమిటిరా?

ఆరోగ్య—ఆరోగ్య మనినఁ దెలియదురా? ధర్మపాఠము లో రెండవదే సుగూడ నేర్చుచున్నావు. మూఁడవదేఁడుగూడ, ముచ్చటగా నాటలతోను, పాటలతోను, జరపుకొను చుందువు కాఁబోలు! ఏమియు రోగము లేకుండ, శరీరములోను, మనస్సులోను, నెమ్మదిగా నుండుటయే యారోగ్యమురా!

త్రిత్వము—అబ్బో! వీళ్లందఱు పోగుపడి, మహా ఆర్గ నైజ్డ్ బాడీ వలె పెద్దసభచేసి, యేదో లోక మంతయుం దల్లక్రిందుచేసి, లోకులసొమ్ము గుల్ల చేసి, యుద్ధించునట్లు, టాక్ చేస్తున్నారు. ఏమున్నది?

చప్పట్లు వింటారు. గుసగుసలు వింటారు. పకపకలు చూస్తారు. కొంత వినబడుతుంది. కొంత వినబడదు. వినువారిమనస్సులలో, బాగుగా నాటుకొనవలయు నని, చేతులు త్రిప్పుకొంటారు. కాళ్లు త్రిప్పుకొంటారు. బల్లలమీద గుద్దుతారు. కుర్చీలు ముందుకు, వెనుకకు, లాగుతారు. ఉపమాలు తింటారు. కాఫీటి తాగుతారు. కిల్లీలు వేస్తారు. గంటో, రెండుగంటలో, నాలుకలు చీలిక లగునట్లుగా, ఏదేదో! ఒకచెత్త, విన్నదో! చెప్పనిదో! చెప్పెదరు. ఉస్సంటారు. బెల్ కొట్టుతారు సైలెన్స్ ప్లీజు అంటారు. వాచీలు చూచుకొంటారు. ఏదో! ఎంతో! చేసినామని, యిటుఅటు త్రిప్పుకొనుచు నెవరియింటికి వారు దయచేసెదరు. తరువాత నెవరిమాటలు వారు వ్రాసుకొను చుందురు. ఇంతయేరా మీ మీటింగులు, ఓహోహో! దేశములోనందఱును లెక్చరర్లే అయిపోవు చున్నారు. అందఱును ఆరేటర్లే అయిపోవు చున్నారురా! ఆహా! దేశము ఆసేతు హిమాచల పర్యంతము కాలక్షేపమునం దెంతయభివృద్ధి పొందు చున్నదిరా!

ఆరోగ్య—నీ వీలాగు డిస్టర్బింగుగా, డిజానరింగుగా, లాఫ్ చేస్తూ, సత్యమైనప్పటికి, పెర్‌ఫెక్ట్ ట్రూత్ అయినప్పటికి, మాటాడఁ గూడదు.

బీడీదాస్—ఒస్స! ఎంతవాఁడ వయినావురా? ఆరోగ్య
రావూ! నీచమత్కారపుమాటలు నీకే తగునురా! నీకెంత తెలి
వైన నున్నదిరా! దేశములో నీలాగు దిరిగి, టక్కరిమాటలు
చెప్పి, పాపము! అమాయకు లయినజనులనుండి, డబ్బంతయు
నను, లాగుకొని నీకెంతయిన నున్నదిరా! విను. నీ వేమి యారో
గ్యముగా నున్నావు? ఊరక పైకె లావుగ నిద్దుర లాగుచు నున్న
యెడల ఆరోగ్య మనుకొన్నావురా? అది బల మనుకొన్నావురా!
ఏదీ నాతో ఆడు, పోట్లాడు, పరుగెత్తు, తిను. నిద్రపో, చదువు
చూతము. నేను చదివిన పుస్తకాల రాయిలాగే చదువుతానురా!
నీయారోగ్యము మొద్దులాగునే యున్నది. చూడు. (అని రెం
డుచేతులలోను రెండు బీడీలు పుచ్చుకొని గుప్పుగుప్పున కాల్చు
చున్నాఁడు.)

సిగరెట్:—ఈలాగు మీరు —ంపేస్తు —స్తూంటే
నాకువాళ్లు మంటవేస్తున్నదిరా! ఎవ్వరి మినిట్ నాకు థౌజెన్డ్
రూపీస్‌రా! ఏమనుకొన్నావు? కాలముయొక్క విలువ కొంచె
మయినను, తెలియకుండ కొట్టుకొంటూ ఏమస్తున్నావు!

బీడీదాస్:—ఓకే! సిగరెట్ రావూ! ఎక్కడిదిరా నీకీ
డబ్బు? పెట్టెమీద పెట్టె, రకరకాలసిగరెట్లు, రాత్రి, పగలు, అనక,
తగలవేస్తూ ఉంటావు.

సిగరెటురావు:హాఁ ఎక్కడిదో! పుస్తకముల కనియు,
స్కూలుఫీజు కనియు, హోటలు కనియు కోట్ల కనియు, షర్ట్ల
కనియు. చాకలిమంగలికర్చుల కనియుఁ చిల్లరతిండి కనియు,

మాంరెంటు కనియు, మాయూరినుంచి, ప్రతినెలాఖరునబిగ్ మనిఆర్డరు వస్తుందిరా. అదిరా రహస్యము. మాఫాదర్ పూర్వకాలపువాఁడు. మాస్టర్లు రిస్టువాచ్ కొను మని కొట్టు చున్నా రనిన, ఇదిగోరా! ఒకటి కొని యిచ్చి వెళ్లినాఁడు. పాపము మాకు మాస్టరు లున్నవి. అవి తినుచుఁ, కూర్చుందురు. ఎప్పుడును నామీఁదనే దృష్టి పెట్టుకొని యుండెదరు.

మఱియుసినీమాలు, నాటకములు, సర్కసులు, మ్యాచీలు, టీములు, బోట్ షైర్లు, ఎక్స్‌కర్షన్లు, ఇంటియొద్దవాళ్లకేమితెలియునురా? సెలవులలో మాయూరికి వెళ్లి, మాటిమాటికి, యెస్, నో, మదర్ ఫాదర్ అని యింగ్లీషు మాటాడు చున్నప్పుడు, మాఫాదరును, మదరును, ఒకరివంక నొకరు చూచుకొని అబ్బో! మావాఁడు దొరయైనాఁ డని, చాల సంతోషించు చుందురు.

తెనుగున స్వదేశీబీడీలు. సిగరెట్లురా నామనసువచ్చినవి! ఎన్నెన్నిరకములసిగరెట్లు ఏతావతాఁదనములవలె మొల కెత్తినవిరా!

బీడీదాస్:—నాన్ సెన్స్. నాబీడీ లంత చెడిపోయినవిరా? నాబీడీలను, వెధవతప్పడబీడీ లనెదవురా? బీడీలలో నెన్నెన్ని మంచిమంచిరకము లున్నవో నీ కేమయినను తెలియునురా? మన్త్రిత్వముగాను, ఎన్నెన్నిటీములలో, ఎన్నెన్ని ప్రైజులు కొట్టినాఁడురా! ఎన్నెన్నిటీములలో, నెన్నెన్నితన్నులు తిన్నాఁడురా! ఎన్నెన్నితన్నులు తన్నినాఁడురా! ఇదంతయు వానికి నామూఁడిఁటివల్లనే, ముఖ్యముగా, నాబీడీలవల్లనే యని యనుచుందును

సిగరెట్:—ఛీ! నోరు ముయ్యి. నాయిష్టమురా. నా సిగరెట్లవతార మెత్తినవిరా? ఓరీ! నీకీబీడీలను దబ్బెక్కడిదిరా

బీడీదాస్:—షట్ యువర్ మౌత్, నాబీడీలను తిట్టుటకు, నీ వెవండవురా? ఎఱుంగవురా? మనకనకారావు నాకుం బ్రతి రోజునను, ఉదయమున నాలుగుకట్టలు, నూరుబీడీలు, నిచ్చు చుండును. అవిజేబులో వేసికొని యెక్కడో హోటలులో నేదో విధముగా భోజనముచేసి, సూళ్ళకు పొద్దుపుచ్చి, యేరివర్సైడ్కో, ఏచౌల్ట్రీలోకో, ఏకాఫీహోటలుకో లేక, మోహిని దేవతాలయములోనికో, యెక్కడికో! నాయిష్టమువచ్చిన చోటి కి వెళ్లి, యవియన్నియు సరదాగాం గాల్చుకొనుచు, రోజు గడపివేయుదునురా! మావారలెవరు ఇక్కడ లేరుగదా! నన్నె వరురా అడిగేవారు? నాయిష్టమురా! నారాజారా!

ఆరోగ్య:—ఫ్రెండ్స్! మీరీతిగామీరు వివాదించుచు, దెబ్బలాడుచు నుండంగూడదు. వివాదించుట యేలగా మీరిద్దరూ? సైలెన్సుగా నుండవలెను.

ఫ్రెండ్లీగా నుండవలెను. జెంటిల్మెన్లుగా బిహేవ్ చేయవలెను. ఔనురా! నాకును తెలియును, పెద్దపెద్దసభలలోనే, విద్యాధికులే, తిట్టుకొనుచు, కొట్టుకొనుచుం, జెప్పు లెగరవేసికొను చుందురు. మీరును జూచినారో యుండవచ్చును. ఏనిదేమో యుండ వచ్చును కాని, మన మాలాగునం జేయం గూడదు. పెద్దలందరును, మనమే దేశోద్ధారకులముగాం గావలసినవార మగుదుము,

లీవర్సుగా సంచరించుచున్నార మనియు, బ్రతిసభయందును, మీ యెదుటను, నొక్కి నొక్కి చెప్పుచున్నారు.

ప్రసీడిదాహూ! ఓరీసిగరెట్ రావ్రూ! మన మందఱమును, స్వాతంత్ర్యముగా నుండవలెను. నేను, మీయందఱిమించిని, గోరు స్నేహితుండను. అనుభూతంతలు నెఱుంగుదురు. కాఁబట్టి, మీకు శ్రేయస్సునకై చెప్పుచున్నాను. శ్రద్ధగా వినవలయు నని కోరుచున్నాను.

మీ రందఱు, నేఁటినుండి, బీడీలు, సిగరెట్లు, చుట్టలు, కాఫీలు, టీలు, పూర్తిగా మానివేయఁగాని, యీగుండెదడ, యీగుండె లార్చుకొనిపోవుట, యీకన్నులు గుంటలుపడుట, యీదగ్గు, ఈగుండెనొప్పి, యీ మూసిరిజబ్బు, ఈకాళ్ళతీత, యీనరము నొప్పి, యీచెయి పోవుట, వాక్శక్తి పరీక్షను బాగుగా సమాధానముగా నుండుట ఏమియు కనుపడుట, యీహీన స్వరము, వణకుడు, ఏది యును పోదు. నిశ్చయము. నామాటలు మనస్సుకెక్కి నమ్మవలయును. బిలీవ్ మి మైడియర్ ఫ్రెండ్స్!

మిత్రులారా! నేఁ జెప్పఁ బోవుసంగతు లన్నియు, శ్రద్ధగాను, శాంతముగా, నాలోచింపవలయు నని కోరుచున్నాను.

గీ. తల్లిదండ్రుల యందును, దైవమందుఁ,
గరుణఁ గలుగుచు, సుఖ మిమ్ముగుఱు పొందుఁ,

దేజ మెసఁగంగఁ, గాపాడురాజునందు,
భక్తివిశ్వాసములు కల్గి, వఱలఁ జనుడు.

గీ. సత్యవంతుని ప్రేమించు జగము పేర్మి;
సకలసుఖముల నొసఁగును, సత్య మెపుడు;
ధరణి జనులకు, నదియు, నాభరణ మగుట,
విడువఁ జన దెప్డు సత్యంబు; విడువఁ జెడుగె.

గీ. పగలు, రాత్రియు, నన కుండి, బహువిధముల,
సుఖము నేవేళఁ గలిగింపఁ, జూచుచు, సత
తంబుఁ, జింపల మనుతల్లిదండ్రులను,
దుఃఖ మొసఁగంగఁ జన దింకఁ దుష్టు లగుచు.

గీ. చనువుబాలురయభివృద్ధి, మదిఁ దలఁచక,
పనికిరా నుండువాలువుఁ, బలుకు చుండె,
కాల మెట్టులో! నీలుగాఁ గడపు చుండు
గురువు లెందరు నొందఱు ధరణియందు.

గీ. చనువుబాలురయభివృద్ధి మదిఁ దలఁచుచుఁ,
గాల మంతయు వృథ యింత గాక యుండఁ,
జదువుఁ జెప్పుచు, నడవడిఁ జక్కఁ జేయు
గురువులందుఁ జూపుఁడు పరమభక్తి.

గీ. తాను బాలించువారలు, దయయు శాంతి,
శాంతిఁ, దన కంత, శ్రీ కుండి, సాగు చుండు
రాజుమన సెంతో! నిక్కంబ, వెలుఁగంగ,
మనుచు నుండఁగవలయును, మనుజు లెపుడు.

సీ. జీవజాలములు, నిర్జీవజాలంబులు,
సుఖ మనుభవింపఁ జూచుటలు,
పరమాద్భుతం బగుపంచభూతంబులు,
హాయి నొసంగునాహారసమితిఁ,
బరమసుఖం బందఁ, బంచేంద్రియంబులు,
మానితం బగుచున్నజ్ఞానధనము,
సొంపు నింపున నుండుసూర్యచంద్రాదులఁ,
బర్వతాదులు, సముద్ర, నదుల నెన్నొ!
బహువృక్షఫలపుష్పభాసురంబు లై యగు
తరువులు, లతలను, ధరణి నెన్నొ! యుండు
చిత్రవర్ణంబులఁ జెలఁగి, కూయుచు
ఖగములనెన్నియో కరమువింత,
గీ. నన్ను, నిర్దయ, సృష్టియం దుంచుగాక!
దయ నొసంగెను, మఱికొల్ల, దైవ మహహా!
యట్టిదైవంబు, బరమేశు, నాదిదేవంబు,
వేఁడుకొను చుండవలయును, వినుతు లిడుచు.
గీ. పగలు పదిలింప నింతయుఁ బగ సుండి!
పొంచు గా రాత్రి నిద్రియ బొంచు చుండి,
వేసవగు చుండఁ, బకరము వేగ విడిచి,
కాలకృత్యంబులను దీర్చఁ గరము సుఖము.
గీ. బడికి నా తుండి, పూటలఁ బనుచు నుండు
చెడ్డపిల్లల స్నేహంబె, చెందకుండి,

సరిగఁ బాఠశాలకు వచ్చి చదువుకొనెను
చిన్నవారలస్నేహంబె చెందవలయు.

గీ. మనకుఁ గల్గెను మిత్రులు, మంచివారు;
చెడ్డవారలు నుందురు; చెడ్డవారి,
మంచిబోధలు చేయుచు, మంచివారు
గాఁగఁ జేయంగ నెయ్యెడఁ గడఁగఁ జనును.

గీ. వంశమందున, గుణముల, బలమునందు,
విద్యయందును, ధనమున, వినయమందు,
ఘనతఁ గను చుండువారలఁ గనుచు నుండి
యోర్వలేమిని, లేకుండ నుండవలయు.

గీ. తమకె లాభంబు, మదియందుఁ దలఁచియుక్కొ!
డెంపమందున, సంతసమునందుకొనకొ!
చేరి, స్తుతులను, మునుమిడఁ జేయుచుండు
వారిస్నేహంబుఁ బొందంగ వలదుసుండి!

గీ. పరుల పాత్రకంబును దాయుపడయ నెంచి,
చిత్రముగ నెన్నొ! మోసముల్ చేయఁ జేరి,
యున్నయవి కొన్ని, లేనివియెన్నొ! చెప్పు
కొండెకాండ్రితో, మిత్రులై, యుండఁ జనదు.

గీ. పలుకు వలననె, మిత్రులు, గలుగుచుంద్రు,
పలుకువలననె, శత్రులు గలుగుచుంద్రు;
కానఁ, బలుకుతఱిఁ, దెలివిఁ, గలిగి యుండి,
మంచిపలుకులె, పలుకుచు, మనుట సుఖము.

గీ. కాలహరణంబు, నెంతయుఁ, గాంచుపటుల,
రేపు రే పంచుఁ, గార్యంబు లాప కుండి,
యెప్పుడు చేయంగవలసిన దప్పుడె యపుడె,
చేయు చుండిన, వ్యసనముల్, చేర కుండు.

గీ. విద్య, జ్ఞానంబుఁ గలిగించు విధిగతుల;
జ్ఞాన మెంతయు. సుఖమును, గలుగఁ జేయు;
సుఖమె, యారోగ్యమున కెంతో! సూటి యగుటఁ,
బురుషులును, స్త్రీలు, విద్యను, బొందఁ జనును.

గీ. తెలియు, సర్వంబు, నా కంచుఁ దలఁచు చుండు
గర్వ మింతయు, మదియందుఁ, గలుగ కుండి,
యనుభవజ్ఞులు చెప్పెడు నంశములను,
శ్రద్ధ వినుచున్న మే లెంతో! సంఘటిల్లు.

గీ. మిత్రులందున, సచ్చింత, మించఁ గనుము;
శత్రులందునఁ గ్రోధంబుఁ, జనదు చూప;
బీదవారల, నెయ్యెడఁ, బ్రేమఁ గనుము;
చేయుఁ డుపకృతి, ననిశంబుఁ, జింత లెడల.

గీ. పరిహసింపగ వల దెప్డుఁ, బరులఁ గాంచి,
పెద్దవారలు, మూఢులుఁ, బిచ్చ లనక,
పేదవారలు, ధనికులుఁ, సాదు లనక,
గౌరవంబుగ, నెల్లరఁ, గాంచవలయు.

గీ. పుడమి, మంచినడవడి, సుభాషణంబు;
మంచినడవడి, పరులను, మహిమ నొసఁగుఁ;

బరిగణింతురు, జను లిలఁ, గరుణతోడఁ;
గాన, శాంతికి, సమ్మోదె, కాంచవలయు.

సీ. రోగ మేదియు లేక, బాగుగా నుండుటె,
యారోగ్య మగుఁజుండి! యవనియందు;
హిత వగునది యెప్డు, మితముగాఁ దిను చుంటె,
యారోగ్య మగుఁజుండి! యవనియందుఁ;
పాపచింతల నెప్డుఁ, బాయంగఁ జేయుటె,
యారోగ్య మగుఁజుండి! యవనియందు;
మదికి, సుఖమె కల్గ, మదికి, శాంతియ కల్గ,
నారోగ్య మగుఁజుండి! యవనియందు;

గీ. విద్య, యందంబు, బిడ్డలు, నెలఁత యున్న,
ధనము, ధాన్యంబుఁ, బశులు, సౌధంబు లున్న,
సరియ కావు నవి, నారోగ్యసంపదకును;
ఎన్ని యున్నను, వ్యర్థంబు లన్ని యగును.

గీ. బాలికలు, బాలు „రారోగ్యవారి" యనుచు,
వారి మొకటియు „యారోగ్యవారి" యనుచుఁ,
బొంగి, మనమును, మదియందుఁ, బొంద జనదు;
భాగ్య మారోగ్యమును, సదా, వలయుఁ జూడ.

సీ. శేషున కైనను, జెప్పఁ దరమె కాని
బాధల నెన్నియో! పడఁగఁ జేసి,
యంటురోగంబుల కాధార మగుచుండు
నీఁగల, దోమల, నెలుకగములు,

నోర్పు నెంతయుఁ గల్గి, నేర్పునఁ గొట్టుచుఁ,
బరమున సుఖియింపఁ బనవలయు;
సాలెగూర్లను, బూఁజు, జాగు సేయక యుండి,
శుభ్రంబుగఁ, దుడువఁ, జూడవలయు;

గీ. గాలి వచ్చెడుమార్గముల్, గాంచునట్టు
లెత్తుగా నిండ్లు గట్టంగ నెంచవలయు;
వెల్ల నిండ్లకుఁ దఱచుగా వేయవలయు;
నిదియ యారోగ్యలక్షణ మెంచఁ జనుడు.

గీ. మదికి, నొడలికి, బలమును గూరుపఱచు
నదియు, జీర్ణమగు, వర నాహార మగుట
వీలుకొలఁదని, నెమ్మది, వేళ కెపుడు,
మంచియాహారముఁ దిన, సమంజసంబు.

గీ. బలముఁ గలిగించి, రక్తంబుఁ బ్రబలఁ జేసి,
యాయు వెంతయు నభివృద్ధిఁ జేయఁగలుగు
పప్పువస్తువుల్, భక్ష్యముల్, వాడు చున్న,
బుద్ధి వికసించు; సుఖమగుఁ; బొడము శాంతి.

గీ. బలముఁ గలిగించుగుణములు గలవి, గాన,
మితముగను గూరగాయలు, మేలు సేయు
పాలు, వెన్నయు, ఘృతమును, వీలుకొలఁది,
వాడుగొను చున్న, నారోగ్యఫలము గలుగు.

గీ. శక్తి, జ్ఞానంబుఁ, గలిగించుశక్తి గలుగు
రక్త మభివృద్ధి గావించుశక్తి గలుగు

బలపదార్థంబు ఫలములఁ గలుగుకతనఁ
బండ్లు దిన, నవి, యారోగ్యభాగ్య మొసఁగు.

గీ. రోగ మేదైన వచ్చిన, బాగుపడఁగ,
మంచివైద్యులుండరె, సేవించు మందు,
దాని నారంభదశయందె. తఱచి యీయ,
నవని నారోగ్య మింతలో, నగును సుండి!

గీ. బడలియున్న, విశ్రాంతినిఁ, బడయవలయు;
మదికి, నొడలికి, విశ్రాంతి, ముదముఁ గలుగఁ
జేయుసుఖనిద్రఁ, జక్కఁగా నెంచు చున్నఁ
గలుగు నారోగ్యభాగ్యంబు; కలుగు శాంతి.

గీ. నదులుఁ, జెఱువులు, నూతు లారంభ మిడుచు,
స్నానపానంబులకుఁ, జాల, సాయ మిడుచు,
గాన, నానదీజలములఁ గన్నుకొనుచు,
గలుగ ముంగాగ నేకీన్ గాంచ వలెను.

గీ. పలువు రొకగది. నిద్రింప వలదు, సఖి!
పట్టినేలను బవళింప వలదు సుండి!
మెత్తశయ్యలఁ, బవళింప నెంచఁ జనదు;
ముఖముఁ గప్పంగ జన దెప్పుడు మునుగుచేత.

గీ. తఱచుగా, వచ్చువ్యాధులు, నరసి నపుడు,
బూర్వజన్మలక్షణములవల్ల, శోకము లనుచుఁ,
జెంచు చుండెని, జేసినిశిపు డనుచుఁ
దలఁప కుండఁగఁ జనుము సుండి! తెలివి గలిగి.

గీ. పాప మంతయుఁ, బూర్తిగా, నసుభ సమసి,
పుణ్య మంతయుఁ, దప్పక, పొసఁగు ననుచుఁ,
బుణ్యతీర్థంబు లంచును, బురవనదుల
బునుక లిడఁగ, నారోగ్యంబు, చెడును గాదె?

గీ. కాలు, నెత్తియు, మాడంగ, గాసిఁ గనుచుఁ
బుణ్య మనుకొంచు, క్షేత్రముఁ, బొంగు చుండి,
తీర్థయాత్రలు సేయుచుఁ దిరుగు చుండి,
తిండి లేకఁ, దిన కుండి, యుపవాసకతన,
నవని, నారోగ్య మంతయు, నణఁగుఁ గాదె?

గీ. గంధకాదులు గలిగెడు గంగలఁ బాఱు
రోగము లడఁగుఁ గొన్ని! సుఖముగా బాగుచేయు
వేడిగుణపుఁబుగ్గలు, జలముల వెలయుఁ గాన,
వేఱువేఱుగుణములుండి, యుపయోగమగును,
స్నానపానము లొనరింపఁ, జనువు కుండి!

గీ. మహిమఁ జూపుచు, నెందఱిఁ బ్రియము నొసంగు
పర్వతంబులు, వనభూములు, వనము లుండు
స్థలములందున, నివసింపఁ, జనుచు నున్న,
శాంతి, సుఖమును, గనుఁజుండి! జగతి నరుఁడు.

గీ. ప్రాణముఁ, బాల్యము, నాయువుఁ, బొంగుపు మిగులఁ,
గన్నెలకు నెంతో! ముదమును గలుగఁ జేయు

చెట్టు లుండెడు తోఁటలఁ జెలఁగు నదులఁ
దిరుగు చుండంగ వలయును, దినదినంబు.

గీ. కోకిలంబులుఁ, జిలుకలుఁ, గూయు చుండి
నదులు చెలఁగంగ, నెంతయు, ముదము నిడెడు
తరువు లుండెడు స్థలములఁ దిరుగు చున్నఁ
గలుగు, నారోగ్య మయ్యది, కలిమి, సుఖము.

గీ. మిగుల స్వేచ్ఛగ నడయాడు ఖగము లెన్నొ!
సంచరించుచు, సుఖముగ, సంతసిలెడు
నదులననుమను, జాలఁ, బ్రియమదము నిడెడు
పులినములయందుఁ దిరుగంగ వలయుఁజుండి!

గీ. కష్టసుఖములు, మొదలుగాఁ, గనఁగ జేయుఁ
గలుగుదేశాటనం బెంతొ! వలపు చున్న,
జ్ఞాన మెంతయు, మనుజులను, గాంచుఁజుండి!
చెందు నారోగ్యభాగ్యంబుఁ, జెందు సుఖము.

గీ. పశువులకు, శిశువులకు, సర్పంబులకును,
గాన మెనఁ బ్రియమనంబును గ ంగఁ జేయుఁ;
బ్రియమగు మారోగ్యమున కెంతొ! వలయుఁ; గాన,
సరససంగీత మెడ నెడఁ జనము వినఁగ.

గీ. జ్ఞాన మిడు చుండి, సుఖముసుఁ గలుగఁ జేయఁ
గష్టపడు చుండి, యింపుగఁ, గవితఁ జెప్పు

కవులు రచియించుమంచి వాగ్గ్రంథములను,
జదువు చుండంగవలయును సంతసముగ.

గీ, పాటుపడు చుండి, సుఖమును, బడయు చున్న,
సుఖమె, యయ్యది; మఱిదొఱంకు సుఖము కాదు;
క్షుత్తు బాధింప; భుజియింప; సుఖమె యగును?
క్షుత్తు లేకుండ; భుజియింప, సుఖమె యగునె?

గీ. కష్టములు, భువి, నరులకుఁ, గలుగు నెపుడొ!
కష్టకాలంబులందుఁ గలిగి తెలివి,
ధైర్యమును బోలునది, యేది, దలఁప నేమి,
విడువఁ జన దెపుడు, ధైర్యంబుఁ; బుడమి నరుఁడు.

గీ. కష్టములభాతి, మేఘముల్, గ్రమ్మ, నొప్పు
శీతభానుండు, మఱుఁగుచు, జెందుచుండి,
పవనమిత్రింప, జలదముల్, పాఱద్రోల
నట్టె వెలుఁగడె, జగతికె, హాయి నిడఁడె?

గీ. శాంతిసుఖములు గలిగించి, జనుల కెపుడు,
గౌరవంబును, నిండుగఁ, గలుగఁజేసి,
ధరణి, నారోగ్యమునకు, నాధార మగుచుఁ,
బరగు చుండును, నిజముగాఁ, బఠనయుంబు.

గీ. తెలివి, బలమును, సుఖమును, దొలఁగఁ జేసి,
బహువిఘ్నంబుల, బాధలఁ, బడఁగఁ జేసి,
బాల్యమందున, ముదిమినిఁ, బడయఁ జేయు
నట్టి బాల్య వివాహంబులాపఁ జనును.

గీ. చిన్నతనమందుఁ బెండ్లిండ్లు సేయుచున్న,
నైకమత్యంబు రూపఱు నఖిల గతులు;
బలము లేకుండుబిడ్డలు గలుగుచుండు
రెన్నొ కష్టంబు లుదయించు; నెన్నఁ దరమె?

గీ. కష్టమును, నష్టమును, జాలఁ, గలుగఁ జేసి,
మనసు బాధించు చుండఁగ; మతమునందుఁ;
గలుగు నాచారముల నెల్లఁ, గాంచి, తెలివి,
మూలముట్టుగఁ దొలగింప, మేలె యగును.

గీ. దేహతత్వంబు, మనసును, దెలిసికొనుచు,
నన్నపానాదులందున, నఖిలమందు,
జాగరూకతఁ గాంచుచు, బాగుపడఁగ,
మసలుకొను చుండవలయును, మనుజుఁ డెపుడు.

గీ. వసుధ జీవితజాలములు దైవంబువలనఁ,
బరమకరుణను గలిగింపఁబడిన వగుట,
సాధ్య మగునంతవఱకును, సంతతంబుఁ,
జేయ కుండంగవలయును, జీవహింస.

— —

జ్ఞానభాస్కరము.

రెండవప్రకరణము.

త్రిశ్వము:—మిత్రమా! నీవు చెప్పిన వన్నియు, జ్ఞానగీతావాక్యములే యగును. ఎన్నిన్ని చెప్పిన నేమి? ఆర్చుకొని పోయిన నేమి? పీల్చుకొని పోయిన నేమి? బక్కగా నున్న నేమి? గిక్కగా నున్న నేమి? నా పేరు సార్థకమే. నా కున్న యారోగ్య మెవ్వరి కున్నదిరా?

ఈమధ్య, పాఠములు చదువకపోయినప్పుడు, మామాస్కరుగారు, మంచిపొడుగైన పేంబెత్తము చేతం బుచ్చుకొని, భయము గలుగునట్లుగా, నిటునటు, ఆడించుకొనుచు, కొట్టుటకు, నాదగ్గరగా వచ్చి, నా జేబులోం జేయి పెట్టి, బీడీలు, సిగరెట్లు, చుట్టలు, ఈమూడురకముల యారోగ్యవస్తువులును, దీసి చూచి, కొంచెముసేపు, నా శరీరము మీదం, జిమ్ములవంటి దెబ్బలవానకురిపించి, నవ్వినవ్వి, యప్పటినుండియు, నా పేరు,,త్రిశ్వ" మని పిలుచు చున్నారు.

సిగరెట్:—ఓరీ! రూలు వినలేదురా? అది మనకుం జాలమంచిరూలురా! వెరి బెసెట్ రూలురా! మాస్టర్లు, బెత్తముపయోగింపనే కూడదట! పిల్లలను గొట్టనే కూడదట! ఆహా! కాల మెంత చక్కంగా, సుఖకరముగా, మారిపోవు చున్నదిరా!

త్రిత్వము:—ఓరీ! మూర్ఖుఁడా! పాఠములు దిన్నగాఁ జదువకపోయిన యెడలను, బడికి సరిగ రాకపోయిన యెడలను, ముద్దుపెట్టుకొనెదరురా? దానిభావమును, నీవు, తిన్నగా, గ్రహింపలేకున్నావు. కొందఱుకొందఱు తొందరమాస్టర్లు, మంచియుద్దేశముతోనే; నొసలు పగిలిపోవునట్లును, రక్తము కారునట్లును, గన్నులు బొక్కపడునట్లును, ఒడలు తెలియకుండఁ, గొట్టెదరని, యట్టియాజ్ఞ చేయఁబడినదే కాని, మఱియొకటి కాదురా! „దండం దశగుణం భవేత్” అనునీతివాక్యము, నెఱుఁగవు కాఁబోలు!

పూర్వకాలములలోఁ, బంతులుగారు గనఁబడినయెడలఁ, బిక్కసంములపోఁబడి, వంగివంగి, పిల్లలు పారిపోయి, ప్రాణములు దక్కించుకొనెడువారట! రక్తము గారునట్లుగాఁ, జింతబరికెలతోను, ఈతబెత్తులతోను, జెక్కపేళ్లతోను, బలకలతోను, దాటెమాటలపుస్తకములకట్టతోను, ఏదికనఁబడిన దానితోనే, కొట్టెడువారట! కన్ను బొక్కపడిపోవునేమో యనునాలోచనయే లేక పళ్లు పటపట కొఱుకుచుఁ, బంతులుగారు, వ్రాయుచువ్రాయుచును గంటము గిరగిర త్రిప్పి, గిరాటువేయువారట! వెనుక, ముందు, చూడకుండ, నగారామీఁద వాయించునట్లు, బాగా బజాయించువారట!

గుంజిళ్లు, కోదండములు, గోడకుర్చీలు, తొడపాశములు, చెవులునులుపులు, బుగ్గనులుపులు, జుట్టుగింజుటలు, మొట్టికాయలు, లెంపకాయలు, తన్నులు, పిడిగుద్దులు, చేతులు త్రిప్పించి వ్రేళ్లమీఁద రూళ్లకఱ్ఱతోను, గంటముతోను, కొట్టుట

యు. ఇవి యన్నియు. బళ్లలోఁ, బ్రతిదినమును, దీర్ఘములలాగు బాగుగా సాగుచు నుండెడివట! ఉపనయనకాలమందుఁ బంచశిఖ లుంపుట తరువాతఁ, బంతుళ్లనునుపుగొఱకే యని నా కిప్పుడు తోఁచుచున్నది సుమా!

బోర్డులు, మ్యాపులు, ఈకాలములోఁ, గ్లాసులలో నుండునట్లుగా నాకాలములో, బాగుగా నెందఱెఱిఁగెదువోట, బళ్లలోఁ, బదియిరువదిశట్టులమెత్తనితెల్లనియిసుక పోసి, యుంచెడువారట! «వాగీశాద్యా» «దీపంజ్యోతీ» మొదలగు శ్లోకములు, బాగుగాఁ గంఠస్థముగా నుండునట్లు చదువనిపిల్లలను, ఎండలో బాగుగాఁ గాలి, వేడిగా నుండునాయిసుకలోఁ గోడిగంతులువేయునట్లు, నిలువఁబెట్టెడువారట!

ఆకారణముచేతనే, పూర్వకాలపుఁబిల్లలు, చాల తెలివిగలిగి, మిగులభయభక్తులుగలిగి, యెంతయు శీఘ్రముగాఁ, జదువుకొని, యీకాలములో, గొప్పగొప్పయుద్యోగములఁజేయుచుఁ, బ్రఖ్యాతపురుషులగుచు సకలసుఖముల ననుభవించుచున్నారు.

పూర్వకాలములలో, సాధారణముగాఁ, బాఠశాలలయందుఁ, గుంటిపంతుళ్లు, గుడ్డిపంతుళ్లు, గూనిపంతుళ్లు, నత్తిపంతుళ్లు, మూగపంతుళ్లు, చెవిటిపంతుళ్లు, తొఱ్ఱిపంతుళ్లు, ఉండెడువారట! ఎవరికైన నేయవయవమునందయినను, లోపమున్నయెడల, వారుమిక్కిలి తెలివిగలవారుగ నుందురుసుమా! ఇది యొకప్రకృతిరహస్యాంశము. అట్టివారియొద్దఁ జిన్నప్పుడు చదువుకొను పిల్లవాండ్రుకూడ, వారివారిమనస్సుప్రకృతినిబట్టి,

తెలివిగలవా రగుదురంటు విశ్వాసము. అట్టి యుపాధ్యాయులు, సాధారణముగా నీకాలములలో, నూటికి నలుగురైదుగురైన నున్నారో లేరో! యని యనుమానింపవలసి యున్నది. ఇవన్నియు, మాశాస్త్రులుగా రప్పుడప్పుడు పాఠ మాపివేసి, చెప్పుచుండురు. నాకీ శాస్త్రులుగారు చెప్పుచుండెడువారట!

ఏమిరా! మనశాస్త్రములలో, గణితముగద వ్యాం తరిగానికనూయందు, గాని బాలు. వానికి దేనిలో నాం చెప్పము చూచుటకే రాదు. నమ్మునో, పాఠములు చదువనే చదువను. ఏలాగుండ జదువుదువు? పుస్తకములే లేవప్పుడు? ఉన్న వనుకొనుము, పుస్తకములలో నము గ్రాతికపేజీలే యుండవుగదా! అవును. వారిపుస్తకములన్నియు, ఆదిమధ్యాంతరహితములే సుమా!

పూర్వకాలమునందు దేశములందంతయు, బడికి రాకపో యినయెడల, గండుకోలలనగు వాదను, యనుపేరుగలవారెను, బడిపెద్దను, వానికి మద్దతుగా మంచిబుద్ధులు మగ్గురుపిల్లలును, బిక్కుకొలందిం బరుగెత్తి వెళ్లి, పిల్లవాండెక్కడ నున్నను, బట్టుకొని, వాండుకన్నులు, గంపు, నుబ్బునట్లుగా నేడ్చుచున్నను, గొట్టుచున్నను, గఱచుచున్నను, నేలంబడి దొర్లుచున్నను, వేనియుత్సాహమును చెప్పుకొని, గంపుంబిల్లి మొలుకమీద దుమికి పడి, యదిమి పట్టుకొన్నట్లుగాం, గాళ్ళు, చేతులు, నదిమి పట్టుకొని, తొక్కి, నొక్కి, ముడ్డి, నడ్డి, మోకాళ్లు, మోచే

తుంటు, గొట్టుకొనిపోవు చున్నను, బరబర యీడ్చుకొనిపోయి, బడిలోఁ బంతులుగారి యెదుటఁ బారవేసెడువారట!

తరువాతఁ, గొంతసేపు, పంతులుగారును, ఆపిల్లవాడును, నెత్తురయ్యెడును ఘట్టిఘట్లుగాఁ, బంతులుగారు గొట్టుచుండు, బిల్లవాఁడు దప్పించుకొనుచుండు, బంతులుగారు పిల్లవాని జుట్టుపట్టుకొని గింజుచుండు, బిల్లవాఁడు పంతులుగారికాళ్లు పట్టుకొని, నులుముచుండు, వెనుకకు లాగుచుండు, బడియందంతటను గిరగిర గంతులువేయుచుఁ దిరుగుచుండెడువారట! అది యంతయు, మిగిలిన పిల్లకాండ్రకు గడగడ లాడించుచుండెడిదట!

ఓరీ! అదియే ఆకాలములోఁ, బంతుళ్లకును, బిల్లలకును, డిగ్రీలు. జన్మాష్టమిక్క నుసుమూ! ఈకాలములోఁ బిల్లవాండ్రు రాకపోయిన యెడల, ఆబ్‌సెంట్ మార్కు వేసి, యూరకొందురు. ఒకప్పుడు జుల్మానా వేసెదరు. అందులో నేమున్నది? పారవేసెదరు. ఒకప్పుడు పోకపోతిగా నుంచగా లక్ష్యమే లేని దండుగవంటి చిన్నదెబ్బ సంగసుగ చేయుచుందురు.

ఓహో. అయ్యోయిరా! మనపుస్తకాలకట్టగాఁడును, తార్కకరాం టోపీవాడుగాఁడును, ఏదేమో మాబలాడుకొనుచు వచ్చుచున్నారు. మనవాండ్రిలో నెంతమాత్రమును, బాహ్యవ్యయూవిటి యనునదియే లేదు. అందుచేతనే, సారి, వెరిసారి, మనమునకొకంటికి. ఏదీ కాదే. అట్టిగ్, పాపర్టీలో, డీప్‌గా, డౌన్నై పోవుచున్నదిరా! ఐడిల్ నెస్సు, డిసీసింగు, ఎంప్టీ మ్యాడ్‌నెస్సు, ఏనిమిషమున కానిమిషము, ఆసేతుహిమాచల

పర్యంతము,ఎక్కువయి పోవుచున్నవి! దేశము, ఫ్యూర్లీ కొనాట్ హెల్ప్ స్టేట్‌లో నున్నదనెదవా లేదా? చెప్పరా!

ఓరీ పుస్తకాలకట్టగా! ఇన్నాళ్లు నెక్కడ నున్నావురా? నెలదినములు చూచిచూచి. నిన్ననే నీపేరు కొట్టివేసినారురా! పుస్తకము లన్నియు నెప్పుడును జెఱకపోయిన, నెప్పుడును జదువకపోయిన నతంత తుక్కులాగునను గుక్కనాలుకలలాగున నున్నవేమిరా? కొన్నిపుస్తకములలో, మొదటపేజీలు మధ్య పేజీలు, చివరపేజీలు, నుండనే యుండ వేమిరా? ఏమి చదివెదవురా? ఏలాగునను బరీక్షలో ప్యాసగు యేమస్తావురా?

ఔనుగాని, ఫూలిష్‌ఫెల్లో! ఏమిరా నీయున్నిపుస్తకముల మీదను, దోసరిగా, సడ్డముగాను, నిలువగాను, పసపుగీత లున్న వేమిరా? ఓహో! ఈమధ్య విఘ్నేశ్వరునిపూజ చేసినావుకాఁబోలు! ఓరీ! నీవు బడికిఁ దిన్నగా రాక, పాఠములు చక్కఁగాఁ జదువకపోయినయెడల, "నన్ను పూజచేసినవాఁడు; కన్నులు మూసికొని, తలపై కెత్తి నన్ను ప్రార్థించినాఁడు; నాకు కడుపు నిండ ఉండ్రాళ్లు పెట్టినాఁడు" అని దయగలిగి, జాలిపడి, ఆ విఘ్నేశ్వరుఁడు వచ్చి, అడ్డముగాఁ బడి, తొండముతో చేయి పట్టుకొని, మాస్టరుచేత, మార్కులు వేయించు ననుకొన్నావురా? ఏమిరా! అలాగున ఇగిలించు చున్నావు?

పుస్తకాల:—రేపువచ్చి, జీత మిచ్చి, మరల పేరు వేయించుకొంటానురా! ఐన నయినది. భయములేదు. ఫైను కూడా నిమ్మనిన నిచ్చివేసెదను. పేజీలు లేకపోయిన నేమి?

పుస్తకములు లేకపోయిన నేమి? నేను జదువకపోయిన నేమి? ప్యాసు కాకపోయిన నహుగరా! ప్రతియేండుబాగుననే, యీ యేండుగూడ, డంకామీఁద దెబ్బగొట్టి, ప్యాసవుతానురా! చూచును. ప్యాసులోనికిటుకుకుఇదిరా. తప్పక జయము పొందె దను. ఏమనుకొన్నావురా నాశక్తి?

ఓరీ! మరచిపోయినావురా? మొన్న మొన్ననేకదా! నీవు, తల్లిదండ్రులను, దుఃఖపెట్టఁగూడదని, పెద్దపెద్ద శ్రీరంగనీతు లతోఁ గొప్పయుపన్యాసముచేసినావు. మాఫాదర్, బజారు నుంచి, మట్టివిగ్నేశ్వరుని, దేవుఁడని, కొనితెచ్చినాఁడురా! మామదర్, నాపెట్టెలోనిపుస్తకము లన్నియుఁ, బైకిఁ దీసి, యొకగిన్నెలోఁ జక్కఁగాఁ బసపు గలిపి, దిట్టముగాఁ బూసివేసె నదిరా! అది మీఁరు చూచినమొదల, నవ్వేన రని యన్నపుస్త కములకుఁ బైన కవర్లు వేసినానురా! అక్కడక్కడ పేజీలు చింపివేసినానురా!

సిగరెట్:—ఔనురా! ప్రమోషన్ డేస్‌లో, కనేకకార్య ణములచేత, నేఁడ్వఁగా నేఁడ్వఁగా, లాగులలోని తోట్టిపడనలలా గునఁ దోసివేయుదురురా! ఏలాగున ప్యాసగుదునో, అకేటుకు నాకును దెలియును. అదిచెప్పఁగూడదు. అందఱికిఁ, గోట్లకు మూఁడునాలుగుజేబు లుండును. నీకోట్లకు, ట్రౌజర్లకు, రహస్య ముగా లోపలిలోపలిసంచులు, మఱినాలుగుండునురా! అదినాకు దెలియును. వాటిలోఁ బుస్తకములలోని పేజీలు చించి, దోపి, పరీక్షలోఁ దీసి, చూచి, వ్రాసివేయుదురా! కాని, బహుజా

గ్రతసుమా! ఈరోజులలో, మాస్టర్లుకూడ, బహుతెలివిమీఱి పోయినారురా!

పరీక్షలలోఁ ముందుగా, జేబులు, గీబులు, అట్టలు, పక్కజేబులు, టోపీలు, క్రాపింగులు, బూట్సు, అన్నియు బాగుగాఁ జూచి, మఱియు వారియు మను చున్నారు. ఎందుకు చేతనురా! కడచినసంవత్సరము, మనహరిరావు క్రాపింగులో వ్రేళ్లు దోఁపిదోఁపి, బాగుగాఁ బరీక్షచేసి చూచినారు.

పుస్తకాల:—ఎందుకా? రెండేడ్లక్రిందట, వాఁడు, డొంకవంటి తన క్రాపింగులోఁ, గొన్ని కాగితములు దోపుకొని పైన టోపిపెట్టుకున్నాఁడట! మాస్టర్లు, మనకంటెఁ దెలివిఁగల వాండ్రు, కాఁబట్టి! టోపి తీసి, తలమీఁద, దబడదిబడ వాయించి చూడఁగాఁ, గుండ్లవలెఁ, గొన్ని యచ్చుకాగితములు బయటికి దుమికి. పడినవట!

సిగరెట్—వండ్రఫుల్! మనస్టూడెంట్సులో, నెంతెంత వారలయిన నున్నారుసుమా! ఇప్పుడే కాదు. పూర్వకాలములోఁగూడ, నొక పరీక్షలో, నొకమహాబుద్ధిమంతుఁడు దన పేపరు వ్రాసియియ్యడము మాత్రమేకాక, మఱియొక స్టూడెంటు పేపరుగూడ, వ్రాసి యిచ్చినాఁడట! ఆహా! ఎంతధైర్యముగల గుండెకాయరావాడిది! వాని దెంత తెలివిరా? ఎంతచుఱుకురా! ఒక్కఁడు వ్రాయవలసిన కాలములోనే, యిద్దఱిపేర్లు వ్రాసినాఁడట! వాని తెలిగలమోసమున కెంతయినను సంతోషింపవలసినదే. పాపము దాగుతుందిరా! పట్టుకొన్నారు. ఏలాగునఁబట్టు

కొన్నారో? పట్టుకొనినవాఁ డెంత తెలివిగలవాఁడో, యాలోచింపుము. తరువాత నేమేమో చేసినారట! అది స్టూడెంటుసావ్యాలేషనున కెంత డిజానరురా!

ఏమిరా! తారకరామ్! ఈమధ్య చాలరోజులనుంచి, కనఁబడడమే మానివేసినావు. కారణము దెలియక, కొట్టుకొనుచున్నాను. తెల్లవారుజాముననే కాఫిహోటల్స్, అలవాటు చేసినావు. కాఫీ, కారపుపూస, ఆవెన్నెలాగు కరకరలాడి కరగిపోయే పకోడీలు, సేమియ, మీగడపాలు, ఏమియులేకపోవుట చేత, నానాలుక, గులగుల లాడుచున్నది. నల్లమందు లేసి వానికివలె, నాకాళ్ళు పీకుకొనిపోవుచుండును. నాయదృష్టము చేత, మరలఁ గళ్లబడినావు. ఇంక ఫర్వాలేదురా!

తారక—ఎఱుఁగవురా? ఈమధ్య మనతనూషాపట్టణములో, పెద్దకోమటి, ధనాల ధర్మాల సెట్టిగారు, ఎనిమిదిమాసములకిందట, స్వర్గస్థు లయినారు. ఆయన నెన్ని దేవాలయములు కట్టించినారురా! ఎన్ని సత్రములు పెట్టించినారురా! ఎన్ని వేద పాఠశాలలు పెట్టించినారురా! బాటసారులసౌఖ్యముకొఱకుఁ, బట్టణములో నన్నివైపులను, ఉప్పుకారములతో, ఊరవేసినయుసిరికకాయలతో నెన్నిచలివేంద్రిలు పెట్టించినారురా! ధర్మాల సెట్టిగారు, అందఱుకోమట్లవంటివాఁడు కాఁడురా! దయగలమనస్సుగలవాఁడు. మోసములేనివాఁడు. భాషాభిమానము గలవాఁడుసుమా! కవీశ్వరులనినఁ, జాల ప్రోత్సాహము చేయుస్వభావము గలవాఁడు. అప్పుడప్పుడు దానుగూడఁ జిన్నచిన్నపద్యములువ్రాయుచుండెడువాఁడు. అవి చదువుకొనుచు, మురిసియుచుండెడువాఁడు.

జ్ఞానభాస్కరము.

మూఁడవప్రకరణము.

ఆమధ్య, "ఆనందకవి" యని బిరుదుపేరుపెట్టుకొని, దేశసంచారము చేయుచున్న మంగళగిరి శ్రీరంగకవి యనునాయన వచ్చి, తాను, భారతభాగవతరామాయణములు మహాధాటిగాఁ బురాణము చెప్పుటయందు, మన తెనుఁగుదేశములో నెల్ల మహాప్రసిద్ధి పొందిన ఉళ్లక్కి-శాస్త్రులువారి జ్యేష్ఠకుమారుఁడ ననియును, గీర్వాణాంధ్రంబులయందుఁ, దన కపారమయినపాండిత్యము గలదనియుఁ, దాను గూడఁ బురాణము చెప్పఁగల ననియుఁ, దాను జెప్పుపురాణము నెంతశ్రద్ధగా వినిన నంతసునాయాసముగాఁ వినువారు మోక్షపదవిఁ జెందఁగల రనియును జెప్పి, కృతినందుట, సప్తసంతానములలో నొకటి యనియుఁ, గృతి నందినయెడలఁ బితృదేవతలు తరించెదరనియుఁ, చాలమట్టుకుఁ జెప్పి, ఋషిప్రోక్తము లయినట్టియు, మనహిందువులలో ననేకులచే, నీశ్వరదత్తగ్రంథము లని విశ్వసింపఁబడు చున్నట్టియు నాలుగువేదములను, పద్యకావ్యములుగా, నాలుగుసంపుటములుగా వ్రాసి, కృతి యిచ్చెద ననియుఁ, దాను వ్యాసకాళిదాసులయొక్కయుఁ, గవిత్రయమువారియొక్కయు, నష్టదిగ్గజములయొక్కయు, నవతార మనియుఁ, బూర్వకవులు దెనిఁగించి

పురాణములు, సంస్కృతమునకు సరిగ లేకపోవుటచేత, దోమశా లాంతయయినను భేదము లేకుండఁ, బదునెనిమిది పురాణము లను, దాను, మరలఁ, దెనిఁగించెద ననియు, నీవాంధ్రభోజుఁడ వనియు, నపరకృష్ణదేవరాల వనియు, గంభీరముగాఁ జెప్పుచు,

సీ. సార్థకనామంబు, సంతసంబుగ జనుల్
పేరిమ మీఱంగను, బేర్కొనంగ,
వైశ్యవంశంబున, వరగుణంబులతోడఁ,
బ్రభవించియుంటివి వాసిఁ గాంచ;
సిరిసంపదలతోడ, సేమంబుఁ గను చుండి,
పరుల రక్షింతువు, కరుణ మెఱయ;
సత్రంబు లెన్నియో! చావళ్ళెన్నియో!
కట్టించియుంటివి ఘనత మీఱ;
వ్యాపారములయందుఁ, బాప మింతయు లేక,
మనుచు నుండెడునట్టి మాన్యగుణుఁడ!

గీ. కవికులంబులపాలిటి కల్పతరువ!
వంశ మభివృద్ధి, సతతంబుఁ, బడయు చుండ,
ఘనత మీఱంగఁ బుడమి, దీర్ఘాయువగుచుఁ,
జెలఁగు చుండుము, ధర్మాలసెట్టిఘనుఁడ!

సీ. ఆర్యులౌపూర్వుల యాచారముల నెల్ల
మన్నింప, ముద మందుమనసు గలిగి
మొక్కుల నన్నన, మొక్కియున్నను, నీవు,
జీవహింసన మొకింత చేయ కుండి,

గ్రామదైవములకు, గ్రామదేవతలకుఁ,
బానకంబును, బండ్లు, పంపినావు;
గుడ్డివారలకును, గుంటివారలకును,
బట్టలు, నన్నంబుఁ, బెట్టినావు;
గీ. వద్దమానుచుఁ, గొందఱఁ, బంపుచుందు
వసలె మానుచుఁ, గొందఱఁ, బంపె దీవు;
చేయఁ గల్గెడుమేలునె, జేయు చుందు
వెట్టిగుణివయ్య! ధర్మాలసెట్టిఘనుఁడ!
సీ. చేతంబు లలరంగఁ, జేసితి కొమరుని
వైవాహికం బెంతొ వైభవముగ!
హరికథల్! చెప్పించి, హరిదాసులకు నెన్నొ!
వసతులు, ముదమంద, నొసఁగినావు;
భూదానము లవెన్నొ! గోదానము లవెన్నొ!
వాసిఁ గాంచంగను, జేసినావు;
కన్యాప్రదానముల్, గావించి, మితిలేని
పుణ్యంబు, నెంతయుఁ, బొందినావు;
కానుసంభావనల్ గావించి, పాటల
పెసఁగులాటలనుజూపించినావు;
సంతర్పణంబులు, సంతసంబుగఁ జేసి,
యాశీస్సులను బొంది, యలరినావు!
గీ. పండితుల కీవు నవరత్నకుండలములు,
మెచ్చి, యుత్సాహ మొనరింప, నిచ్చినావు;

సెట్టి వన, నీవ, ధర్మాల సెట్టిఘనుఁడ!
దానకర్ణుండ వీవయ్య! ధరణి నిపుడు.
గీ. ఘనతఁ గలిగింప, నీయందు; గలిగియుండు
దైవభక్తియు, వ్యాపారధైర్యగరిమ,
సరససంభాషణంబుల శాంతగతియు,
ధర్మగుణమందుఁ గలయట్టి త్వరితగతియు,
వర్ణనము సేయ, నా కింత, వశమె యగునె?

అని, యీప్రకారముగాఁ, బొగడినఁ, బొగడినఁ బొంగుట, సాధారణముగా మనుష్యులస్వభావ మగుటచే, మిక్కిలి శ్రావ్యముగాఁ జదివినతోడనే, పాప మాదైవబ్రాహ్మణభక్తి విశ్వాసములుగల సెట్టిగారుబ్బిపోయి, యుబ్బిపోయిఁ వానికి వెయ్యిన్నూటపదహారురూపాయలు, గొప్ప త్రరూపాయలు, ధగ ధగ లాడెడునొక వెండిపళ్లెములోఁ బోసి, బహుమానముగా నిచ్చి నమస్కరించుచు, నెదుట నిలిచియుండఁగా, నాశీర్వదించుచు, నాపళ్ళెముతోసహా, బాగుగా మూటఁగట్టుకొని, యాకవీశ్వరుఁడుగారు, దానుబయలుదేరిన సమయమునందు, మంచిదివ్యమయినశకున మయినదని,సంతోషించుచు,లోపలనుబ్బిపోవుచుఁ దానదివరకు మొక్కుకొనిన ప్రకారముగా, శ్రీపానకాల నృసింహస్వామివారి సందర్శనము చేయుటకయి, శ్రీమంగగిరి యాత్రకు దయచేసినారు.

ఆహా! ఈలాగున, నాయనడబ్బువలన నెందఱెందఱెంతెంత సుఖముగా బ్రతుకు చున్నారురా! ఎందఱు పెండ్లిండ్లు

ఉపనయనములు చేసికొను చున్నారురా! ఎందఱు గృహములు గట్టించుకొన్నారురా! ఛీ! వెధవబ్రతుకు ఎందుకురా! బ్రతుకనిన నాలాగునే, యుండవలయునుగదా!

ధర్మాసెట్టిగారెప్పుడును,

గీ. పాపచింతలు, మదినుండి, పాఱఁదోలి,
ధర్మచింతలె, పుణ్యంబెఁ దలఁచు చుండి,
మోసగుణమును, మదినుండి, త్రోసివేసి,
చెడ్డవస్తువు లేవియుఁ, జేర్ప కుండి,
మంచివస్తువు లన్నియు నుంచికొనుచు,
నసలు కన లంత లాభంబె, యాశపడక,
కొంచె మగు చుండులాభంబె, కోరు చుండి,
యమ్ముకొను చుందు నన్నియు నెమ్మదిగను.

అని, నీతినియమముచేసికొని, వ్యాపారము సాగించుకొనుచు, లక్షలకొలఁది, ధనమును సంపాదించి, "పరోపకారార్థ మిదంశరీర" మని తలంచి, పుణ్యకార్యము లెన్నియో చేసి, లోకములోఁ, గీర్తికాయమును నిలుపుకొని యున్నారుసుమా!

ఆయన కొక్కఁడే ముద్దులకుమారుఁడు. వాఁడు నాకుఁ బ్రాణస్నేహితుఁడుసుమా! మనతోఁగూడఁ జదువుకొనుచుండు కనకారావును, మఱచిపోయినావురా? వానికి గానసభ లనిన మిగుల నిష్టము. వారియింట, రూపాయిలబస్తాలును, గాసుల బస్తాలును, ఏమూలచూచిన, నదియేపనిగ, మూలుగు చుండును వాఁడే నాకుఁ బ్రతిరోజున నొకరూపాయయో! యొకపిల్లకాసో!

యొకపెద్దకాసో! తెచ్చి యిచ్చుచుండెడువాఁడు. అదిసెట్టియే కదా! ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము, రాత్రి, కాఫి, ఉపమ, లడ్డూలు, సేమ్యా, మీఁగడపాలు, మొదలగునవి యన్నియు, మనము ఫుల్ బెల్లిగాఁ దిని, పైగ నాలుగుకిల్లీలు వేసి, మనయాట లాడు చుండెడువారము.

ఇప్పుడు, తండ్రి గాలముచేసినందునఁ, దాళములు వాని చేతిలోఁ, బడినవి. సర్వాధికారము వానిది. తల్లి యమాయకు రాలు. ఉన్నసొమ్మంతయుఁ, జల్లగా, నపహరించుటకు, మేన మామలు, అన్నదమ్ములు,పెత్తండ్రులు, పినతండ్రులు,ఏయితర దగ్గఱబంధువులు నెవరును, లేకపోవుటచేత, మనమే యిప్పుడు వానికి, ఫుల్ ఎడ్వైజర్ల మయినాము. మోటార్ కార్స్, సైకిల్స్, గ్రామోఫోన్లు, బిగ్ బిగ్ మిర్రర్స్, వాకింగ్ స్టిక్స్, టర్నింగ్ చేర్స్, ఈజీచేర్స్, బిగ్ ఆర్క మైరాన్, మొదలగున వన్నియు, రకరకముల ఫర్నిచర్, రమారమి యిరువదివేలరూపా యలదికొని, స్ట్రాంగుగా ప్లాన్ చేయించి, నిన్నరాత్రి బొంబా యిమెయిలులో వచ్చినాను. వానివల్లనే యిప్పుడు నాకుఁ జాల లాభించుచున్నది.

ధర్మాలసెట్టిగారియాత్మకు, శాంతి గలుగవలె ననియు, నాయన తప్పక, స్వర్గములోకే వెళ్లవలసినమహాపుణ్యాత్ము డయినగొప్పదాత యనియుఁ, జెవి నిల్లు గట్టుకొని, చేయవలసిన పను లన్నియు బాగుగా నాటకపోసి, శవమును శ్మశానము నకుఁ దీసికొనిపోవునప్పుడు, పిల్లలకు మిఠాయిపొట్లములు, బస్తాల

కొలంది పెప్పర్‌మెంట్‌బిళ్లలును, నిమిషనిమిషమునకు నైగురవే యించినాను. రూపాయలు, కాసులు, దోవపొడుగున గుప్పెళ్లు కొలంది నెగురవేయించినాను. ఆలాగునఁ జేసినఁగాని, సెట్టిగారు స్వర్గములోకి, సులువుగా వెళ్లుటకు, సాధ్యముగాదనియు, సుఖపడ నేర రనియు, నమ్మునట్లుగా, బాగుగా వేదశాస్త్రములు, కర్మ కాండ చదువుకొనిన మహాగొప్పకుండములపండితునివలెఁ, గర్మ కాండఫలము యావత్తు, చెప్పిచెప్పి, యన్నియుఁ జేయించితిని. ఆయన స్వర్గములో నింకను బెటర్ ప్లేస్‌లోకి, వెళ్లునట్లుగా, నెక్కువగా దశదానములు, షోడశమహాదానములు, బాగుగాఁ జేయింపవలెనని, నెక్కుడను లేనియాలోచనలు చేయుచున్నా ను. ఈవిషయములో, బాగుగా నాలోచనలు చెప్పుటకు, ఈ పట్టణములో సుప్రసిద్ధకర్మకాండ సోమయాజులుగారితో, కాన్ఫిడెన్షల్‌గాఁ, గొంత మాటలాడినాను పెట్టి యున్నది.

త్రివిక్రమ:—అల్లో! నీ వెంత డిసీట్‌ఫుల్ ఫెల్లోవురా! ఐతే, యేమనుచున్నాను ధర్మాలసెట్టిగారి యాత్మకు శాంతి గలిగినదిరా?

తారక:— సెన్స్‌లెస్.ధర్మాలసెట్టిగారియాత్మకు శాంతి గలిగినదో! లేదో! నాకుఁ దెలియదు. నేను చెప్పలేను. చచ్చినతరువాత సంగతులు నెవఁడు చెప్పఁగలఁడురా? మట్టి, బూడిదె కాదురా? ఖనన దహనములే కదా! ఆత్మ, గీత్మ, నాన్‌సెన్స్ గాని, యీయాత్మవ్యవహారములో, రెండువేల రూపాయలు, రహస్యముగాను, బహిరంగముగాను, మిగుల్చు



THARAKA RAM - "PRINCE OF THIEVES."

తారక రామ్ - టోపీదాస్.

కొనుటచేత, నాయుష్కృతిమాత్రము, బాగుగా కాంతి గలిగి నది. అదిపెట్టియున్నయీ ట్రాములో, విశాలమయినస్థలముగల యొకమంచిమేజ కోండలము నని, యనుకొను చున్నాను. ఏదైనను, నీ సైటులో నున్నయుండుటలు జూడరా!

సిగరెట్:—ఓరీ! తారకరామా! నిన్నుఁ జాలకాలము నుంచి, యొకసంగతి యడుగవలె నని యనుకొను చున్నాను. నీపేరు, తారకరాము, టోపీబాన్, అని మీతల్లిదండ్రులే పెట్టినారా? లేక, యెవరైనను బెట్టినారా? లేక, నీవే పెట్టుకొన్నావా? నీపేరు వినిన, నాకుఁ, జాలఁ జిత్రముగా నున్నదిరా! చెప్పుము. ముచ్చటగా వినెదను.

తారక:—ఏమిరా! అలాగుఁ నడుగుచున్నావు! నే నేమి "ప్రిన్స్ ఆఫ్ వేల్సు" యని యనుకొను చున్నావా యేమి? "తారకరాము" అనునది, మాతల్లిదండ్రులు నాకుఁ, చిన్నప్పుడు పెట్టినయట్టి పేరురా! తండ్రి యుఱువదిముప్పదిసంవత్సరములవఱకును, బిడ్డలు లేకపోవుటచేత, మాతల్లిదండ్రులు, పాతదేవుళ్లకును, క్రొత్తదేవుళ్లకును, శాంతదేవతలకును, క్రొత్త దేవతలకును, లెక్కలేనన్ని మొక్కులు మొక్కి, చివరకు, మాతండ్రిగారు, విరక్తిచేత, యిల్లువిడిచిపెట్టి. యెన్నియో! తీర్థయాత్రలు సేవించి, సేవించి విసిగిపోయి, చివరకు, హిమాలయపర్వతములకు సమీపముగా నున్నతారకరామాశ్రమమునఁ దపస్సుచేసికొనుచున్న యైమనందల సంవత్సరములవయస్సుగల

యొకమహాత్ముని సేవించి, యాయనయనుగ్రహమును బడసి, తారకరామనామమంత్రోపదేశమునుబొంది, యింటికి వచ్చి, మిక్కిలి నిష్ఠతో, నొకసంవత్సర మామంత్రమును జపించి, బ్రాహ్మణసంతర్పణలు, మొదలగుపుణ్యకార్యము లనేకములు చేయుచుండగా నేను జన్మించితిని. ఆకారణముచేతనే, నాకుఁ, దారకరామ్, అని పేరు పెట్టినారు.

„టౌన్ పెరేడ్" సరే; ఇది మనస్నేహితులందఱును, నా తెలివికిని, నా యాత్మబలమునకును, జాల సంతోషించి, యొకనాఁడు టౌనుహాలు బహిరంగసభలోఁ, బద్యములతోను, గీర్తనలతోను, సుస్వరగీతములతోను, ఆటలతోను, ఆకాశమువఱకును, నన్ను బలవంతముగా, నెత్తికొనిపోయి, లెక్చర్ల మీద లెక్చరిచ్చి, చప్పట్లమీఁద చప్పట్లు గొట్టి, మెడల్స్ తగిలించి, యిచ్చి[illegible]!

[illegible]లో దీపములలో, మోటు దీపకాయన్న, గ్యాస్ లైట్లు లేవురా! ఆరోజు పౌర్ణమిదినము. కొంచెము మేఘ మయినను, ఆకాశమున లేనేలేదు. పుష్పవృష్టులలాగు, వెన్నెల సంతోషకరముగాఁ, బ్రకాశించుచున్నది. మనోహర మయిననీలాకాశమున, మిణుకుమిణుకుమను ననేక నక్షత్రములును, సంపూర్ణశాంతిని బోధించుచుఁ బూర్ణచంద్రబింబమును, బ్రకాశించుచుఁ బరమకరుణాకరుఁ డయిన యాదేవునిమహిమను, గోటినోళ్ళతో, వెళ్లడించుచున్నవి.

మనతాతముత్తాతలనాఁటి పూర్వాచారముప్రకారముగా నూరంతయు మామిడాకుల తోరణములతోను, రంగురంగుల కాగితముల జండాలతోను, [illegible] సుందరముగా నలంకరించి, చతుర్వేదపండితులను బిలిపించి, [illegible], [illegible]సరిని దట్టముగా, ఘుమఘుమ [illegible], [illegible], అత్తరువు, పన్నీరు, గలిపిన [illegible], మల్లె పువ్వులు మొదలగు పుష్పముల[illegible], నేను, [illegible] నాయు లేనని, తల బాదుకొను [illegible], [illegible], [illegible]ముగా వేసి, యింకను బదిబది [illegible], యత్తరువును, పన్నీరును, ఉక్క[illegible], [illegible] జల్లి చల్లి, కట్టలు కట్టలుగా [illegible]ను, భోగముమేళములతోను, [illegible] వెనుకను నూగుచు, గిరగిర తిరుగుచు, [illegible] లక్క-బుట్టబొమ్మలతోను, [illegible], [illegible], [illegible], బల్లకి యప్పటి [illegible], [illegible], యన్ని వైపులను, బాణీ[illegible], [illegible] గోల గోలగాఁ జదువుచుఁ, [illegible], [illegible]చుండఁగా నిమిషనిమిషమునకును, [illegible], చిచ్చుబుడ్లు, లంకా పురులు, రంగురంగుల[illegible], [illegible], నూరంతయు నారాత్రి యెవ్వరికిని నిద్ర[illegible], [illegible] గిల గిలఁ[illegible]దన్నుకొనుచుఁ బోరు[illegible] [illegible] నాపలేక

తల్లిదండ్రు లెంతయో బాధపడుచుండగను, ఊరేగించి, చివరకు నన్ను మాయింటియొద్ద విడిచిపెట్టినారు.

అప్పటికి బల్లున తెల్లవారిపోయినదిరా! ఆరాత్రి నీ వుండి చూడవలసినదిరా! నీ వెంతయో ముచ్చటపడి, యడిగినావు గనుక, అది యంతయు విశదముగా, సూక్ష్మముగాఁ జెప్పినాను. నావిచిత్రచరిత్ర నీ కేమి తెలియునురా! వ్రాసిన యెడల రెండుమూడు సంపుటముల చిత్రవిచిత్రప్రబంధము తప్పక యగును. ఎప్పుడో తీఱుబడియున్నప్పు డాస్వీయచరిత్రమును వ్రాసివేసెదనురా.

ఆరోగ్య:—స్నేహితులారా! ఇంక మీఘన్ని వర్ల్డ్లీ వైజ్ టాక్ కట్టిపెట్టవలయు నని నా కోరిక. అసలువిషయము నారోగ్యమును దాటించివేయుచున్నారు. ఎన్ని చెప్పిన నేమిప్రయోజనము! ఈమధ్య ననేకపండితులుండి, చాలలోకానుభవముగల గొప్పగొప్పడాక్టర్లు, ఒకమహాసభచేసి, అందులో, బీడీలు, సిగరెట్లు, చుట్టలు, నల్లమందు, కల్లు, బ్రాంది, మత్తుద్రవ్యములు, ఆరోగ్యమునకుఁ జాల భంగకరము లని, చెప్పిచెప్పి, యవి గలిగించు ననేకరోగములు, లోకోపకారార్థముగా వెల్లడించి, యవి మానివేయుట, చాలమంచి దని, హితోపదేశము చేసియున్నారు.

అది మంత్రీపేపర్లలోను. ఫారెన్‌ట్రిపేపర్లలోను, వీక్లీపేపర్లలోను, డేలీపేపర్లలోను, గ్రాట్రిగీలలోనుగూడఁ, బబ్లిష్ చేసి యున్నారు. విన్నారా? మనము వారందఱికంటెను, మహా

జ్ఞానులమురా? అందుచేతనే, మనగవర్నమెంటువారు, డాక్టర్ల చేతఁ బిల్లలను బరీక్షచేయించు చున్నారు.

త్రిశ్వము:—అవునురా! పరీక్షచేయుచున్నారు. ఫీజు పుచ్చుకొనుచున్నారు. కాని రోగమునకే దేదియో పేట్టి, వ్రాసి యిచ్చి, మందుపుచ్చుకో, అని, చెప్పి, వెళ్లిపోవు చున్నారు. కాని, దానికి మందేవరయు నిచ్చుటలేదుగదా! మనమో, యేమందును బుచ్చుకొనకుండ, నే రోగములేకుండఁ, జావకుండ, నాలాగునే చరుపుకొనుచున్నాము. చెప్పు దీనికి జవాబు. నే నన్నియు మానివేసెదనురా! కాని, వ్యాపారభంగము చేయు వాఁడను గానా?

వి౦లు అన్నియు బాగుగనేయున్నవి; కాని, అలాగువఁ బరీక్షచేయుచున్నందులకు, స్థితిగతులనుబట్టి, యూరకయో, లేక, కొంచెము డబ్బుపుచ్చుకొనియో, మందు లిచ్చి, రోగ ములు గుదుర్చుచున్న యెడలఁ, జాల మేలు గలుగు నని నాయ భిప్రాయము. ఇదియే నేను జెప్పవలసినది.

ఆరోగ్య:—ఓరీ! చీకటిపడుచున్నది. ఇంకను గొన్ని ముఖ్యాంశములు శీఘ్రముగాఁ జెప్పి, సభ చాలింపవలసి యున్నది.

త్రిశ్వము:—దయచేసి, త్వరగాఁ గానియ్యండి. బయ సోగ్రుపనే నగుచున్నది. కాఫీదుకాణములు, భీడీదుకాణములు, గట్టివేసెదరు. తరువాత నాకుఁ జాలఁ జిక్కు వచ్చును. ఖోజ

నము లేకపోయిన, నెన్నిరోజులయిన నుండఁగలను గాని, యవి రెండును లేకపోయినయెడల నొక్కనిమిషమయిన నుండలేను.

పాపము! పేళ్లు కొట్టివేసినారు. ఇరువదిదినములనుంచి, అయోమయంగారును, అమృతయ్యలింగముగారును, పరంజ్యోతి రావును, అసలే కనఁబడుట లేదు. ఓహోహో! అరుగో! వారు కూడ వచ్చుచున్నారు. జరుగుఁబాటులేక, చదువు మానివేసి, స్వతంత్రముగా జీవించుట కేదో పన్నాగము పన్ను చున్నారట! రానియ్యండి. సంగతులు దెలిసికొందము. అందులో నయోమయముగారు డేరీమేలేకదా! రెండవవాఁడు ఆర్థొడాక్సు ఫూలిష్ ఫెల్లో మూడవవాఁడు ఘోరకేస్వామ్మరె. వీరిముగ్గురును, జేరినయెడల, నిప్పు లేకుండ, మూఁడులోకములను దగులబెట్టఁ గలరు. అమృతయ్యగారును, నిశ్చయముగా, బహుబ్రైమొండన్ ఫెల్లోనే.

ఆరోగ్య:—సైలెన్సు. అదిగో! నీపాడుబుద్ధి పోనిచ్చు కొనినావుకావు. ఆముగ్గురిస్నేహము పట్టవద్దని, నే నెన్నిసార్లు నీకుఁ జెప్పియున్నాను. నీవు వింటావురా? పరంజ్యోతిరావు స్నేహము పట్టినప్పటినుంచియు, నీవు మఱియుఁ జెడిపోవుచు న్నావట! ఏదియోయొకవిధముగాఁ బొట్టలుపోసికొనుచుఁ, గాలక్షేపము చేయుచుండుబావాజీల కేమియో! పారమార్థిక విషయములు చాల బాగుగాఁ దెలియు నని, భ్రమించి, భంగు దాసుబావాజీగారిమఠమున కరుగుచు, గంజాయిదమ్ము కొట్టుట కూడ నలవాటుచేసికొను చున్నావట! అదంతయు, నాకుఁ

కర్ణాకర్ణిగ, నిన్ననే తెలిసినదిలె. ‹‹పుట్టినబుద్ధి పుడకలతోంగాని పో" దనుసామెత, యూరక పోవునా? మనకు విస్తారము కాలము లేదు. ‹‹అధికస్యఅధికంఫలమ్" అన్న శ్లోకము ముక్క మరలఁజెప్పెదను. వినండి. మీ రాలాగునఁ జేసిన బాగుపడెదరు. లేదా, మీకర్మమున కెవరుకర్తలు.

మన మందఱమును, ముఖ్యముగా, విద్యార్థుల మయిన మనము, చుట్లు, బీడీలు, సిగరెట్లు, కాఫీదుకాణములుఁ పూర్తిగా మానివేయవలెను. సాధ్య మగునంతవఱకు, శుభ్ర మయినమంచిబట్టలు వేసికొను చుండవలయును. మంచిగాలి మంచినీళ్లు, మంచియాహారము, నుపయోగించుకొను చుండ వలయును.

ఈలోకములో నారోగ్యమే మహాభాగ్యము. దానితో సమాన మయినది మఱియొకటి లేనేలేదు. ప్రతిదినము, తప్పకుండ, వీలగునంతవఱకుఁ, గొంచెమయినను, శరీరసాధకము, చేయుచుండవలయును. ఉదయమునను, సాయంకాలమునందును, బర్వతములు, నదులు, పొలములు, పచ్చికబయళ్ళు, గలప్రదేశములకు, బోయి, వచ్చు చుండవలెను. మనశరీరము ఇల్లు, కట్టుకొనుబట్టలు, సాధ్యమగునంతవఱకు, శుభ్రముగా నుండునట్లు చూచుకొను చుండవలయును. ఈసంగతు లన్నియు నితరులకుఁ గూడ బోధించుచు నుండవలయును. మనమునివసించు నిండ్లలోనికి, నన్నివైపులనుండియు, వెలుతురు బాగుగా వచ్చు నట్లేర్పాటులు చేసికొనవలయును.

అంతేకాకుండ, ముఖ్యముగా, మనస్సు పరిశుద్ధముగా, నుండునట్లు చూచుకొనుచుండవలయును. మనస్సులో, దుశ్చింతలు, చేరకుండునట్లు చేసికొనుచుండవలెను. మాన్యము లున్నను, ధనమున్నను, నగ లున్నను, నగరు లున్నను, ఎన్ని యున్నను, మనస్సునకు సుఖమును, శాంతియును, లేకపోయిన యెడల నన్నియును వ్యర్థములే. సుఖమంతయును, ముఖ్యముగా, నారోగ్యమువలననే కలుగుచున్నది. ఇది నిశ్చయము. వేళకు భోజనము చేయవలయును. వేళకు నిద్రింపవలయును. ఉదయముననే, నిద్రనుండి లేవవలెను. ప్రతిరోజునను దప్పక స్నానము చేయుచుండవలెను.

జ్ఞానభాస్కరము

నాల్గవ ప్రకరణము.

ముఖ్యముగా నందఱును, మత్తుపదార్థములను దరికి రానుండఁ జేసికొనవలెను. అప్పుడే యారోగ్యము. అప్పుడే సుఖము. అప్పుడే యానందము. దయచేసి, శ్రద్ధగా, వినఁ గోరుచున్నాను.

గీ. కల్లు, బ్రాందియు, మత్తును గలుగఁజేసి,
గోల పెట్టించి, భార్యను, గొట్టఁ జేయుఁ,
దల్లి, బిడ్డయు, నని, దయఁ దలఁప నీక,
పాపకార్యముల్ చేయించు; వలయు విడువ.

గీ. కారణమె లేక, నవ్వులు, గలుగఁ జేయుఁ;
గారణమె లేక, యేడ్పులు, గలుగఁ జేయుఁ;
దూలఁ జేయును, వెఱ్ఱిగాఁ బేలఁ జేయుఁ;
దిట్టఁ జేయించు, నెల్లరఁ, గొట్టఁ జేయు.

గీ. కారణమె లేక, భీతిని, గలుగఁ జేయు;
వెక్కిరింపఁగఁ జేయును, వేఁడఁ జేయుఁ;
జనుచు, నీడను గనుచుండ, నరగఁ బట్టఁ
జేయుఁ, జేయించు నాట్యముల్, చిత్రగతుల,

గీ. ,,సకలలోకంబులం గలసాగరములు,
గల్లుగా, మాఱి, నాహాహా! యుల్లమందు,
నెంత సుఖ మైనఁ, గలుగదే యిహమున?" నని
పాటఁ బాడించు చుండును, బ్రమద మెసఁగ.

గీ. పత్రెజంగుల వ్రేళ్ళను వంకఁ జేయు;
వెఱ్ఱిచూపులు గలిగించు, వింతగతుల;
ఉక్కకోసఁ జేయు, నెదపోటు, మిక్కుటముగ;
నవశములుగఁ జేసెను, నెల్లనవయవముల.

గీ. నిల్వరించును, వింతగా, నిశ్చలముగఁ;
బరుగు లెత్తించుఁ, జూడుఁడు, భయముఁ జెందఁ;
గూలఁబడఁ జేయు, లీలగా, నేలమీఁద;
గాఢనిద్రను గలిగించు, మూర్ఛఁ జేసి.

గీ. తిండి లేకుండ, నుప్పున, నుండఁ జేయు;
నాసఁ బోనాడి, పుత్త్రుల, నాకఁ జేయుఁ;
బరులు హాసియించునటు, దిగంబరునిఁ జేయు;
శ్వాన మొకరింప, నద, నరుఁ, బసువుఁ జేయు.

గీ. దొరలఁ జేయును, జాలిగా, బురదయందు;
దుముకఁ జేయును, జలముల, దుముకు నిముచు;
దుముకు నిముచుండె, నిప్పుల, దుముకఁ జేయు;
మత్తుగతు లన్ని, సుఖములే, మదిఁ దలంప.

గీ. వర్ణధర్మంబు లెల్లను, బదటఁ గలుపు;
వ్యసనముల నెల్ల, మనసునఁ, బొసఁగఁ జేయు;

జీవితం బెంతో! భావింపఁ, జేయుఁగాదె?
పానమహిమంబు వర్ణింప, వశమె యగునె?

గీ. జూద మాడించు, దొంగిలఁ జూడఁ జేయుఁ;
బలుకఁ జేయు నసత్యముల్, బహువిధముల;
ధర్మమార్గంబు, విడియుండు, దలఁపకుండ
హత్య లొనరింపఁ జేయును; హానిఁ జేయు.

గీ. ముచ్చు టెంతయుఁ గలిగించు, మొట్టమొదట;
భార్య, బిడ్డలు, బంధువుల్, నష్టఁ జెంద,
వివిధరోగముల్, తనకు నెన్నొ! వెసలఁ జేసి,
మంచ మెక్కించు, సుఖ మెల్ల, మంటఁ గలుపు.

గీ. అల్ప మల్పంబె, యారంభ మగుచు నుండి,
యంత కంతకు, వ్యసనంబు హెచ్చు మిగులఁ;
పెద్దవారలె, బిచ్చగాండ్రై, చేరు చుండి,
సౌమ్యుఁడై వర్తించు, బాధింపఁ, జూచుచుండ్రి.

గీ. ధనము పోకార్చుఁ; దెలివి దగ్ధంబు చేయు;
గౌరవంబును, బలమును, గాసిచేయు;
శీఘ్రమరణంబు, మనుజునకు, జెందఁ జేయు;
మత్తుద్రవ్యంబు నిరతంబు మానవలయు.

గీ. పాన మొనరించు చుండెడుమానవుండు,
మత్తు తల కెక్క, నెంతయు, మనసు చెడుటఁ,
జెప్పరాని దుష్కార్యముల్ జేయు నెన్నొ!

మత్తు దొలఁగఁ, దెలివి గల్గి, మననుసంనుఁ,
దనదు కార్యంబులను గాంచి, వనటఁ జెందు.

గీ. తాగుఁ బోతులదరిఁ జేరి, తగదు నిలున;
మాటలాడంగఁ గడఁగినఁ, జేటు మూఁడు;
కూడ వయినను, వారలఁ, జూడ కుండి
తొలఁగి, యరుగంగ వలయును, దెలివి గలిగి.

పరంజ్యోతిరావు:— స్పీకర్ డిడ్! ఆరోగ్యరావుగారూ! నేను మాకు మహాసుదినము. మీయుపన్యాసపరివాహమునకు, నే నడ్డమువచ్చినందుకు, నన్ను క్షమింపవలె నని, మిమ్ముఁ బ్రార్థించు చున్నాను. కొంచెముసేపు, తమరు విశ్రమించిన మొదల, ద్వారకరామ్ టోపీదాసుగారితోఁ। గొంచెము మాటా డవలసి యున్నది. పదినిమిషములు వ్యవధి దయచేయవలయు నని కోరు చున్నాను. పనియున్నది. త్వరగా వెళ్లవలెను.

ఆరోగ్య:—సరే. మీరు కోరినప్రకారముగా , గొంచె ముసే పాగెదను. ఆలాగున గాదు. తమవంటి రసగ్రహణపారీ ణులు వచ్చినందుకు, నాకుఁ జాల సంతోషముగా నున్నది. సభ ముగింపఁబడువఱకును, దమరు కూడఁ, దప్పక యుండవలెను. అదియే నాకోరిక. తరువాతఁ దమచిత్తము.

పరంజ్యో:—చిత్తము. తమసెలవుప్రకారమే చేసెదను.

తారక:—ఓరీ! పరంజ్యోతిరావూ! క్షేమమా? ఎప్పుడు వచ్చినావురా? ఇన్ని సంవత్సరము లేమయినావురా? ఇన్స్పెక్టర్ జేన్‌లోనే మానివేసినా వేమిరా?

పరంజ్యో:— ఏమి చెప్పను? ఇక్ స్పెక్టర్ డేస్‌లో, స్కూలుకు వచ్చుట, రెండుమూడు సంవత్సరములనుంచి, మామూలే లేదని తెలుగవా? ఐన నీరోజులలోఁ, బిల్లలనెక్కువగాఁ బరీక్షచేయుటకంటె, నుపాధ్యాయులు, పిల్లలను బోధించుపద్ధతులనే, యెక్కువగాఁ బరీక్ష చేయుచున్నారు గదా! అదియే చాల బాగుగా నున్నదిసుమా! పూర్వకాలములలో, మాస్టరు జోలికే వచ్చువారుకారట! ఆకాలములో, నుపాధ్యాయులు, బొమ్మలవలె నిలుచుండిరో! కూర్చుండిరో! యిటునటుఁ దిరుగుచునుండిరో! యుండెడువారట!

నాసంగతి మహాఅధ్వాగతిపాలయి పోయినదిసుమా! నేటికి, దైవము; నాపాలిట నున్నాఁడని, యనుకొనుచున్నాను. ఎఱుగుదువుకదా! మనము మొదటఁ జనువుకొనురోజులలో, నేను, హాఫ్ అర్ధ్యమనేకదా! తరువాత, నిహలోకదైవమువలె, నెల్లప్పుడును, నాసుఖముకొఱకు నెంతయుఁ గష్టపడు చుండిన వృద్ధురాలగుమాతల్లిగారుగూడఁ, గాలము చేసినందున, నిప్పుడు, ఫుల్‌గా, అర్ధ్యను నయిపోయినాను. ఇక్కడే, యీలోకములో నయిపోవువానికిఁ, గష్టములు, సుఖమునుగూడ నున్నవిసుమా! “ఏమఁగంతతండ్రికంటె, నేనులబుట్టంతతల్లి చాలమే” లనుసామెత నీవెఱుఁగనిదిగాదు. ఆధార మేదియులేక పోవుటచేత, జరుగుపాటులేక, చదువు మానివేసినాను. అప్పటినుంచియు, మావేదాంతగారిమఠములోనే యుండి, మాచిన్న యింటిలోనే, యేలాగుననో కాలము గడుపు చున్నాను, నాకీ

నస్థితికి జాలిపడి, మాబంధువర్గములో నొకరు, నామీఁదఁ జాల దయగలిగి, భోజనము పెట్టుచున్నారు. పరాన్నము, గౌరవమునకు హానియేసుమా! ఎంతకాల మితరులయింట నూరక భోజనము చేయుచుండఁగను?

ఈలోక మొకగొప్పవలవంటిదిగదా! అందులోఁ జేప వలెఁ బ్రాణులనియుఁ, గిజగిజ కొట్టుకొను చున్న వని, మన మెఱుఁగుదుముకదా!

అలాగుండ నుండఁగా, నెక్కడనుండియో, మనఅయోమయమునుగాఁ దను, అమృతలింగముగాఁ దను, మాగ్రామము నకు వచ్చి, మిట్టమధ్యాహ్నమువేళ, నన్నుఁ గలసికొని. "ఈలా గున నెందుకురా కష్టపడుచున్నావు? మనతమూంపాపట్టణములో, మున్సాసుమేటురు, మనకుఁ జిరకాలస్నేహితుఁడును, అయిన తారకరా మిప్పుడు, మిక్కిలి గొప్పదశయందున్నాఁడు. నీయందు వానికెంతయో స్నేహము గలదుగదా!

ఇప్పుడు మనము ముగ్గురమును వెళ్ళి, వానిని జూచిన యెడల, మనకు మంచిజీవనోపాయము దొరకఁ గలదు." అని చెప్పుటచేత, మావారితోఁ జెప్పి, యానిమిషముననే బయలు దేరి, యాపట్టణమునకు నేటిసాయంకాలమునకు వచ్చి, సీతార కాశ్రిమములోఁ గనుగొనఁగా, నీ విప్పుడు, "ఆరోగ్యము" ను గూర్చి, జరుగు చున్నసభలో నున్నా వని, యొకరు చెప్పి నందున, నిక్కడకు వచ్చి, నిన్నుఁ గలసికొన్నాను.

ఆహా! సీతారకాశ్రమ మెంతమనోహరముగా, నెంత శాంతిదాయకముగా నున్నది. అక్కడ నైదునిమిషములే నిలిచి, యందలివివిధములయిన పూలచెట్లను, నానావిధఫలవృక్షములను, జూచుచుండఁగా, నామనస్సులోనివిచార మంతయు, నేలోకమునకుఁ బోయినదో పోయినది!

ఆకారణముచేతనేకదా! కొందఱు బుద్ధిమంతులు, సంసారాదిసుఖములను విసర్జించి, తమధనముతోడనో, లేక, యెక్కడనో యాచించి తెచ్చుకొనినధనముతోడనో, యెందుకోయని తెచ్చినధనముతోడనో యెక్కడనో శాంతిస్థలము నొకదాని నేర్పరచుకొని, యేమఠమునో యేయాశ్రమమునో, నిర్మించుకొని, యేభగవద్గీతనో, లేక, యేయోగవాసిష్ఠమునో, యేశ్రీరామకర్ణామృతమునో, యేశ్రీకృష్ణకర్ణామృతములనో, చదువుకొనుచు, వేళకు సుఖముగా భోజనముచేయుచు, నేకాంతసుఖజీవనము చేయుచుందురుసుమా!

తారక:—మంచిపని చేసినారు. సమయమునకు వచ్చినారు. నేనుగూడ, మిమ్ములనుగురించి, నెలదినములనుంచి, యాలోచించుచున్నాను. అడ్రెస్ తెలియనందున, నుత్తరము వ్రాయలేకున్నాను. కాని మీగ్రామములో నివసించుమహాభోగరాజుగారు బాగుగా నున్నారుగదా?

పరంజ్యోతి:—ఏమి చెప్పను? పాపము, నేటికి, మూఁడు మాసములక్రిందట, నారోగ్య మంతయుఁ జెడిపోయి, కాలముచేసినారఁట. తండ్రిగారు చనిపోవునప్పుడు, నాలుగులక్షల హోర్ష

క్యాష్ గలనాలుగు పెద్దయినుపపెట్టెల నొప్పగించినారు. పాపము, తండ్రిగారు, కాకగానుండిన జలువగానున్నదనియు, జలువగానుండిన, గాకగా నున్నదనియు, మందులమీద మందులు గుప్పించి, వందలకొలది ప్యాసాయలు బహుమాన ముగా బొందినవైద్యశిఖామణులయొక్క తెలివిచేత, నుబ్బ రోగము ప్రవేశించి, సోడాబుడ్లమీద సోడాబుడ్లు, లెమనేడ్ బుడ్లమీద లెమనేడ్బుడ్లు, ప్రతిరోజునను, లెక్కలేనన్ని త్రాగి త్రాగి, మూడుమాసములు చాలబాధపడి, చనిపోయినారు.

తరువాత, మహాభోగరాన్న, తనపంటయిల్లేమో, మధ్య హాలులో నున్నయానాలుగుయినుపపెట్టెలయెదుట వేయబడిన యీజీచేర్ మీదం గూర్చుండుటయేమో, సాయంకాలము, నాలుగుగంటలకుం, దినలేక తినలేక, రెండుమూడు గోధుమ పూరీలు తిని, సోలెడు గోరువెచ్చని చిక్కనియావుపాలు త్రాగుటయేమో, పేపర్లని వచ్చు చుండునుగదా! అవి చేతం బుచ్చుకొని, గిరగిర తిరుగుకుర్చీమీదంగూర్చుండి, తనలో దాను నవ్వుకొనుచుం, గునుకు చుండుటయేమో! అంతే. వాం డెప్పుడును, వీధిగుమ్మ మయినను దాటెడువాండై కాండు. అరుగు లయినను దొక్కి చూచెడువాండు గాండు. కొంచె మయినను, దనయారోగ్యవిషయమును చూచుకొనెడువాండే కాండు. ఆకారణముచేతనే, వాండు, క్రమక్రమముగా, శరీ రములోనిరక్త మంతయు, శుభ్రముగాం జెడిపోయి, పాలిపోయి చిట్టచివరకుం, దెల్లగా నేకులాగు మారిపోయినాండు. చివర

కజీర్తిరోగము ప్రవేశించి, యూపిరిజబ్బు బయలుదేరి వాఁడు గూడ,

గీ. తనకుఁగలిగినధనమును, దాని, తినక,
సాయ మింతయు, నొరులకు, సలుప కుండి,
సొమ్ము పెట్టెల, ముటియుచుఁ, జూచు చుండి,
విడిచెఁ, బ్రాణంబు లాశచే, విడువలేక.

వాఁడు నాకుఁ జాల ప్రాణస్నేహితుఁడు. ఏమనునో, చూతమని, యొకసారి, బారిష్టరుపరీక్షకు లండన్ వెళ్ళెదనని గావలసినంతసొమ్ము, పదివేలయిన, నిరువదివేలయిన, సాయము చేసెద నని, వాగ్దానము చేసినాఁడు. ఇంతలో నీలాగున జరుగ వలసి యున్నది. ఏదివచ్చినను, మంచికే వచ్చునుసుమా! పాపము వాని కొక్కతల్లిమాత్ర మున్నది!

పిమ్మట, నానాలుగులక్షల రూపాయలనుగూర్చియు, నున్న యేఁబదియెకరముల మంచి పంటభూమినిగూర్చియు, మూడంతస్థుల మేడనుఁగూర్చియు, నగలు మొదలగువానిని గూర్చియుఁ, దల్లియును, మేనమామలును, న్యాయసభల కెక్కి, యిప్పుడు, హోరాహోరిగఁ, బోరాడు చున్నారు.

ఆందోళనముమాట, శ్రమమాట, బుజములు గాయలు గాయునట్లుగాఁ జేయురికార్డుల మోఁతమాట, ముందుగా ఫీజాఫీజనుచుండెడు న్యాయవాదుల యిండ్లయొక్కయు, మేడల యొక్కయు, మెట్లెక్కుటయందును, దిగుటయందును గల యాయాసముమాట, యటుండఁగా, నున్న సొమ్మంతయు

న్యాయవాదులచేతులలోకి గ్రొత్తగోదావరివలె, నొకటియేప్రవాహమువలెఁ, బ్రవహించిపోవుచున్నది. ఏమిచెప్పను? చెప్పిన కొలఁది నెంత యైనను విచారము గలుగుచున్నది.

తారక:—ఓరీ! ఎంతవిచారకరమయినసంగతి చెప్పినావురా! ఇంతేసుమా లోకము!

పరంజ్యో:—మాతల్లిగారు, కాలము చేసినపిమ్మట, మాయూరిలోనివారు చాలమంది, పుణ్యము మూటకట్టుకొని రావలయునను నుత్సాహముతో, మార్గములలోఁ, గాళ్ళ, నెత్తియు, మోసుచున్నను, వేగానిమోయందుఁ, బచ్చిపులుసు మెతుకులంతో, గాశికి వెళ్ళిన గాశికి వచ్చినాను. జగన్నాథము, వెళ్ళిన, జగన్నాథము వచ్చినాను. రామేశ్వరము వెళ్ళిన, రామేశ్వరము వచ్చినాను. ఈప్రకారముగా, కష్టసుఖములు బాగుగా మనస్సున నాటించు అక్కడనున్న యుత్తరాది యాత్రలును, దక్షిణాదియాత్రలును, మధ్యదేశములందలి పుణ్యక్షేత్రము లెన్నియో! చూచినాను. ఎన్నెన్ని దేవాలయము లెన్నెన్నిచిత్రములు చూచినాను! ఎన్నెన్నికములప్రసాదము లయినను దినియుంటిని. ఆరుచు లన్నియు, నానాలుక నింకను, విడువకయే యున్నవి. ఎప్పుడయిన నింకొకసారి తిరిగిరావలయునను కోరిక గలుగుచుండును.

స్వమతాభిమాన మనునది లేశమయినను లేక, ఐడల్ వర్‌షిప్, ఫూలిష్‌నెస్, అని యందురుగాని, యన్నివిధముల సంభవించు నానందసుఖములు, వారికేమి తెలియఁగలవు?

ఇప్పు డవన్నియు నేమునకు? ముఖ్యముగా నిప్పుడు నీతోఁజెప్పున దేమ, నా కేదైనఁ బనిచెప్పి, నీతోఁగూడ, నీతమూషా పట్టణములో, సంచుయోధ్యాలు తప్పక చేయవలయును. ఇదియే నాకోరిక. నాయందుకొని యుండుము, నీ వెంతయు నను, జేయఁగలవు. నీశక్తినాకు బాగుగాఁ దెలియును. చిన్నప్పటినుండి హితులముగదా! బాగుగా నాలోచించుము. నీకెంతయో నమ్మకముగా, సహాయముగా నుందును.

తారక:—సరి! నీకేలాను. మా ముగ్గురికిఁగూడ, నెల యొక్కంటికి, ప్రస్తుతము, ఇరువదిమూడు దేవసహాయములున్నట్లేర్పాటు చేసెదను. రెండుపూటలయందు, దినదినికిఁ, గర్వ్యలేకుండ, నేర్పరచెదను. వినుండి!

ధర్మాలసెట్టిగా రని వినుచుందుముగదా! ఆయన మహాపుణ్యాత్ముఁడు. గొప్పవాఁడు. ఈపట్టణములో నేసత్రములు గట్టించినారు. వైష్ణవులకు విష్ణ్వాలయ మొకటియు, శైవులకు శివాలయ మొకటియుఁ, గట్టించినారు. మరియు! సృష్టికర్త యయిన బ్రహ్మదేవునికి, దేవాలయము లేకపోవుట, ధర్మముగా దని, బ్రహ్మాలయముగూడ నొకటి కట్టించి, మహాపుణ్యముగూడ, మూటగట్టుకొని యున్నారు. శ్రీరంగనాయకస్వామివారి దేవాలయముకూడఁ, గట్టించినారు.

దేవుళ్ళ నూరేగించుటకు, నుపయోగించుటకు, గరుడవాహనము, సింహవాహనము, ఆదిశేషువాహనము, నివియనియననేల, దేవునిదశావతారములకును, వివిధవాహనములు

చాల డబ్బు ఖర్చుపెట్టి, చేయించినారు. ఊరేగింపుసమయము లలోఁ, బ్రతివాహనమునకు నెదుట, నొక్కొక్కమేళము సాగు చుండునప్పుడు, పట్టణములో నుండుపిల్లలేమి, పెద్దలేమి, కల కలలాడు మొగములతో, దేవునితోఁగూడ, మహాసంతోష ముతో, నెమ్మదిగా నెమ్మదిగా, నడచుచు వచ్చు చుందురు. ఔనురా! ఏకార్య మయినను జేసినయెడల నాలాగునసే, యుత్సాహకరముగఁ జేయవలయును, అప్పుడే నిజ మయినభక్తి. అప్పుడే నిజ మయినవిశ్వాసము.

తరువాత, నింకొకరిఫర్మేషణ చిత్రము చూడండి! పురుషులును, స్త్రీలు నొకదేవాలయమునకే పోవు చున్నయెడల నొకరి నొకరు ద్రోసికొను చుండుటయు, మర్యాదకు భంగకరముగా నుండుటయుఁ గలుగు చుండు నని, చక్కఁగా నాలోచించి, స్త్రీలకొఱకుఁ బ్రత్యేకముగా, సరస్వతీదేవాలయమును, లక్ష్మీదేవాలయమును, పార్వతీదేవాలయమును, గట్టించినారు. ఇట్టివిచిత్ర మయినయపూర్వమైనమార్పునకు, మొట్టమొదటఁ, బట్టణములోనివా రందఱును, బూర్వాచారమును ద్రోసివేయఁ గూడ దని, చాలఁ బట్టు పట్టినను, గాలక్రమంబున నంద ఱాలోచించి, యీమార్పుపరికారముగాఁ, సంతోషముతోఁ బురుషులును, స్త్రీలును, వేఱువేఱుదేవాలయములకే పోవుచు, ఫలాదులను, దక్షిణలను, సమర్పించు చున్నారు. ఇది మంచియేర్పాటు గాదా? బాగుగా నాలోచించి చూడుము.

జ్ఞానభాస్కరము

ఐదవప్రకరణము.

పట్టణమునకు నాలుగువైపులను, బిల్లలు చదువుకొనుటకు, నాడుకొనుటకు, నాలుగుపాఠశాలలు స్థాపించినారు. మొట్టమొదట, కొంతకాలము, పట్టణములోనిపురుషులేమి, స్త్రీలేమి, బాలికలకు విద్య గూడ వలయును, "బాలికలు విద్య నేర్చుకొని, యుద్యోగములు చేసెదరా? ఊళ్లేలెదరా?" యని, "వద్దు వద్దని కొంటిపట్టు పట్టిరను, సెట్టిగారుదానుగూడనాకొంటి పట్టే, పెద్దపట్టుపట్టి, విద్య పురుషులకును, స్త్రీలకునుసమానముగా, ముఖ్యమని నష్టమునకయినను కొంచె మయిన నాలోచింపక, కొంతకాలము వ్యాపారమునసహితము మానివేసి, యందరితో వాదించివాదించి, చిట్టచివరకు వారి నందరి నొప్పించి, బాలికలకుఁ గూడ, నాలుగుపాఠశాలలు, ప్రత్యేకముగా స్థాపించినారుసుమా! ఎంతధనవంతుఁడో! ఎంతపరోపకార చింతగలవాఁడో! చూడండి! ఇప్పుడు, నేనే, మాయన్నివ్యవహారములను జూచు చున్నాను. అన్నిటికంటె నెక్కువగాఁ, గోట్టువ్యవహారములు, నాతలలోనినరములను, దోడివేయు చున్నవి. ఇప్పుడు, నాకు మీరు ముగ్గురును, మూడుశిరస్సులవలె, గొప్ప సహాయులుగా వచ్చి యున్నారు. నా కెంతయు సంతోష

ముగా నున్నది! ఇంక, నేను జతుర్ముఖబ్రహ్మ నయితి నని యుత్సాహముతో ననుకొను చున్నాను. ఇదంతయు నీశ్వరేచ్ఛయేసుమా!

మనముచూడవలసినవి, పాఠశాలలు, దేవాలయములు, సత్రములు నెన్నిరెయో యున్నవి. పాఠశాలలలోనిపిల్లలు, సరిగ వచ్చి, బాగుగాఁజదువుకొనుచున్నారో, లేదో, మీరు మిక్కిలి జాగ్రతగాఁ జూడవలసి యున్నది. ఉపాధ్యాయులు, దాము చెప్పవలసినపాఠముల నింటియొద్ద నధము మొకసారైనఁ జూచి వచ్చు చున్నారో, లేదో, చూడవలసి యున్నది. కొంద ఱుపాధ్యాయులు, పిల్లల కేదియో పనికల్పించి, తా మేలఘుకౌము దినో, ఏమరుచరిత్రమునో, ఏపేపరో చదువుకొను చుందురు. కొందఱు, పాఠశాలకు, „ఉస్సు" „అస్సు" అనుచు వచ్చి కుర్చీలమీదఁ గూర్చుండి, కునుకుచు నుందురు. ఎక్కువతిండి వలననో, సీసమువలననో, బద్ధకముచేతనో, మనోవిచారము చేతనో, చూచునా రెవరును లే కుంటుటచేతనో, తాముచేయ వలసిన విధులను జక్కఁగాఁ బాటింప కుంటుటచేతనో యీలాగునఁ జేయు చుందురు.

అదియేసరిగ నాటలు వల్లపడదని నాయభిప్రాయము. అసలే యాటలులేకుండ నుండగూడదని నాయభిప్రాయము. పిల్లలకుఁ గ్రమ మగు న్యాయమగు గట్టిశిక్షయుండవలయు ననియే నాముఖ్యాభిప్రాయము. దేశాభివృద్ధిభార మంతయు

మనపిల్లలుగూడనే యున్న దని మనముగ్రహింప వలసి యున్నది.

ఇంక దేవాలయములు మాతండ్రిగారు చనిపోయి, స్వర్గములో నేమూల సుఖముగా నున్నారో కాని, యాయన బ్రతికియున్నప్పుడు, నాచిన్నతనములో బదునెనిమిది పురాణములనుండియు ననేక విషయములనుగురించి చెప్పుచు నుండెడు వారు. అందులో దేవాలయము లొకటి. కలియుగమహాపురాణము దెనిగించిన బుద్ధిమంతుఁ డయిన యామహాకవీశ్వరుఁడు, వ్రాసినాఁడో లేదో, లేక, వ్రాయఁ దలఁచి, మఱచి పోయినాఁడో కాని, ముందు వచ్చుపూజారులలో ననేకులు దేవుళ్ళ యొక్కయు, దేవతల యొక్కయు, దేవాలయముల యొక్కయు, నిండ్లు, భూములు, నగలు, మొదలగునాస్తులు, తమతాత ముత్తాతల యాస్తులవలెనే, తాకట్టుపెట్టుకొనుట, యమ్మివేయుట, యమ్మివేసి కొత్తవి కొని తమపేరవ్రాయించుకొనుట, మొదలగు నక్రమసాహసపాపకార్యములు చేయుచుందు రని చెప్పెడువారు. ఇవన్నియు, మీరు, బహు జాగ్రతగాఁ, జూడవలసి యున్నది.

ఇంక సత్రములు, ఇందులో జరగుసంగతు లన్నియు, నందఱికిని, దెలిసినవియే యయినను, దెలియనట్లుగనే, యూరకొను చుండవలసియే యున్నది. సత్రములకుఁ గావలసిన బియ్యము, నెయ్యి, కూరగాయలు, వంటచెఱకు, మొదలగున

వన్నియు, నింతటినుంచి, మీరే స్వయముగాఁ గొనుచుండ వలయును.

మనప్రాణములు దీసివేయుటకే, ధర్మాలసెట్టిగారిన్ని పుణ్యకార్యములు చేసినారనుకొనక, ప్రతివిషయమునందును, మిక్కిలి జాగరూకతతోను, న్యాయస్పృహతోను, మీమీపను లన్నియుఁ, జూచుకొనుచు, నాకును, మీకును, మంచిపేరు వచ్చునట్లుగాఁ, జూచుచు, నుండవలయు నని నాకోరిక. మీ యెడల నా కెంతయినను నమ్మక ముంటచేతనే, యీయన్ని పనులయందును, మిమ్ముఁ బ్రవేశపెట్టుచున్నాను. ఈయన్ని విషయములలోను, ఏవిధ మయినయన్యాయములు జరుగు చున్నట్లు తెలిసినను, మహాపట్టణ మేలుచున్న త్రిలోకచంద్ర మహారాజుగారు, మనలనూరక, పోనిచ్చువారు గారు. మన ప్రాణములకుఁ గూడఁ బ్రమాదము సంభవింపవచ్చును. ఆకా రణముచేతనే, మీతో నింతగాఁ జెప్పవలసివచ్చినది.

న్యాయముగా నడచుకొనువాని కేవిషయమునందు నింతయు భయము లేదుగదా!

ఇప్పటికి నాకాశముక్రిందనే, యల్లాడు చున్నధర్మాల సెట్టిగారియాత్మకు, సంపూర్ణశాంతి గలుగుటకై, యిప్పుడు, నవగ్రహపూజ ముఖ్య మయినదిగాఁ గనఁబడు చున్నది. మీరు ముగ్గురును, మూడేసిగ్రహములపూజమీఁద సూపర్‌వైజ్ చేయ వలసియున్నది. పూజలు చేయుబ్రాహ్మణోత్తములు, మంత్ర ములు సరిగఁ జదువుచున్నారో, లేక, త్వరితముగా లేచిపోవలె

నని, మంత్రములు దాటించివేయు చున్నారో, యొక్కసారిగా, గుప్పిళ్లకొద్ది పువ్వులు పూజచేయు చున్నారో, లేక, యొక్కొక్క పువ్వే పూజ చేయు చున్నారో, గ్రహములు దదేకదృష్టితోఁ జూచుచుండునట్లుగా, జేగంటలు, నిమిష నిమిషమునకును, సత్తువకొలఁది, గట్టిగా, గణగణాయించు చున్నారో లేదో, మీరు జాగ్రతగాఁ జూడవలసి యున్నది. ఇంతటనుంచి, పూజకుఁ గావలసినకొబ్బరికాయలు, అరఁటిపండ్లు, బెల్లము, గోధుమనూక, పంచదార, అగరువత్తులు, సాంబ్రాణి, హారతి కర్పూరము, నెయ్యి, అన్నియు, మీరే కొనుచుండవలయును. వారమున కొకసారి లెక్కలు నాకుఁ జూపించుచు నాచేత సైను చేయించు చుండవలయును.

ఇదిగో! నేటి, నేటినుంచి. యొక్కొక్క రోజున, నొక్కొక్క సత్రములో భోజనము చేయు చుండవచ్చును. ఆలాగునఁ జేయుటవలనఁ, బ్రతిసత్రములోను జరుగు చుండుసంగతు లెప్పటి కప్పుడు నాకు బాగుగాఁ దెలియు చుండును. అన్ని సత్రములలోను బనులుచేయు బ్రాహ్మణు లుండవలయును, నెమ్మదిగలవారును, బాగుగా వంటచేయుటయం దెంతయు నేర్పుగలవారును, దినువారికిఁ గావలసినంత యుత్సాహముతోను, బ్రేమతోను వడ్డించువారు నయి యున్నారు.

రోజులు మంచివి కావు. కాఁబట్టి, యన్నిటిలోను, నేయియే యుపయోగించు చుండవలసిన దని, యీమధ్యనే యొకగట్టియాజ్ఞ నన్ని సత్రములకుఁ బంపి యున్నాను పుణ్యా

కార్యములయందుఁ, గలగలుపువస్తువు లుపయోగించి, మన మేల పాపము గట్టుకొనవలెను. సొమ్మైన కేమయినను లోటు లేదుగదా! అందఱును సుఖముగాఁ దినుచుండుటకుఁ బుణ్య కార్యములు చేసినయాసెట్టిగారికి స్వర్గమహాపుణ్యలోకము లున్నవికదా!

వీటి కన్నిటికి నేమి కాని, సెట్టిగారు గట్టించిన మోహినీదేవతాలయము, ఒకమహాదివ్యభవనము. అది జూచి తీరవలెను. అందులోఁ బ్రతిశుక్రవారమునను, జరుగుకుంకుమపూజ, హరికథలు, పురాణప్రవచనములు, మేళములు, భజనలు, ముఖ్యముగాఁ బ్రసాదములు, సంతర్పణలు వదకరములుగా నుండునో నే నిప్పుడు మాటలలోఁ జెప్పఁ జాలను.

పరమేశ్వరి:—ఏమో! ఇది మహాశ్చర్యముగా నున్నది! ఎంతోకాలము బ్రతికినాను. ఎన్ని దేవుళ్ల పేళ్లయినను విన్నాను. ఎన్ని దేవతల పేళ్లయినను విన్నాను. ఎందఱెందఱు భక్తుల నయినను జూచినాను. కాని, మోహినీదేవత పే రెక్కడను వినలేదు. వినుట కిదిగో మొదటిసారి. ఆసంగతిఁగూడఁ గొంతనేను చెప్పినాను. వినుటకు నామనస్సు చాలఁ గుతూహలపడుచుఁ దొందరపడుచున్నది.

తారక:—అదిగో! ఆరోగ్యరావు, "ఎసఫ్ ఫ్రెండ్స్!" అని బెల్ కొట్టఁబోవుచు, మాయందలిస్నేహభావముచేతను, గౌరవముచేతను, గొట్టకుండ, నూరకొని యున్నాఁడు. బెల్ కొట్టకుండఁగనే, మనము సంభాషణము చాలింపవలెను.

మోహినీదేవతకథ త్వరగా, ముగించెదను. ఎఱుగవురా? కాలము గడచినకొలఁదిని, మనుష్యుఁడు బుద్ధిమంతుఁడు గనుక, పాతదేవుళ్ళకును, పాతదేవతలకును, పాతమతములకును, పింఛ నిచ్చి, క్రొత్తక్రొత్తదేవుళ్ళను, క్రొత్తక్రొత్తదేవతలను క్రొత్త క్రొత్తమతములను సృష్టించుచుండును.

దేవుఁడు, తనసృష్టిని మానివేసినఁగాని, మనుష్యుఁడు తనదేవునిసృష్టిని మానివేయనే [illegible]! వినుము.

ఈశతాబ్దమునను, [illegible] అగ్రహారములో, వేదాంతపుర మని, యొకచిన్న యగ్రహారముగలదు. అయ్యగ్రహారమునందు, ఏఁబదిసంవత్సరముల క్రిందట, [illegible]పండితుఁడును, సకలశాస్త్రవిదుఁడును, వేదాంతవేత్తయును, మంత్రశాస్త్రమహాపండితుఁడును, [illegible]గారనువా రుండెడివారట! ఆయనకు మోహిని యను, యొక్కతియే కొమార్తె. ఆమెను శాస్త్రిగారు, విద్య నేర్పినారట! ఆమెయుఁ, గ్రమక్రమముగా, [illegible], [illegible] నందుఁ, దండ్రిగారితో, సమానముగా నని, యనిపించుకొని, యుండఁటచేతను, ఎంతయూ [illegible] చుండెడిదట! ఆలాగున నుండఁగా, [illegible] కొకనికిఁ గుమార్తె నిచ్చి, వివాహము చేయవలయు నని, తండ్రిగారును, చిన్నవాఁడును, అందమగువాఁడును, [illegible] చిన్నవాఁడును, ఎంతయినను గొంచె మాస్తి గలవాఁడును, తల్లిదండ్రులు గలవాఁడును, బుద్ధిమంతుఁడు [illegible] నని

తల్లిగారును, బ్రతిదినము, పనుగువిరామములు లేకుండ భోజనముచేయుచును, భోజనముచేసినతరువాతను ఏకదీక్షగాఁ బోరాడుచు నుండెడువారట! పాప మీలాగున నింట శాంతి గొంచెమయినను లేకుండఁ, గాలము గడచిపోవుచుండఁగా, వివాహము గాకపూర్వమే, మోహిని పదియవయేటనే తల్లిదండ్రుల నపారమయినదుఃఖసముద్రమున ముంచివేసి, కాలధర్మము పొందినదట!

అట్టిమహాత్మురాండ్రు, చనిపోయినతరువాత, దేవతలగుదు రని యెఱుఁగుదువుగదా! పెద్దలు చెప్పుకొనుటయు ననువినలేదా? అట్లామె దేవత యయి, నివసించుటకై, దేశమంతయుఁ దిరిగితిరిగి, చిట్టచివరకు, ధర్మాలసెట్టిగారి ముత్తాతగారిముత్తాతగారు నిర్జనాటవియందొక్కిల్లోని గొప్పచింతచెట్టును, దానికి సమీపమునగాఁ, గప్పులు పెనవేసిపోవుకల్లుగా, నతిమనోహరముగా నుండి, మనస్సును వికసింపఁ జేయునట్లు పెద్దపెద్ద గుత్తులుగాఁ జక్కఁగా వికసించిన మల్లెపువ్వులుగల యొక గొప్పతురాయిచెట్టును జూచి, చాలసంతోషించి గొప్పగొప్ప బలమైనకొమ్మలుగలయు • ఆచెట్టుమీఁదనివసింపనారంభించినది

తరువాతఁ, బ్రతిదినమును, రాత్రి తొమ్మిదిగంటలు మొదలుకొని, తెల్లవారుజామువఱకును, వేదములును, శాస్త్రములును, చిక్కస్వరమయిన, నొక్కపన్నమయిన, నొక్కభాగమయినను దప్పకుండ, బాగుగా స్ఫుటముగా, నతిమనోహరధ్వనులతోఁ, జదువుచు నుండెడినట' ఆదేవత, సామవేదము చదువునప్పుడు, చక్కనిజోలపాటవలె నుండుటచేత, నాచెట్టు

మీఁద నివసించుకొంగలు, చిలుకలు, గాకులు, మొదలగు పక్షులు, దమతమపిల్లలతోఁ, సుఖముగా ముచ్చటలాడుకొనుచు గొంచెమయినను, మెలకువ లేక, హాయిగా నిద్రించు చుండెడి వట!

అదియంతయు, సెట్టిగారనేకపర్యాయములు, వెన్నెల రాత్రులయం దాలకించి చూచుచు, నేమియు భయ మనునది లేనిమహాఘోరవైశ్యపిశాచమునే యగుటచే, చింతచెట్టుమీఁద దేవత ప్రవేశించిన దని, చక్కఁగాఁ దెలిసికొని, యప్పుడప్పుడు రహస్యముగా, మెల్లమెల్లగా భార్య కరుణాంభగారితోఁ, జెవిలోఁ జెప్పుచుండెడువారట! తరువాతఁ జుట్టుప్రక్క లగ్రామములలో భూతవైద్యు లని ప్రసిద్ధిఁ బొందిన మంత్రశాస్త్రజ్ఞులవలన చేయింపవలసిన విధానము లన్నియు నెన్నియో! చాలసొమ్ము ఖర్చుపెట్టి, చేయించి యుండిరి.

కాని, వారామహాదేవతను, స్వాధీనము చేసికొనలేకయే యుండిరి. మఱియు, వారాదేవతవల్ల ననేకపర్యాయములు, దౌడలును, పీపును, గండి వాచిపోవునట్లుగా, లెంపకాయలును, జెప్పచెప్పన నరచేతిచఱపులను, ,,అయ్యో! బాబో!" అని యనుచు, దినితిని. శ్రీమహావిష్ణుప్రయుక్త- సుదర్శనచక్ర మామహాకోపస్వభావముగల దుర్వాసమహామునిని వెంటా డించి, ముల్లోకములయందును జిత్రముగాఁ ద్రిప్పిత్రిప్పి, భయ భ్రాంతునిగాఁ జేసి, బాధించినట్లే, యామోహినీదేవతయుఁ, దమ్ము వెంటాడించి, బాధించుటను నధికముగు భయము చేత,

నాటినుండియుఁ, జిరకాలమునుండి తమతమ వంశములయందు సుఖజీవనోపాయముగా, మాయోపాయముగా, వచ్చుచున్న భూతవైద్యప్రవృత్తిని మానివేసి, పెద్దపెద్ద కుంకుమబొట్లు పెట్టుకొనుటయుఁ, జేతఁ బేపబెత్తములు పుచ్చుకొని, వీధులలో దాంభికముగాఁ దిరుగుచుండుటయు సంపూర్ణముగాఁ గొంత కాలము మానివేసిరి. అందుఁ గొందఱుఁ భూతవైద్యమున కొక్క సాష్టాంగ నమస్కారముచేసి, యాయుర్వేదమును జక్కఁగా నభ్యసించుచుఁ వైద్యము చేయుటకుఁ బ్రారంభించి యక్కడక్కడ స్వతంత్రముగా వైద్యశాలలను స్థాపించుకొని, సుఖజీవనము చేయ నారంభించిరి.

కాని, యేదియెట్లు లున్నను, మోహినీదేవతయొక్క పరమానుగ్రహముచేతనే, యీపట్టణవాసుల కించుమించుగా నందఱికిని. దయ్యములయందు, గలవిశ్వాసము క్రమక్రమముగా దగ్గిపోవుటకుఁ బ్రారంభించినదిసుమా!

ఓరీ! ఈలోకములో, దయ్యము లనఁగా, మనుష్యుల మనస్సులయందుఁ గలుగుచుండు భయముతోఁ గూడిన పిఱికి తలంపులును, దెలివితక్కువ యాలోచనలునేసుమా! జ్ఞాపకముండి యుండవచ్చును: నీవొకసారి పదిసంవత్సరములక్రిందట జెప్పియున్నావు. మాగ్రామములో, నొకతెకుఁ దీవ్రజ్వరముచే సంధిప్రవేశింపఁగా, దయ్యము పట్టెనని, యత్తగారును, చినత్తగార్లును, నలుగురైదుగు రాడుబిడ్డలును జేరి, యింటఁ బురుషు లెవ్వరును లేనిసమయమునఁ జూచి, తలుపులు గట్టిగాబిగించి,

తలకొకచీపురును, జెప్పను, బెత్తమును, బుచ్చుకొని, చాల సేపు, స్వతంత్రివైద్యముచేసి కొట్టికొట్టి, ముక్కును, నోరును, మూసి, యూపిరి సలుపకుండఁ జేసి చంపివేసినారుగదా!

పరంజ్యోతి:—ఔను. జ్ఞాపకమునకు వచ్చినది. అందునుచేతనే, తరువాత మాత్రిలోక చంద్రమహారాజుగారు "ఇంతటినుంచి పట్టణములో నెవ్వరికయిన నేరోగము లయిన వచ్చినయెడల, నారోగములకు, దయ్యము లని పేరుపెట్టి చీపుళ్ళతోను, బెత్తములతోను, జెప్పలతోను, వైద్యములు చేయుటకు బ్రారంభించినయెడల, నట్టివారు కఠినముగా శిక్షింపబడుదు" రని, యొక గట్టియాజ్ఞను, బట్టణమునం దెల్లయెడలను, బాగుగా వెల్లడిచేయించి యున్నారు.

జ్ఞానభాస్కరము.

ఆఱవప్రకరణము.

తారక:—ఇలాగుండగా, సెట్టిగారు, స్థూలకాయులగుటచేతను, మంచివేసవికాలమగుటచేతను, అందులో నొళ్ళు పగిలెడురోహిణికార్తె యగుటచేతను, ఒకరోజురాత్రి రెండుకుంచముల మంచిగంధముతీయించుకొని, శరీరమునిండంతటను, ఒకభయంకరవేషమువలెబూయించుకొని, పరుండి, యెంత మాత్రమును నిద్రపట్టక, మంచము దిగి, తమపెద్దగదిలో, నీచివరనుంచి యాచివరవఱకు నాచివరనుంచి యీచివరవఱకును, వెఱ్ఱివానివలె దిరిగితిరిగి, యేలాగునో, "ఉస్సు" "అస్సు" అనుచు బాధపడిబాధపడి మూడుజాములు గడపివేసి, బాగుగా నాలోచించి యాలోచించి, ప్రాతఃకాలము గాకముందే భార్యను లేపి, యిరువురును స్నానము చేసి, పట్టువస్త్రములను ధరించి, కుంకుమబొట్లు పెట్టుకొని, పెద్దపెద్ద వెండి మరచెంబులతో నీళ్ళు పుచ్చుకొని, దొడ్డియందలి చింతచెట్టు నొద్దకు, వినయవిధేయతలతో నెమ్మదిగా నెమ్మదిగా వెళ్ళి, చెట్టుమొదట నీళ్లు పోసి, మూడుసార్లు ప్రదక్షిణములుచేసి, చేతులు జోడించుకొని, సాష్టాంగ నమస్కారములుచేసి, నిలువబడి, యాకాశమువంక మొగములు త్రిప్పి

కన్నులుమూయుచుఁ దెఱచుచు, గడగడవణకుచు, భక్తి యుట్టిపడునట్టుగా, "ఓదేవీ! రక్షింపుము. మా కేహానియుఁ జేయ కుందువు. నీయొక్క విగ్రహము మంచి మేలిమి బంగారముతోఁ జేయించి, నీపేర నొక దివ్య మయిన దేవాలయమును గట్టించి, ధూపదీప నైవేద్యములకుఁ గావలసినంత భూమికూడ నిచ్చెదను. పదివేలరూపాయలనగలుగూడ సమర్పించెదను. రక్షింపుము. రక్షింపుము. తల్లీ!" యని మ్రొక్కుకొని, యాలాగుననుకొనినప్రకారముగానెంతసొమ్మయి నను గర్చుపెట్టి, నొకదివ్యమయినదేవాలయమును గట్టించి, మ్రొక్కు దీర్చుకొనియున్నారు. నాటినుండియు నా దేవత, వారి కిలువేల్పయి, "ఘనాలవారిదేవత" యని దేశములో నెల్లఁ బ్రసిద్ధి నొందుచు, వారిని సర్వవిధములఁ గాపాడు చున్నది. మిగిలినకథయెప్పు డయినను జెప్పెదను. ఇంతయు, నా కారక మంత్రిప్రభావముచేతనే, యామోహినీదేవతను స్వాధీనము చేసికొని, యందఱిభయమును దీర్చి, మేలే చేయునట్లు చేసినాను.

ఆహా! దేవ్రుళ్లకును, దేవతలకును, నిజమయినభక్తులయెడల నెంతప్రేమ యుండునో చెప్ప నలవియే కాదు. మఱచి పోయినావు కాంబోలు! మనము పాఠశాలలలోఁ జదువుకొని యున్న "కుచేలోపాఖ్యానము" "గజేంద్రమోక్షము", "ప్రహ్లాద చరిత్రము" "అంబరీషోపాఖ్యానము" జ్ఞాపక మున్నవిగదా! ఎఱుఁగుదును. నీ కెప్పుడును, పురాణకథలయం దెంతమాత్రమును, విశ్వాస మనునదియే లేదుగదా! పద్యములు శ్రీవణా

నందకరముగాఁ జదివి, „ఆహాహా! ఓహోహో! యని, కవిత్వమునకుమాత్రము, మెచ్చుకొనుచు నుండెడువాఁడవుసుమా!

పరంజ్యోతి:—ఓహో! ఎత్తిపొడుచుచు, నేమో! నీకు మహావిశ్వాస మున్నట్లు, నన్ను హేళనము చేయుచుఁ, గందురీఁ గలపుట్టువంటిసంగతినిఁ గదిపి యున్నావు. కానిమ్ము! ఎఱుగుదువుగదా! మనపూర్వకవులందఱియందును, నా కెంతయయినను గౌరవ మున్నది. వారందఱును, లక్ష్మీప్రసన్నులుగాకపోయినను సరస్వతీప్రసన్నులే యని, చెప్పుట కిసుమంతయు, సందేహము లేదు. కాని, వారిమనస్సులు, అతిశయోక్తులకును, అత్యంతాతిశయోక్తులకును, జన్మస్థానము లని, నీవు నెఱుఁగుదువు. మనుష్యకవితాస్వాదయం దొకరికంటె నొక రధికులుగనే యున్నారు. కాని, వారు చెప్పుచువచ్చినవిషయములుమాత్రము, విశ్వాసార్హములుగాకుండునవిగనే యున్న వని, నీవు నొప్పుకొనక తప్పదు.

మఱియు, గోరంతలు గొండంతలుగాఁ జేసి, యత్యంతాద్భుతంబుగ వర్ణించుటయందును, దాము కలలో నయిన నెన్నడును జూచి యెఱుఁగనివిషయముల నయినను, జక్కఁగాఁ జూచి యున్నట్లే, మహాభయంకరముగనో, యత్యంతసంతోషకరముగనో, వలసినట్లు వర్ణించుటయందును, మనకవులు, లోకములోని యేయితర భాషలయందలికవులను మించెడువార లనియే మనము చిన్నప్పటినుండియు నెఱిఁగినవిషయమేకదా!

మధురసఝరీ మాధురీధురీణ నిరుపమాన నిర్గళ కవిత్వ ధారావిరాజితుం డగు బమ్మెరపోతనామాత్యుండు, లోకములో గల యంతభక్తియొక్క స్వరూపమే యని, నిస్సందేహముగాఁ జెప్పఁగలను. అమ్మహనీయుండు జీవించుచుండిన కాలమట్టిది. అమ్మహాత్ముని మనస్సట్టిది.

శ్రీమదాంధ్రభాగవత మహాగ్రంథరాజమును జదువు నప్పుడు, మనస్సానందపరవశ మగుచుండుట నిశ్చయము. నిర్వివాదాంశము. అందలి నిరుపమాన మృదుమధుర కవితానంద మహాసముద్రమున మునుఁగుచుండుటచే, మన స్సాయాకథా భాగములయందలి విషయములలోని సత్యములనుగుఱించి పరిశోధించుట కించుకయును లక్ష్యము చేయ నేరకయే యుండును సుమా!

మఱియు, మహారాజ్యరమాధురంధరు లయ్యు, స్వమతాభిమాను లయి, స్వభాషాభిమాను లయి, సుఖానంద జనకంబుగ, నిరంతరనిరంకుశప్రభుత్వములు సల్పుచుండిన సుప్రసిద్ధదేశాధిపతుల యాస్థానములు, స్వపాండిత్యప్రకర్షము వలననే, యాశ్రయములుగా సంపాదించి, సేవకు లయి, స్వచ్ఛందజీవనోపాయమును సంపాదింపఁ గలిగితి మని, పరమానందము నొందుచుఁ, దఱచుగా, శుభాశుభకార్యములయందు ధనకనకవస్తువాహనాంబర గ్రామాదులు, బహుమానములుగాఁ బొందుచు, నాగంతుకానేక కష్టాగౌరవంబుల నింతయు నెఱుంగ నేరక, నానావిధానేక భోగసుఖంబులం దేలుచుఁ,

గన్న గానక, హాయిగాఁ, గాలము గడుపుచుండి, తుట్టతుదకు,

సీ. కవిరాజు కంఠంబుఁ గౌఁగిలించెనుగదా!
పురవీధి నెదురెండ పొగడదండ;
సార్వభౌముని భుజాస్తంభ మెక్కెనుగదా!
నగరివాకిట నుండు నల్లగుండు;
ఆంధ్రనైషధకర్త యంఘ్రియుగ్మంబుఁ
దగిలియుండెనుగదా! నిగళయుగము;
వీరభద్రారెడ్డి విద్వాంసుముంజేత,
వియ్య మందెనుగదా! వెదురుగొడియ;
గీ. కృష్ణవేణమ్మ గొనిపోయె నింటిపంట;
బిలబిలాక్షులు దినిపోయెఁ, దిలలు, పెసలు;
బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి;
నెట్లు చెల్లింతుఁ టంకంబు లేడునూర్లు?
సీ. కాశికావిశ్వేశుఁ గలిసె వీరారెడ్డి;
రత్నాంబరంబు లేరాయఁ డిచ్చుఁ?
కైలాసగిరిఁ బండె మైలారువిభుఁడేఁగి;
దినవెచ్చ మేరాజు దీర్పఁ గలఁడు?
రంభఁగూడెఁ దెనుంగు రాయరాహుత్తుండు;
కస్తూరి కేరాజుఁ బ్రస్తుతింతు?
స్వర్గస్థుఁ డయ్యె, విస్సనమంత్రి, మఱిహేమ
పాత్రాన్న మెవ్వనిపంక్తిఁ గలదు?

గీ. భాస్కరుఁడు మున్నె, దేవునిపాలి కరిగెఁ;
గలియుగంబున నిఁక నుండఁ గష్టమనుచు,
దివిజకవివరుగుండియల్ దిగ్గురనఁగ
నరుగుచున్నాఁడు, శ్రీనాథుఁ డమరపురికి.

అని యాలోచితమనస్కుఁ డయి, యత్యంత చింతాకరంబుగ, గుండెజల్లుమనునట్లుగాఁ దనకష్టములను వెల్లడించుకొనిన రసికశిఖామణియయిన మహాశ్రీనాథమహాకవి జీవితకాలమునుగూర్చియును, సంతతభగవద్భక్తిపరాయణుం డయి, పరమభక్తాగ్రేసరుం డని, యెల్లవారలచేతను గొనియాడఁబడుచుండి, స్వచ్ఛందజీవనేచ్ఛామనస్కుఁ డయి,

ఉ. ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చి, పురంబులు, వాహనంబులున్,
సొమ్ములుఁ, గొన్ని పుచ్చుకొని, సొక్కి, శరీరము బాసి, [కాలుచే,
సమ్మెటవ్రేటులం బడక, సమ్మతి, శ్రీహరికిచ్చి, చెప్పె, నీ
బమ్మెర పోతరాజొకఁడు, భాగవతంబు, జగద్ధితంబుగన్.

ఉ. బాలరసాలసాల నవపల్లవకోమల కావ్యకన్యకం
గూళలకిచ్చి, యప్పడుపుఁగూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికులైన నేమి? గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికులైన నేమి నిజదారసుతోదరపోషణార్థమై.

ఉ. కాటుకకంటినీరు, చనుఁగట్టుపయిం బడ నేల యేడ్చెదో!
కైటభదైత్యమర్దనుని గాదిలికోడల! యో మదంబ!

హాటకగర్భురాణి! నిను నాఁకటికింగొనిపోయి యల్లక
గ్రాటకిరాటకీచకుల కమ్మఁ, ద్రిశుద్ధిగ నమ్ము భారతీ!

అని, నిజస్వభావమును వెల్లడించుకొనిన యీపరమ పూజ్యుఁ డయినపోతనామాత్యుని జీవితకాలమునుగూర్చియును, గొంచె మాలోచించి, చూచునప్పుడుమాత్రము, ఎట్టిమహా దారిద్ర్యకష్టముల ననుభవించు చున్నను, సేవకావృత్తి యను మాటయే లేనిసంతుష్టిగల పోతనామాత్యుని స్వచ్ఛందజీవనమే నిజముగా, సకలసుఖానందశాంతిసంధాయక మయినజీవన మని, తప్పక, తోఁచక మానదుగదా!

ఇంక, నీవిప్పు డుదాహరించిన, ,,కుచేలోపాఖ్యానము" ,,గజేంద్రమోక్షము" ,,ప్రహ్లాదచరిత్రము" ,,అంబరీషోపాఖ్యానము" అను నాలుగు పాఖ్యానములను గురించియు, నించుక చూచాయగ ముచ్చటింపవలసి యున్నది. కవిత్వ విషయ మటుండనిమ్ము. నిరుపమానకవిత్వ మని, యనేక శతవర్షములనుండి, పరంపరగా, సర్వు లయినయనేకులచేఁ జెప్పఁబడు చుండిన యీసంగతినిఁగూర్చి వేఱువిధంబుగఁ, జెప్పుటకు, మనము, నిశ్చయముగా, సమర్థులమే యగుదుము. మనమే యన నేల? ఈకాలమునందుఁ, బండితుల మనియుఁ, గవుల మనియుఁ, బండితకవుల మనియు, నహంభావముగలవారలలో, నొక్కఁడు, నేతద్విషయమునుగూర్చి, వేఱువిధంబుగఁ జెప్ప సమర్థుఁడు గాఁ డనియే, నిస్సందేహముగాఁ జెప్పవచ్చును.

వేయేల? శ్రీమద్భాగవతమును, మరలఁ దేఁ లించెద

నని చెప్పినట్టియుఁ, జెప్ప నున్నట్టియు, కవివరుఁ డెవ్వఁడయి నను, గలఁడేమో! వేలు మడచి, యొక్కనిఁ జెప్పుము. సంత సించెదను. అట్టివా రెవ్వరును, నేటికిని, బుట్టియే యుండలే దనియు, నింకను బుట్టఁబోరని యుందు రనియును, నేను ధైర్య ముతోఁ జెప్పఁగలను.

సహజపాండిత్యుఁడేయని ముమ్మాటికిఁ జెప్పవలసిన పోతనామాత్యుఁడు, గ్రంథారంభము మొదలుకొని, గ్రంథాం తమువఱకు నొక్కవిధముగాఁ బరమాద్భుతంబుగఁ, గవిత్వము చెప్పఁగలనిరుపమానసామర్థ్యము గలవాఁడుఁ సలలితసులభవాగ్వి సములతోడను, అత్యంతమనోహరాంత్యనియమములతోడను, మిగులఁ గోమలములగు పదములతోడను, గవిత్వము చెప్పు టయం దిక్కవితో సమాను లెవ్వరును లేరు. విష్ణుభక్తిఁ దన నిరుప మానకవితాసామర్థ్యముచే నత్యంతమనోహరముగాఁ దాండవముచేయింపఁగల యత్యంతాద్భుత శక్తిగలవాఁడు. అందుకు "మందారమకరందమాధు" ర్యా పద్యరత్నములే, ప్రబ లనిదర్శనములుగా నున్నవి. శ్రీమదాంధ్రభాగవత మొక నిరు పమానకవితామృతసరోవరంబనియు, నందలిపద్యంబులెల్ల మనో హరత్తుంగ తరంగంబులనియుఁ జెప్పఁ జనునుగదా!

కాని, యిటీవలివారలు గొందఱు, అంత్యనియమము లయం దక్కవికుల శేఖరు ననుకరింపవలయు నని, కొన్నికొన్ని పద్యములనుమాత్రము, తమతమగ్రంథరాజములయందు, రచి

యించుచువచ్చినను, రచియించియుండవచ్చును. కాని, యట్టి ప్రయత్నము లన్నియుఁ బులినిఁ జూచి, నక్క వాతలు పెట్టుకొనుటవంటిదియేకదా! ఎప్పటి కయినను బులి పులియేకదా! నక్క నక్కయేకదా!

ఇంకఁ, గవిత్వమునకుండవలసిన ముఖ్యమయిన విషయమునకు రావలసి యున్నది. ముందుగాఁ „కుచేలోపాఖ్యాన" కథనుగూర్చి కొంచె మాలోచింతము.

పతివ్రతాశిరోమణి యయినభార్యతోడను, మనశ్శాంతి కెంతయు భంగమును గలిగించుచు, నానావిధముల నిరంతరము బాధపెట్టుచు లెక్కకు మిక్కుటముగా నున్న బిడ్డలతోడను, ఇంతింతని చెప్పరాని మహాదారిద్ర్యకష్టముల ననుభవించు చుండిన ధీవిశాలుఁడును, సంతుష్టాంతరంగుఁడు నయినకుచేలుఁడు, తన భార్యయొక్క బలవంతపుహితోపదేశముచే, శ్రీకృష్ణుని సందర్శించినప్పుడు, దయార్ద్రహృదయుఁడును, ఆర్తజనరక్షణదీక్షాధురంధరుఁడును, నయిన యాశ్రీకృష్ణుఁడు, దన్ను సందర్శింప వచ్చిన జీవముగల చర్మవృతాస్థిపంజరమువలె నున్న యాదీనాననునిఁ గుచేలునిం జూచి, యెంతయు జాలిపడి, సర్వవిధముల గౌరవించి, బాల్యస్నేహము నించుకయును మఱచిపోక, యాబీద బ్రాహ్మణునకు సర్వవిధముల సాయ మొసంగి, వానిని సంపూర్ణసంతుష్టాంతరంగునిఁగా జేసి, పంపినందుకు, మన మెంతయు సంతసింప వలసియే యున్నది.

కాని, యెనమండ్రుగురుభార్యలను, బదునారువేలగోపిక లనుగలిగి, నవరత్నఖచితసుందర పర్యంకరమ్యహర్మ్య గృహారామాదులనుగలిగి, నానావిధసంసారసుఖదుఃఖము లనుభవించుచుండిన యాశ్రీకృష్ణుండు, దేవుండనియు, దేవునియొక్క యవతార మనియు, నెంతమాత్రి మొప్పుకొనుటకు, వీలులేదు సుమా! అన్యాయమాగ్రహసంసక్తచిత్తుండనియే యొక్కయెడ నత్యంతచింతాకరంబుగఁ దప్పక జెప్పవలసినదూ శ్రీకృష్ణుండు కేవలము మానవుండు. యాదవకులసంభూతుండు. ద్వారకాపురమును, మహాశక్తిసంపన్నుండయి సర్వజనరంజకముగాఁ బరిపాలించినవాఁడు.

దేవుండు సకలసద్గుణస్వరూపుఁ డనియు, నిర్గుణుఁడనియు, ననుటయందు సందేహ ముండదు, నిరాకారనిర్వికారనిరంజనస్వరూపుఁ డయిన యాదేవునిగుణములు వేఱు, మానవునిగుణములు వేఱు. కాని యొక్కొక్కసత్పురుషునిగుణములు, దేవునిసద్గుణలేశములలో, సహస్రాంశ మయినను బోలు చుండినఁ బోలు చుండవచ్చును.

శ్రీకృష్ణుండు, రాజ్యతంత్రపరిజ్ఞానసంపూర్ణుఁ డని, శ్రీభగవద్గీతాదిగ్రంథరాజములవలన మనము తెలిసికొను చున్నాము. కాని, యాతఁడు, నిజముగా నెంతజ్ఞానశక్తిసంపన్నుఁడో, యెట్టి మాయావియో యెవ్వరును, గన్నులారఁ జూచి యుండనివిషయ మగుటచే, నంతగాఁ దెలిసికొనుట కవకాశము లేకయే యున్నది. కాని, యాశ్రీకృష్ణునిగూర్చి వ్రాసినయా యనేక

మహాశక్తులుమాత్రము, అసాధారణశేముషీవిశేషులనిమాత్రము
చెప్పుట కిసుమంతయు సంశయములేదు. మఱియు శతాబ్దములు
గడచుచుండినకొలఁదిని మనోవేగములను గజేంద్రములను గామా
ర్చుచు సహస్రాంశోత్కృష్టముగ వర్ణించుచుండుట మానవుల
మనస్సుల ప్రకృతియే లోకములో కదా!

తారక:—ఓహో! బాగుగఁ జెప్పుటకుఁ బ్రారంభించి
నావు. ఇంక, ,,గజేంద్రమోక్షము" ను గూర్చి యేమి చెప్పె
దవో, వినవలయును యని, కోరిక పొడము చున్నది. కానిమ్ము.
వినెదను.

పరంజ్యోతి:—ఏమి? పరిహాసము జేయుచుఁ, ,,గా
నిమ్ము. వినెద" నని చెప్పు చున్నావు. హృదయపూర్వకముగా
నేను జెప్పువిషయములను, దిక్కుశంకరయ్యవలెఁ గాక, స్నేహ
భావముతో, శాంతముగా విని, యాలోచించి, నిశ్చయించు
కొను మంచిస్వభావముగల బుద్ధిమంతుఁడవని, నేను జెప్పు
చున్నాను. ,,గజేంద్రమోక్షము"నుగూర్చి నాకుఁ దోఁచినది
చెప్పుచున్నాను వినుము. నెమ్మదిగా నాలోచింపుము.

,,గజేంద్రమోక్షము" ప్రకృతియందే, స్పష్టముగాఁ
గానఁబడుచుండు నిర్దాక్షిణ్యస్వభావమును, జ్ఞప్తికిఁ దెచ్చుట
యందుఁ, జక్కఁగాఁ బనికివచ్చునొకగొప్ప మంచియుదాహరణ
మని చెప్పవచ్చును. జాగ్రత్తగావినుము. పరమకరుణాసముద్రుఁ
డని లోకములో నెల్లవారలచేతను, బహుసహస్ర వర్షముల
నుండి హృదయపూర్వకముగా స్తోత్రములు చెల్లింపఁబడుచున్న

దేవునిసృష్టియే, కరుణాతోడను, నిష్కరుణాతోడను, నిండి యున్నదిగదా!

లోకములోఁ గలనాకరంబులను సృజించిన దెవ్వరు? న్యాయస్వరూపుఁడును, బరమపరాత్పరుఁడు నగునా దేవుఁడే కదా! ఏనుఁగును, మొసలి కాహారముగా సృజించినదిగూడ నా దేవుఁడే కదా! అట్టివిషయమునందు, జలములఁ బ్రవేశించిన తనప్రియతమమగు నాహారమగు నేనుఁగును బట్టుకొనుటయందు మొసలియం దేమిదోషమున్నది? మొసలినోటి యాహారము నూడఁబెఱికి, మొసలిశిరస్సును నొకమహాఘనకార్యమువలె నొకమహాశూరకార్యమువలె ఖండించి, గజేంద్రునిరక్షించుట, దేవునకు శ్రీమహావిష్ణువున కెక్కడి న్యాయము? ఏమికరుణ? ఏమి శూరత్వము! ఇది యంతయు, నిస్సంశయముగా, దేవునిసర్వయా భుత్వమును, పక్షపాతిస్వభావమును, దోషములను వెల్లడించుచు౦ డుటలేదా? శ్రీమహావిష్ణువు, గజేంద్రుని రక్షించితి ననియు, గజేంద్రునిభార్యలకు బతిభిక్ష పెట్టి, వారలను సంతోషింపఁ జేసితి ననియును, నిరంతరముఁబొగడుచుండఁ, బొగడ్త లనేకము నొంది యుండెను, నొందియుండవచ్చును. కాని యా మూఁగనక్రేం ద్రునిఁ జంపి వానిభార్యల కెంతటి దుఃఖము గలిగించినాఁడో, గొంచెమయినను, మనస్సున నాలోచింప సంకోచింపకుండుటకు మాత్రము, మన మెంతయు శంకింపవలసియే యున్నదిగదా!

ఓహో! ఇదియంతయు, పాపవిమోచన మనియుఁ, గరి మకరంబులొకఁ గంధర్వునిశాపమనియు, నొకమహారాజనియు

క్కయు, శాపకారణమూనము లని, నీవు చెప్పఁ బ్రయత్నించె దవుకాఁబోలు! అట్లు చెప్పునట్టి స్వభావముగల బుద్ధిమంతుఁ డవు కావనియే నానమ్మకము.

మఱియు,

మ. సిరికిం జెప్పఁడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపఁడే
పరివారంబును, జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం
తరధమ్మిల్లము, చక్క నొత్తఁడు, వివాదప్రోద్ధతశ్రీకుచో
పరిచేలాంచల మైన, వీడఁడు, గజప్రాణావనోత్సాహియై.

అని, పోతరాజుగారు, తాము వ్రాసినపద్యమును జదువఁగా, విని, దోషాన్వేషణోత్సాహ మానసుఁడగు నా యా శ్రీనాథమహాకవి, యది సమ్మతముగా లేదనఁగా, నొకయసత్యమును బలికె, నొకమారామాట యనుచు బల్కె, తంబావమునది యనుచు శ్రీనాథమహాకవి నొప్పుకొనిరి, పోతరాజుగారే, యిప్పుడు సత్పురుషులు, యుండినయెడల, సమస్తలోకస్తుత్యులు, సాష్టాంగనమస్కారము గావించి, వైసిషయమునకు కేమిసమాధాన మొసంగెద రని యడిగిన, నేమి చెప్పఁ గలుగుదురో! ఏమి చెప్పగలుగుదురు? ఇప్పు డాయన లేరుగదా! కాని, దేశమునందా యన పక్షము నవలంబించెడు నభిమానవంతులగు పండితోత్తములును, కవీశ్వరులును, ఏమిచెప్పెదరో! ఇప్పుడు, వారిసంగతి యేల? అందఱిపక్షమునను, నీవే, యిప్పుడు, నాయెదుట నున్నావు గాన, నీ వేమి చెప్పెదవో చెప్పుము. విని సంతోషించెదను.

జ్ఞానభాస్కరము

ఏడవప్రకరణము.

తారక:—ఓహో! నీవు చెప్పినట్టివిషయము లన్నియు, విన్నప్పటినుండియు, నాకు గొప్పగొప్పసంశయముల నడిగి, తెలిసికొనవలయు నని, యాలోచనలు గలుగు చున్నవి. నీ వంతకంతకుఁ బురాణగాథల నెల్లను, చరిత్రాలోచనలలో ముంచిముంచి చెప్ప నారంభించు చున్నావు. ఏదీ చూతము. ప్రహ్లాదచరిత్రమును గూర్చి యేమి చెప్పెదవు?

సంజ్యోతి:—చెప్పెదను వినుము. నేను చెప్పినట్టివిషయముల నెల్లఁ, బూర్వకవుల సందముఁగాని, పురాణములయందుగాని, యభిమానముమాత్రము కలిగి యుండక, సత్యమునే గ్రహింపవలయు ననెడు సుప్రసన్నముతో, శాంతముగా, వినుచున్నందున, నా కెంతయు సంతోషముగా నున్నది.

"ప్రహ్లాదచరిత్రము" శైవవైష్ణవులకు జరిగినమహాఘోరమయినపోరాట మని, ముందుగాఁ జెప్పవలసి యున్నది సుమా!

ప్రహ్లాదుఁడు, రాక్షసవంశసంభూతుఁ డయినహిరణ్యకశిపునికుమారుఁడు. కావున, నాతఁడును రాక్షసుఁడేకదా! రాక్షసులు క్రూరస్వభావులు. నిష్కారణముగా, సజ్జనహింసయే, విశేషముగాఁ జేయునట్టిప్రకృతి గలవారు. జపతపహోమాదులకు, నాశనము గలిగించుటయు సహజంబగు స్వభావము

గలవారు. మునులకోపాయుధములనుగాని, దివ్యజ్ఞానములను గాని లేశమయినను జంకని పరమదుర్జనులు.

కాని, రాక్షసవంశమునందు జన్మించినవాఁడయినను, ప్రహ్లాదుఁడుమాత్రము దుష్టగుణము లేవియుఁ గలిగియుండని వాఁడు. మిక్కిలి మంచిహృదయము గలవాఁడు. పరమ విష్ణుభక్తుఁడు.

సర్వసాధారణముగా, రాక్షసవంశసంభూతు లయిన వారల కందఱకును, మహేశ్వరుఁడే పరమదైవము. ఆకారణమును చేత, హిరణ్యకశిపుఁడు, దనకుమారుఁడగు ప్రహ్లాదుని, విష్ణుభక్తి పరాయణునిఁగాఁ జేయ నొల్లక, మహేశ్వరభక్తిపరాయణు నిఁగాఁ జేయుటకయి, యెన్నియో మహాఘోరవిధంబుల నాతని విడువక బాధింపసాగెను. కుమారుఁడో, తండ్రి యాజ్ఞల నెల్ల నుల్లంఘించుచు శ్రీమహావిష్ణువునే, దృఢముగా, నెమ్మనమ్మున నమ్మి, యాదైవమునే నిరంతరము ధ్యానింపసాగెను.

ఈప్రకారముగాఁ దండ్రియును, కుమారుఁడును, మహేశ్వరుఁడని యొకఁడును, విష్ణు వని యొకఁడును, నిరంతరవైరభావములతోఁ బోరాడుచుండుటఁజూచి, విష్ణువు నృసింహావతారమెత్తి, హిరణ్యకశిపుని సంహరించి, నిజభక్తుఁడగు ప్రహ్లాదుని సంరక్షించె నని చెప్పఁబడి యున్నది.

శ్రీమహావిష్ణువు, హిరణ్యకశిపుని సంహరించినది, భక్తి విషయమునా? క్రోధస్వభావవిషయమునా? యను రెండంశములు, యోచింపవలసి యున్నది. భక్తివిషయముననే యని

చెప్పినదోఁ, దా నెట్టిదైవమో, యామహేశ్వరుఁడు నట్టిదైవ మేకదా! హిరణ్యకశిపుని, శివభక్తుఁ డనుకారణముచేతనే, సంహరించినదో, నిజముగా, శ్రీమహావిష్ణు వీశ్వరగుణసంపన్నుఁ డని చెప్పవలసి యుండునుగదా!

అట్లుకానిచో, వాని క్రూరస్వభావమున కనియేకదా చెప్పవలసియున్నది! హిరణ్యకశిపునకు, రాక్షసజన్మకారణంబునఁ, గ్రూరస్వభావము ప్రకృతిసిద్ధముగా నుండియున్నది. మఱియు, నయ్యది, బ్రహ్మదేవుఁ డొసంగినవరములు దుష్ప్రభావముచేత నుద్రేకించి యున్న దని చెప్పవలసి యున్నది.

గీ. చేతులారంగ, శివుని, బూజింపఁడేని,
నోరు, నొవ్వంగ, హరికీర్తి, నుడువఁడేని,
దయయు, సత్యంబు, లోనుగాఁ, దలఁపఁడేని,
గలుగనేటికిఁ ? దల్లుల కడుపుచేటు.

అనివ్రాసినపోతరాజుగారు, శివకేశవుల కంతగా భేదమును, గల్పింపకయున్నను, మొత్తముమీఁద, విష్ణుభక్తియే సర్వోత్కృష్టమయినదని మనోహరాలంకారములతో విష్ణుభక్తి మూర్తీభవించినట్లుగాఁ గవిత్వమును గంభీరధారణిం బ్రవహింపఁజేసి,

గీ. చక్రిచింతలేని, జన్మంబు జన్మమే?
తరళసలిల బుద్బుదంబుగాక,
విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుఁడే?
పాదయుగముతోడి పశువుగాక.,,

అనివ్రాసినందుల కత్యంతాశ్చర్యము నొందవలసియు న్నది. కాని, యీకాలమునందు ౨ శివభక్తప్రాయులు లయిన యుత్తమకవులత్యంత కుపితులయి, యందుల కేమేమి పల్కి యుండిరో, యేమేమివ్రాసియుండిరో, మన మిప్పుడూహించు టకు లేశమయినను శక్తులముగాక యున్నాముకదా!

కాఁబట్టి, యాగర్వంబు నారయ నేరక, వరము లొసం గిన యాబ్రహ్మదేవునికార్యములకు, హిరణ్యకశిపుని శిక్షిం చుట, న్యాయాన్యాయ విచారణకర్త యగునాదేవునకా శ్రీ మహావిష్ణువునకు, ధర్మము గాదుగదా!

బ్రహ్మదేవుని వరప్రభావమువలననేమి, హిరణ్యకశిపుని నిరంతరహింసాచరణ స్వభావమువలననేమి, శ్రీమహావిష్ణువు, పాపము, సగముకంటె నెక్కువగ మానవుఁడుగను, శిరస్సు మాత్రము చతుష్పాదజంతువుగను, నవతరింపవలసినబాధ్యత బొందవలసిన వాఁడయ్యెనుగదా! అహో! ఎంతయాశ్చర్యకర మయినవిషయము ఎంతచింతాకర మయినయంశము.

ఈప్రహ్లాదచరిత్రము గూర్చి యింకొక్కముఖ్యాంశ మును జెప్ప మఱచితిని. ఇప్పు డది, జ్ఞప్తికి వచ్చుచున్నది. ఇది నిజముగా నాశ్రీమహావిష్ణువునకును, ఆమహేశ్వరునకును, ఘోరయుద్ధమును గలుగఁ జేయవలసినదిగాఁ గానఁబడు చున్నది.

పాలాక్షుఁ డయినయామహేశ్వరుఁడు, దనకుఁ బరమ భక్తుఁ డయిన యాహిరణ్యకశిపుని శ్రీమహావిష్ణువు సంహరించి

నప్పు డేలపరిశ్వాసము సంరక్షింపక మూకీభావముబవహించి, యూరకుండెనో, నే నూహింపఁజాల కున్నాను. తనమూఁడవ కన్ను దెఱచి; కామదేవుని భస్మముచేసినట్లే, యాశ్రీమహా విష్ణువునిసహిత మే॥ భస్మముగాఁ జేయలే కుండెనో! దూర్వా సుని వెంటాడించినట్లే, తన్నుఁగూడ వెంటాడించి, సుదర్శన చక్రము పదునాలుగు లోకములయందును, ద్రిప్పిత్రిప్పిఁ పరుగు లెత్తించు నని భయముఁ జెందిఁ కన్నులారఁ జూచియుండినవాఁ డగుటచే, నీశ్వరుఁ డూరకుండెను గాఁబోలు! లేదా, తనపెండ్లి ముచ్చటలలో నయిన నుండి యుండవచ్చును. లేదా, లయ కాలస్వరూపుఁ డయి, సద్గుణసంపన్నుఁ డను, శాంతాత్ముఁ డును నయిన యాదక్షుని యజ్ఞమును ధ్వంసముచేయుచు నయిన నుండి యుండవచ్చును.

మూఁడును, దేవుఁ డయిన యామహేశ్వరుఁ డునసహి తము, ముందుగాఁ, దనసుఖమును, దనకష్టము నాలోచించు కొనుచు నుండి యున్నాఁడేకాని, నిరాధారుఁడయి, నిజభక్తుఁడు పొందుపరుపచేతిమరణమును, దప్పింప లే కుండెనుసుమా!

ఇట్టి చిత్రవిచిత్రములయిన కథ లన్నియు, వరవ శ్లోకడను, శాపములతోడను, శాపవిమోచనముల తో బరమాద్భుత జన్మలతోడను, బ్రత్యక్షములతోడన వాణిపలుకులతోడను, నవిశ్వాసపాత్రము లం తోడను, నీతిబాహ్యము లయిన విషయముల హాస్యాస్పదంబుగ నుండి యుండె

యందుఁ గథితము లయి యున్నవిసుమా!

ఇట్లు చెప్పుటచే; మహాపురాణములు, శ్రీవణాన్వర్థము లయిన వనియుఁ, బరనామార్థము లయిన వనియును, జెప్పవలయునని, దాంతమాత్రము, నాయుద్దేశముగాదు. మనముచదివి, యానందించి, యనుభవింపవలసిన సద్విషయములుసహిత మనేకములు, మహాపురాణములయందుఁ గల వనియు, నాసంపూర్ణవిశ్వాస మయి యున్నది.

తారక:—బాగుగా నున్నది. నీవుచెప్పినట్టి విషయమును, నేను వినకొలందిని, నామనస్సల్లకల్లోలముగా నయిపోవుచున్నదిసుమా! అసలు, స్వమతాభిమానమును, స్వభాషాభిమానమును, గలపండితులును, గవులును, గ్రంథకర్తలును, వినినవారలు, ప్రాంతములు లేని పౌరాణికగాథలమొత్తక మానరు. విపరీతాభిప్రాయముల నిన్నటిని, ముక్కలుముక్కలుగా ఖండించి, యాకాశమున కెగురఁగొట్టక మానరు. ఇంక, ,,అంబరీషోపాఖ్యానము''ను గూర్చి, యేమిచెప్పెదవో, యదిగూడఁ జెప్పుము. మచ్చటగా వినెదను. తాను జెప్పఁదలచిన విషయమునుగురించి, యాలోగ్యతా వేలాగున లాలోచించు చున్నా తనముమొగమువంక గొంచెము చూచుచును.

శ్యా:—ఏమిరా! స్వమతాభిమానమనియు, స్వభాషామనుఁ జెప్పుచున్నావు! నిజముగా, నవేవియో, న్నావు. విమర్శించియుఁ, జదువునట్టియు, యుక్తములను విచారింపక, తలయూ

చుచు, విశ్వసించి, యూపప్రకారముగా, నడచుకొను చుండుట్టి వాఁడు, నిజమయిన స్వమతాభిమానిగాని, స్వభాషాభిమాని గాని, కాఁడనియే చెప్పవలసి యుండును.

ఏమతమునం దయిన, నేభాషయం దయిన నుండెడి విషయములనంతరాత్మబోధవలనప్రకారముగాఁ, జక్కఁగా విమర్శించుచు మంచి యెంతమున్నను గ్రహించుచుఁ, జెడ్డను శీఘ్రముగా విడిచిపెట్టుచు నుండవలయునుసుమా!

ఇంక, "అంబరీషోపాఖ్యానము"ను గూర్చి, సూక్ష్మముగాఁ జెప్పెదను. వినుము. ఇది, యేకాదశీమహాత్మ్యము యొక్క చిత్రకథయే. మనుష్యుని యత్యంతాద్భుత బుద్ధినైపుణ్యమును, మనోల్లాసకరముగ నెల్లడించునానావిషయప్రవర్తనాద్భుతయంత్ర మగుబయస్కోపుప్రదర్శనమునం దంబరీషుని చరిత్రమును నీవు చూచియే యుండవచ్చును. అయ్యది చూచునప్పుడు, మనస్సెంత చిత్రవిచిత్రాలించ మహాసముద్రములోనయినను, మునుఁగు చుండి యుండవచ్చును. కాని, చూపఁబడు చుండెడునది యంతయు, మనస్సు సంపూర్ణముగా విశ్వసింపకయే యుండునుగదా!

కాని, యీయంబరీషుచరిత్రమువలన, స్పష్టముగాఁ, బూజింప నర్హులగువారల నందఱను గౌరవించి, పూజింపవలయు ననియుఁ, గారణములేకయే, సజ్జనులను హింసించువారలు దామే హింసలపాలగుదురనియు, నస్వభావసంపన్నులు, దమకుహింసచేసినవారలకే, క్షేమముఁ జేయుటకే, యెల్లప్పుడును,

జూచు చుందు రనియును ననుమూఁడువిషయములను, మనము చక్కఁగా గ్రహింపవలసి యున్నది.

అదిగో! ఆరోగ్యరావుగారు బెల్ కొట్టినారు.

తారక:—అయ్యా! ఆరోగ్యరావుగారూ! క్షమించండి. కానియ్యండి.

ఆరోగ్య:—మిత్రులారా! మీరును, సభలలో జరగు నాచారములప్రకారముగాఁ, బరస్పరసంభాషణములలోను, గుసగుసలలోను, డిస్కషన్స్‌లోను, దిగుచుండుటచేతఁ, గ్రొత్త క్రొత్తసంగతు లాలోచించుటకు, నాకుఁ, జక్కఁగా, నవకాశము గలిగించినందులకు, మిక్కిలి సంతోషించు చున్నాను. నేను జెప్ప దలఁచినయారోగ్యవిషయ మెంతవిపుల మయిన విషయ మయిన నగును. దయచేసి, నెమ్మదిగా విని, యాలోచించి చూచినయెడల, నేను చెప్పుచున్న నన్నియు, నారోగ్యమునకుఁ, జక్కఁగా, సంధించు చుండువిషయములే యని, మీకు నిశ్చయముగాఁ దోఁచక మానదని నాగట్టినమ్మకము.

తే. గీ. చేతఁ గాకుండు కార్యముల్ చేయఁ జనదు;
వస్త్రముల కెనుమించియు, మెఱవఁ జనదు;
జనులు పొగడంగ, మది నింత చనదు పొంగఁ;
జలము పూని, సత్కార్యముల్, సలుపఁ జనును.

గీ. ఆత్మదోషముల్ చక్కఁగాఁ నరయఁ జనును;
పరమతంబుల, ద్వేషంబు, వలదు చూప;

సేవగించుచుఁ, బాపంబు, నెల్లమొదలఁ;
బాపి, నెయ్యెడ, దయఁ గనవలయుఁ జుండీ!

గీ. ఎగ్గుఁ జేసినవానికై, లగ్గు నిముఁడు;
కోపమును గెలువవలయును, గూర్మిచేతఁ;
గసఁగఁ జేయుఁడు, తనివినిఁ, గరుణచేత;
సత్యమున, నసత్యంబుపై, జయముఁ గనుఁడు.

గీ. పరధనాదుల కాశింప వలదు సుండీ!
కరుణ నెత్తటిఁ, జూపంగఁ, గడఁగఁ జనును;
మాయమాటలవంచించి, మసఁగఁ జనదు;
జ్ఞాన మజ్ఞుల కిడ చుండి, కనుఁడు సుఖము.

గీ. అగ్ని శేషంబు నార్పంగ నగును మేలు;
ఋణము శేషంబుఁ దీర్పంగ గుణమె సుండీ!
శత్రు శేషంబు నుంచంగఁ జనదు సుండీ!
చెందు సుఖమెంతొ! మనుజుండు చేయు నిటులు.

గీ. ఋణము, వ్యాధి నిడ, నను నుగు, వ్రణముతోడ;
శాంతి నమయించు; సుఖమును జంపుఁ జుండీ!
గౌరవంబును బోఁగొట్టుఁ, గాన, ఋణముఁ,
జేయవల దెప్డు, జ్ఞానంబుఁ జెందు చుండీ.

గీ. నక్కజిత్తుఁ బన్నుచు, నరులధనము,
నపహరింపగవలె నంచు, నాత్మఁ దలఁచి,
తిరుగు చుందురు, వంచకుల్, దేశమందు;
నమ్మఁ జనదట్టివారిని; నమ్మ నమ్మ.

గీ. ధనమె ముఖ్యంబు, జనులకు, ధరణియందు;
ధర్మవిధముల, నది గూర్పఁ, దలఁపవలయుఁ,
గూర్చుకొను చుండుధనమును, గొంచ మైనఁ,
బాటుచేయంగ వల దెప్డుఁ, గీడు మూఁడు.

గీ. ధర సకలసుఖములగుటకె, గురువె సుండి!
గురువు బోధించునవి యెల్లఁ, గరము శ్రద్ధ,
వేఱుచింతలు గలుగక, వినుచు నున్న,
దిగులు లేకుండు, నారోగ్య మగును జుండి!

త్రిత్వము:—ఆహా! నీసుభాషితములు, నావంటివాని మనస్సునకే, చాల నచ్చుచున్నవి. ఎవరు చెప్పిననుసరే, నామనస్సునకుఁ గొంచె మయినను, నచ్చినే నచ్చునుసుమా! ఇది నాకుఁ బిన్ననాఁటినుండియు, నాతోఁ గూడవచ్చుచున్నవిచిత్రమయిన స్వభావమే.

కాని, గురువని, చెప్పినావు. గురు వనినతోడనే, నాకాలిమంట, నరాన తల కెక్కుచున్నది. గురు వనఁగా, నీయుద్దేశ మేమి? పాఠశాలలయందలిగురు వనియేనా? లేక మఱేదైననా? ఏమి? చెప్పుము.

ఆరోగ్య:—ఔను. పాఠశాలలయందలిగురు వనియే.

త్రిత్వము:—గురు వనఁగా, మతగురు వని కూడ నున్నదిగదా! లోకములో నెన్నెన్నివిషయములలో నైనను, మంచిమంచిమార్పు లెన్నెన్నియో! కలుగు చున్నవి; కాని, కొన్నికొన్నిమతములలోఁ, గొన్నికొన్నివిషయములలో, మంచి

మంచిమార్పులు గలుగకుండ, లోకాంతమువఱకు, నట్లే యుండు నట్లుగా, గట్టిబడు చున్నందునమాత్రము, నాకుఁ, జాల విచారముగా నున్నది. ఉదరపోషణోపాయములలోఁ బ్రధానమయినది యయినమతమునందు నష్టమును గష్టమును గలిగించు మార్పులు సుఖకరముగాఁ గలిగించుట, యెంతయుఁ గష్టమేగదా!

మనతాతముత్తాతల కాలమునుండియు, నెంద ఱెందఱు రిఫార్మరులు పుట్టినారురా? ఎంద ఱెందఱు రిఫార్మరులు గిట్టినారురా? సంస్కారుల మని, విఱ్ఱవీఁగువారల బోధ లన్నియు, దేశములో, వినువక, చిరకాలమునుండి, చిత్రముగను, నంతా కరముగను దలవిరియఁబోసికొని, యొడలు దెలియక తాండవము చేయు చున్న పూర్వాచారమహాపిశాచము నెదుట, భయంకరమయిన పెద్దతుపానుగాలికి, ఱెప్పన నెగిరిపోవు దూదిపింజెలవలె నయిపోవు చున్నవిసుమా!

ఆహాహా! ఈలోకములో నెల్ల, నెన్నివందలమతము లున్నవిగదా! ఎంతచిత్రము! మతములసంఖ్య వినినతోడనే, గుండె జల్లుమను చున్నది. మన యీ యొక్క హిందుదేశము నందు మాత్రమే, నూఱుమతము లున్నవట! మత మనఁగా నొక్క దేవుఁడు, నొక్క విధమయిన ధర్మమేకదా! యుండవలయును. విన్నావుగదా! సీమదేశమునందు, సుప్రసిద్ధుఁడును, బుద్ధిమంతుఁడు నయిన యొకమహావక్త, ధ్యానము సోమరితన మని, యొకమతమువారు చెప్పెద రని సత్యమును జెప్పి యున్నాఁడుసుమా! ధ్యానమే భక్తికిని, ముక్తికిని, మూలాధార

మని నిశ్చయముగా నమ్ముచుండిన మహామునీంద్రు లనేకులు నివసించుచుండిన యీభరతఖండమును దట్టియుద్దేశ మెంతయు నాశ్చర్యమును, సంతాపమును, గలిగింపక మానదుగదా!

మనదేశములో, ద్వైతాద్వైతవిశిష్టాద్వైతమతము లని, మూడుమతములు, సుప్రసిద్ధములు. ఈమతములలో, నొకమతమునారు, పుణ్యసంపాదనమునకై, బోధించు నతివిచిత్రమయిన ధనాకర్షణజ్ఞానమార్గమును, జాగ్రతగా వినుము.

నిజముగాఁ జేయులాభకర మయినబోధ, శూన్య మయినదియే యయినను, ననహ్యాకర మయినదియే యయినను, గురువులు దామీ భూలోకములో, దేవునితరువాత దేవుని యంతవారమనియుఁ, దమపాదములు గడిగి, యామహాపవిత్ర జలము, కొంచెము నెత్తిమీఁదఁ జల్లుకొని, మిగిలినది నోటిలో బోసికొని, నారాయణనామస్మరణము చేసికొనుచు, వెనుక ముందులుచూడక, కన్నులు మూసికొని, గుటుక్కున మ్రింగివేసినయెడల నానిమిషము మొదలుకొని, యెంతయినను పుణ్యము గలుగు నని, బోధించెదరట! ఇది, మనదేశమునందుఁ జిరకాలమునుండి వచ్చుచున్నమహాపవిత్రమయిన యాచార మేసుమా! ఆహా! యెంతమాయ! అంతటితో సరిపోయినఁ, గొంతవఱకు, బాగుగనే యుండును. తమపాదములకుఁ దడి జేగురుమన్ను రాయించుకొని, యొకచిన్న తెల్లగుడ్డమీఁదఁ దొక్కి, యొకరూపాయమొదలుకొని, నూఱో, లేక, యెంత కంటె నెక్కుడుగనో, వారివారిస్థితిగతులనుబట్టి, ధనము స్వీక

రించి, "మా పాదచిహ్నములు గంగయొడ్డున గుడిగట్టి, భద్రముగా, దేవతార్చనపెట్టెలోఁ బెట్టుకొని, దినదినమా గుడ్డమీఁదిపాదములకుఁ, బూజ చేయుచు, ధూపదీపనైవేద్యాదులు సమర్పించుచుఁ, బాదతీర్థమును మ్రింగుచుఁ, బూజచేసినపువ్వులు చెవులలోను, జుట్టులోను, బెట్టుకొనుచుండుఁడు. మీ కెంతైనను బుణ్యముగలుగును." అని శిష్యుల కాజ్ఞనొసంగి, వెళ్ళిపోయెదరట! ఆహా! మోసమునం దింతకంటెఁ జిత్రమయిన మోసము మఱియేది యున్నది.

పాపము! అమాయకు లగుటయాశిష్యు లట్టిసద్బోధలను, ఈశ్వరోక్తము లయినవేదవాక్యములుగా భావించి, యాలాగుననే చేయుచుఁ, బూజించుచున్నారనియుఁ, బితృదేవతలను వదలఁ జేయుచున్నారనియు, వినుకొనుచుండెదరట! ఆహా! ఇంతకంటె నాశ్చర్యకరమయినదియు, జింతాకరమయినదియు, అనారోగ్యకరమయినదియు నేమేది యున్నది. బాగుగా నాలోచించి, చెప్పుము.

ఆరోగ్య:—ఇప్పుడు నే నేమి చెప్పఁగలను? జనాభిప్రాయ పరివాహములలోఁ బడి, యుక్తాయుక్తరీతిగా, నావశక్యముగా కుంచుపుల్లలుగాఁ, గొట్టుకొనిపోవుచుండు లోకములోని వివిధమతముల నెల్ల, నించుక జ్ఞానదృష్టితో, నీవే చక్కఁగా నాలోచించి, నిశ్చయించుకొనుము. నీవు వివరించి చెప్పిన గురుపాదచిహ్న విచిత్రకథకంటె నత్యంతచిత్రమయిన కథ నేనొక్కటి చెప్పెదను. అందులకు నీ వేమి చెప్పెదవో

లోకములో, నీతిని స్థాపించి, యయ్యది, దినదినాభివృద్ధిం బెందునట్లుగా జేయునది, పరమపవిత్రాచార మయిన వివాహబంధమేకదా! అట్టివివాహాది కార్యములకు, నెంతయో కొంత ధన మత్యంతావశ్యక మయిన పని, వేఱుగఁ జెప్ప నక్కఱయే లేదు.

మనవారలలో ననేకు లిప్పుడిప్పుడు, లోకులయనుభవములను గాంచుచుఁ, గ్రమక్రమముగాఁ, గన్నుదెఱచుచు, నట్టికార్యములలో, నెక్కువగా ధనమును వ్యయముచేయక, సుళువుగాఁ దేలఁ బ్రయత్నించుచునే యున్నారు. కాని, కొందఱు ధనవంతులు, తమ గొప్పతనము జూపుకొనుటకో, ధనములేనివారు, పరులకడ నప్పుగాఁ దెచ్చియైనఁ జూపుకొనుటకో, డంబమున కట్టికార్యములలో, విశేషముగా ధనమును వెచ్చపెట్టి, యప్పులపాలయి, చెప్పుటకు శక్యముగాని నానావిధములయిన బాధల ననుభవించుచుండుటయు, నిప్పుడు చక్కఁగా నెఱిఁగిన విషయమేకదా!

లోకములో, మనుష్యలోకోపకారముగా, నానావిధముల బాధలఁ బడుచుండుట, నిరంతరము, జూచుచుండువాఁ డయినను, దేవుఁడు దన వివాహమునకు, లెక్కలేనన్నికోట్లు ఎక్కడనుండియో! కుబేరుని యొద్దనుండి కాఁబోలు! ఋణము దీసికొనివచ్చి, మహావైభవముతోఁ, దనపెండ్లిచేసికొని, హాయిగా, లోకములను గాపాడుచున్నాఁడట!

కాని, ఋణదాతలు, దామిచ్చినసొ[illegible] ఋణ్యవలయు

నని, యడుగ నారంభింపఁగా, నియ్యకొనుటచె, పాపము! దేవునకుఁ దేవుఁడగుటచే, నవరత్నములు చెక్కిన బంగారపుసంకెళ్ళు, ప్రతిసంవత్సరము, వేయుచుందురట; అయ్యో! ఎంత జాలికరమయినసంగతి! ఎంతయువిస్మయపాత్రమయిన యాశ్చర్యకరమయినవిషయము. సంక్షేపమయినమాయ గాక, మఱి యే దని చెప్పవచ్చును?

పిమ్మటఁ, బరమభక్తినిష్ఠపరు లయినధనవంతులును, బీదలును, దైవమునకు సంభవించినకష్టమునకును, నగౌరవమునకును, మిగుల జాలిపడి, ముక్కుపాయుర్థ్యములు సమర్పించి, దేవుని ఋణవిముక్తునిఁగాఁ జేయుటకై, పదులో, వందలో, వేలో, తప్పక ప్రతిసంవత్సరము నిచ్చి, యేమేమోటి కానుకయే యా బంగారపుసంకెళ్ళు తీసివేయుచు నుండి, కొంతవఱకు, సంతుష్టిని బొందు చుండెదరట!

దేవునిగొప్పఋణమును, భక్తశ్రేణి తీర్చుచుండఁగా, ననేక సంవత్సరములనుండి, తీర్చివేయుచున్నను, ఋణము దేవుని జీవితకాల మంతయు దీర్చినను నన్నికోట్లగుటచేఁ గాఁబోలు, నేటికిని వడ్డిలో నూఱవవంతైనను దీరకయే యుండియుండ వచ్చునుసుమా!

జ్ఞానసంస్కారము.

ఎనిమిదవ ప్రకరణము.

౧—

ఈలోకములో, వెలుగుచీకటులవలెనే, జ్ఞానాజ్ఞానములు రెండును, గూడఁగూడ, లోకమునందంతటను నడకలు నడచుచుండు నని మనము తెలిసికొనవలసి యున్నది. క్రమక్రమముగాఁ, గాలమే, 'జ్ఞానసంపన్నుల' ద్వారా తెగసి ప్రయత్నములచే, నజ్ఞానాంధకారమును నశింపఁజేసి. జ్ఞానమును బ్రకాశింపఁ జేయుచుండునుగదా! ముఖ్యాంశ మయిన యారోగ్యమును విడువఁగూడదు. ఇందును, గొన్ని మంచిసంగతులు చెప్పుచున్నాను. అవి యన్నియు, నారోగ్యమునకు మూలములనియే చెప్పవచ్చును.

గీ. దేశ మిది నాది, యనుచు, నుదె్ద పలుకయు,
లోక మంతయు, నొకటిగ, లోన నెంచి,
యెల్లవారల, సమదృష్టి, నుల్లమునఁ జూడఁ
గనుచు, సుఖమిండ, సుఖములు, గల్గ నగును.

గీ. భక్తులన్నిటఁ, దెలియు, సేవసుఖఁ గన నగును;
శాంతిసుఖములు గలుగంగ, సంతసమున;
రాజ్యమేలుచుఁ, గాపాడు రాజునందు,
భక్తి గల్గిన, సుఖ మగు భాగ్య మబ్బు.

గీ. ధర్మసత్యములల్ కాంతి కొంచెకపగుట,
న్యాయమార్గంబు, మదియందుఁ, బాయకుండ,
జనులు పొగడంగఁ, బ్రథితిని, జగతిఁ గనుచు,
రాజ్య మేలంగవలయును, రాజు, కరుణ.

గీ. మతము, పేరిమయే, యనునది, మఱిఁ, దలచుచు
నేను బ్రాహ్మణుండ ననుచు, నేను శూద్రుఁ
డ ననుచు, వెతలు నీర్ష్యలఁ, గంత యుండి,
భరతఖండంబు, యశమునె, నడ ముఁగాక!

అదిగో! మనము, సభ ముగింపఁజేయఁబోవు చుండు సమయమునకే మిలిటరీ కవి మిఠాయిరావును, కోకిలరావును, భరద్వాజమును, ఎక్కడికో వెళ్ళి, వచ్చుచున్నారు. ఓరీ! జ్ఞాపకమునకు వచ్చినది. మనతోఁ జదువుకొను చుండినరాధామాధవుఁ డేమయినాఁడురా? చాలకాలమునుండి కనఁబడుటయే లేదు. కారణము దెలియదు.

ఆహా! మనముఖ్యపాత్రుఁడారావు చేసినచిత్రము విన్నావు గదా! వాఁ డీమధ్య వేసవికాలపుసెలవులలో, నొకరాత్రి, తమ యింటిలోనిది, రెండువందలరూపాయలవిలువచేయుకంటెయొకటి మంచముక్రింద నున్నపెట్టెలోనుంచి, మారుతాళముతోఁ దీసి, నెమ్మదిగా, దాక్షారామభీమేశ్వరరావుగాడి యింటికి వెళ్ళి వానిని లేపి, యిద్దఱును గలిసివెళ్ళి, యావస్తువు నూటయేఁబది రూపాయలకమ్మివేసి, యారాత్రియే బయలుదేరివెళ్లి చెన్నపట్టణమునందొక పెద్దసత్రములోఁ బ్రవేశించినారట! తరువాత,

వాఁడు దల్లిదండ్రుల కొక్కఁడే కొడుకగుటచేతను, అందులోఁ బెంపుడుకుమారుఁ డగుటచేతను, అందఱును జాలవిచారింప సాగిరి. చుట్టుపక్కల గ్రామములలో నున్న తమబంధువులందఱ యిండ్లకు వెళ్ళి, యొక్కఁడును గనఁబడకుండుటచేతను, జనిపో యియుండవచ్చునని, కర్మచేయుటకుఁగావలసిన వస్తువులన్నియుఁ గొని, యంతయు సిద్ధముచేసినారట! కర్మచేయించుబ్రాహ్మ ణుఁడుఁగూడ నొకసమీపగ్రామమునుండి పిలిపినారట! చాల గ్రామములలో నున్నబంధువులందఱును వచ్చి యుండుటచేత నింటినిండ ననేక వెండివస్తువులుండుటచేత "యింటిదొంగ నీశ్వ రుఁడయినను బట్టలేఁ" డను సామెత చక్కఁగా సార్థకముగాఁ జేయఁబడుచు, నిల్లంతయుఁ గిటగిట లాడుచున్నదట! కొందఱు పిల్ల నియ్యవలె నని యనుకొనుచున్నా మని విచారింపసాగి రట! కొందఱు తమతమపిల్లవాండ్రను బెంపున కియ్యవచ్చి, లోపలలోపల నాస్తుల మొదలగునవానిని గూర్చి బాగుగాఁ దెలిసికొనఁ బ్రారంభించినారట! ఇంటఁ బ్రతిరోజునను, పది పదునైదు కుంచములబియ్యము వాడుచున్నవట! వారి కేమి లోటు? ఏడాదికిఁ, గాలిమీఁదఁ గాలువేసికొని కూర్చుండినను మొదల, నైదువేలరూపాయలు వచ్చునట! పైగ వడ్డీవ్యాపారము వల్ల, మూఁడువేలు వచ్చునట! ఈకారణములచేత, నెక్కడలేని బంధువులును, బిలిచినవారును, బిలువనివారును వచ్చి, యిల్లం తయు గుల్లచేసి పారవేయు చున్నారట! వేయేల? ఇల్లంతయు, పదినాలుగుభువనాల పెద్దదివ్యమైన భవనమేమో! వచ్చిన

పెద్దవారికేకలంగోడను, జిన్నపిల్లలయేడ్పులంగోడను, బదిసత్రము లవలె రణగొణధ్వనిఁగోనిండిపోవుచుండఁగా, నొకనాఁడు, పది గంటల కందఱును, భోజనములు చేయుచునుండునను, ఫైన్ డ్రెస్‌తో, ధగధగలాడెడురోల్డ్‌గోల్డ్ సులోచనములతోఁ, జేతిలో బెత్త మాడించుకొనుచుఁ, గిఱ్ఱుకిఱ్ఱు మను బూట్సుతో, మనవాఁడు వింతచూపులఁ జూచుచు దిగినాఁడట! వానినిజూచి, యింటనున్నవా .రందఱు దంగయిపోయినారట! వచ్చుచునే వచ్చి, తండ్రిగారినిఁ జూచి, „నాన్నగారూ! ఇప్పుడే సేఫ్‌గా వచ్చినానండి!" అని చెప్పఁగానే, పాప మాయన పెద్దవాఁ డగు టచేతను, నిజముగా వాఁడు, చనిపోయియే యుండినయెడలఁ, దమకుఁ బున్నామనరకబాధలు దప్పకకలుగునేమో యనియును, ఆ స్త్రీయంతయు నేమగునో యనియును, రాత్రియుఁ బగలును, నిద్రాహారములమీఁద దృష్టియే లేక యుండుటచేతఁ, గుమారునిఁ జూడఁగానే, చాలసంతోషించుచు, మధ్యమధ్య వెక్కి వెక్కి యేడ్వ నారంభించినారట!

„నాయనా! ఏమయినావురా? ఎక్కడకు వెళ్ళినావురా పెద్దవాళ్ళము మమ్మిట్లాగున నెందు కేడ్పించు చున్నావురా?" అనితల్లిదండ్రు లిరువురును మఱింతగట్టిగా, నేడ్చుటకుఁ బ్రారంభింపఁగా, „ఏమండీ! ఫియర్ ఏమీ లేదండి! పరీక్షపేపర్లలో మార్కులు వేయించుకొనుటకు మెడ్రాస్ వెళ్ళినానండి! ప్యాస యిపోయినట్లేనండి" అని యబద్ధములు చెప్పినాఁడట! అప్పు డందఱు నేడ్పులు మానివేసినారట! తరువాతఁ జాలఁ జిత్రము

జరిగినదిసుమా! వచ్చినపురోహితుఁడు ద్వారకకుపోవునాఁడు గాఁడు గదా! ఊరకపంపుటకూడ ధర్మముగాదు. కావున, నంతకంటె డబ్బుల్ ది యొవకాంటు, ధనవంతులుగాన, రెండువందలరూపాయలు చేతిలోఁ బెట్టఁగాఁ, జాలసంతోషించును, బైసికిలెక్కి వాగనిబెన్ అడేపనిగ నాయించుకొనుచు స్వగ్రామమునకు వెళ్లిపోయినాఁడట!

ఓరీ! ఇంకముందు, పురోహితులు, మోటార్కార్స్ మీఁద వచ్చి, తద్దినములు మొదలగుకార్యములు చేయించి, పోవుచుందురుసుమా! అప్పుడంతయుఁ జాలబాగుగా నుండునుసుమా! ఎర్లీమార్నింగుననే యంతయుఁ బూర్తియగుచుండును, అప్పుడు కాఫీటీల కేవిధమయిన యడ్డముండదు. పితృదేవతలు నేఁడాదికొకసారి శీఘ్రముగాఁదిని, త్వరగాఁ దరించుచుండుటను, నేవిధమయినయాటంకము నుండదుసుమా!

సిగరెట్:—ఈసమాచారమంతయు మార్గములోనే విన్నాను. ముఖ్యప్రాణరావును, భీమేశ్వరరావు నిద్దఱుగూడ, మంచిస్నేహితులే. ఈమధ్య నొకజ్యోతిష్కునిఁ బ్రశ్నలువేసి, ముందుసంగతులనుగుఱించి, బాగుగా నాలోచించి చెప్పవలయునని యడగినారట! అందు కాయన, నాసంగతి నంతయు ముందుగా నెఱిఁగినవాఁ డగుటచే, తారకములు, తిథులు, వారములు మొదలగునవియెల్లఁ జక్కఁగా నాలోచించి, లెక్కలువేసి, మిక్కిలి బాగుగా నున్నదనియు, ముఖ్యప్రాణరావున

కింక రెండుమూడునెలలలోఁ, బిడ్డవివాహము దప్పక సంభవించు ననియు జెప్పినారట! ఆసంగతి కిద్దఱును జాలసంతోషించు చున్నారట! లోకములో దత్తతపుత్రులయాలోచనలు చాల వఱకిట్టి వేసుమా! పెద్దవాడయిన తండ్రిగారిప్రాణములు గుటుక్కుమనినతోడనే, వారిద్దఱు నెన్ని చెన్నపట్టణములు, ఎన్ని కలకత్తాలు, ఎన్ని బొంబాయిలు చూచివచ్చెదరో, తరువాత వినెదము. తరువాతఁ, దప్పక, యంతయు, నావిధిలాగున నెగిరి పోవునుసుమా! అట్టిసంగతులను మన మీపదియేండ్లలో నెన్ని, వినియున్నాముకామ? ఎన్ని చూచినాముకామ? ఎవ్వ రేమి చేయఁగలరు? ఎవ్వని సొమ్మెవ్వఁ డేలాగున గుటుకాయించివేయవలయునో, యేలాగున భాగించి వేయవలయునో, యెవ్వరు చెప్పగలరు? ఏలాగునయినను, గానున్నది గాకమానదని యున్నదిగదా!

ఇంక మనస్నేహితులు మఱిద్దరునుగూడ నుండినఁగాని, మనసభకు నిండే యుండదు. ఎఱుఁగవా? వినలేదా? మనరాధామాధవుఁ డిప్పుడు, పూర్వపురాధామాధవుఁడు గాఁడుసుమా!, వాఁ డిప్పుడు దేశములో మహాపండితకవి యయి, గొప్పగొప్ప పట్టణములలో, నష్టావధానములు, శతావధానములు, నేత్రావధానములు చేయుచు, ననేకమెడల్సులు, కుండలములుమురుగులఁజో ళ్ళు, మొదలగునవిసంపాదించుకొని, యందులోఁగొన్ని మార్చివేసి భార్యనిరంతరము బాధించుచుండుటచేత; నామెపోరుడుకాగలేక, నగలుచేయించిపెట్టుచు, నెమ్మదిగా, సుఖముగా, గౌరవముగా,

సంసారసాగర మీఁదు చున్నాఁడుసుమా! మనస్నేహితులందఱిలో, వానిపనియే బాగుగా నున్నది. ఇప్పటికి, వానినిగురించి జరగినసభలలోఁ బదికోట్లచప్పట్లుమునను గొట్టినారని నాతో సుప్పొంగుచుఁ జెప్పినాఁడు. మనలో వాఁడు చాలఁబ్రఖ్యాతిఁ పురుషుఁడగుచున్నందుకు, మనమందఱమును సంతోషింపవలసినదే.

ఈమధ్య, నాకొకసారి కనఁబడినాఁడు. ఎన్నియో సంగతులనుగుఱించి, యెంతయో యుత్సాహముతో, మాటాడినాఁడు. ఎఱుఁగుదువుగదా! నాకు మతవిషయములు, పెద్దలవలనను, బుద్ధిమంతులవలనను, తెలిసికొనవలయు ననెడుయభిలాష చాలకాలమునుండి యున్న దని నే నదేపనిగ నీతోఁ జెప్ప నక్కఱలేదు. అట్టియభిలాష, నాకేకారణముచేతఁ గలిగియున్నదో, యదిగూడఁ గొంచము చెప్పెదను, వినుము.

నేటి కించుమించుగా నూఱు సంవత్సరములక్రిందట జీవించియుండిన మాపితామహు లగు శ్రీమన్నారాయణదీక్షితులుగారు, మనతెనుఁగు దేశమునందు, మిక్కిలి ప్రసిద్ధిఁ జెందిన గొప్పజ్యోతిశ్శాస్త్రపండితులు. ఆకాలమునం దాయన మహోన్నతదశయం దున్నసువర్ణగిరిసంస్థానాధిపతు లయిన, ధర్మపాలమహారాజుగారి సంస్థానమునం దాస్థానపండితులుగా నుండిరి. ఆమహారాజుగారికిఁ, జాలకాలమువఱకును, బుత్రసంతానము లేనందున, నాయన నిరంతర చింతాక్రాంత మనస్కులయి యుండెడివారు. ఒకనాఁ డారాజేంద్రుఁడు, మంత్రులు,

పురోహితులు పండితులు మొదలగునాశ్రితులనేకులు నిండి యున్న సభలోఁ గూర్చుండి రాజ్యాంగవిషయానేకవిషయములనుఁ గూర్చి, సంభాషించుచు, నెట్టకేలకుఁ దమకుంగల గొప్పవిచారకారణముం దెలియఁ జేసిరి. గతాగతవిషయములను దెలిసికొనుటయందు, మిక్కుటమగు సామర్థ్యముగలవారగుటచే, మానారాయణదీక్షితులుగారాసంగతినంతయు, నిమిషములో గ్రహించి, యించుక కన్నులు మూసికొని, యిష్టదైవమును బ్రార్థించి, జ్యోతిశ్శాస్త్రానుసారముగా, నాలోచించి యాలోచించి, యొకసంవత్సరములో, నామహారాజుగారికి, సర్వసుగుణ సౌందర్యవంతుఁడును, వంశపావనుఁడు నగునొకకుమారుఁ డుదయించు నని చెప్పియుండిరి. ఆసంతోషకర మయినవార్త వినినది మొదలుకొని, యామహారాజుగా రెంతయు, సంతోషముతోఁ గాలము గడుపుచుండిరి.

శాస్త్రములు చదివి యున్న, నందలిసంగతులను జక్కఁగా గ్రహింపలేక, శాస్త్రపండితుల మని, చెప్పుకొనుచుండెడివారలు, చెప్పెడిపంశ మూలయము నసత్యము లగుట నిశ్చయము. కాని, శాస్త్రము లెన్నఁడు నసత్యములుఁ గానేరవు. కావునఁ, జెప్పినప్రకారముగా నొకచక్కనికుమారుఁ డామహారాజుగారికిఁ, గలిగినందునఁ, జాల సంతోషించి, వారు మాకు వంశపారంపర్యముగా, సుఖముగా, నాచంద్రతారార్కముగా, ననుభవించుటకుఁ, జందవరా గ్రహారమును, బహుమానముగా నొసంగిరి. అందువలన, మా కిప్పుడు, సంవత్సరమునకు వేయిరూపాయలు వచ్చుచుండుటచే, నన్నవస్త్రాదుల కేవిధ

మయినలోపము లేకుండ, సుఖముగా, గౌరవముగా, కాలము గడపుకొను చున్నాము.

మాతండ్రిగా రగువిశ్వేశ్వరసోమయాజులుగారికి, మేము నలుగురుకుమాళ్ళము జన్మించితిమి. మాతండ్రిగారి కే శాస్త్ర మన్నను, నెంతయో యభిమానము. మాయగ్రసహోదరు లగు హరిహరశాస్త్రిగారు, దాము, మళయాళదేశమునకు వెళ్ళి, యక్కడ మంత్రశాస్త్రపండితులయొద్ద మంత్రశాస్త్రముసు జక్కగా నభ్యసించి, దేశమునకుఁ దిరిగివచ్చి, భూతవైద్యమువలన ధనము సంపాదింపవలయు ననెడితమయభిలాషను, దెలియఁ జేయుటచే, నందులకు, మాతండ్రిగా రంగీకరించినందున, నాయన మళయాళదేశమునకు వెళ్ళి, నేటికిరమారమి, పదిసంవత్సరములు గావచ్చినది. మంత్రశాస్త్రము నాయన యెంతవఱ కభ్యసించి యున్నారో కాని, మూఁడేసి మాసముల కొకసారి యైదేసివందలరూపాయలు మాకుఁ బంపుచుండెడువారు. వారట్లేలాగునఁ జేయఁగలుగు చున్నారో, మా తండ్రికి నిప్పటికిని దేవరహస్యముగానే యున్నది.

ఇంక మారెండవయన్నగా రగునారాయణదీక్షితులుగారు, మాతండ్రిగారు చెప్పుచుండు రామమంత్రమును జపించుచుండు పెద్దవా రగుటచేత, నింటివ్యవహారములును, వ్యవసాయపు వ్యవహారములును, జూచు చుండెడువారు. మామూఁడవయన్నగా రగువిశ్వేశ్వరావధానులుగారు, మాగ్రామమునకు సమీపముగా నున్న తమాషాపట్టణములో నున్న శ్రీమో

హిందీదేవతాలయమునకు సంబంధించి యున్న మహాదివ్యమయిన సత్రములో, స్థాపింపఁబడి యున్న సంస్కృతపాఠశాలయందుఁ, దర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము, అనుశాస్త్రములును, కావ్యాదులను జదువుకొనుచున్న యేఁబదియుండి విద్యార్థులలో, నొకరుగాఁ జేరి, యా సత్రమునందే, హాయిగా మూఁడు పూటలు భోజనము చేయుచు, నా పాఠశాలయందలి యుపాధ్యాయులలో నొకరగు బలిష్ఠశాస్త్రులవారియొద్ద, రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ననుమూఁడు కావ్యములను ముగించి, నైషధము నారంభించి, యిప్పటి కందులో, సగము ముగించి యున్నారు. ఈమధ్య నొకసారి, దసరాపండుగు సెలవులలో, మా యింటికి వచ్చి, తాము చదువుకొనినకావ్యములలోని, కొన్నిశ్లోకములను, మాతండ్రిగారియొద్దఁ జక్కఁగాఁ జదివిచెప్ప డాయన చాలసంతోషించిరి.

తరువాత, నైషధమహాకావ్యమునందలి కొన్నిశ్లోకములను జదివినప్పుడు, మాతండ్రిగారు, గీర్వాణాంధ్రములయందు, మంచియపారమైనపాండిత్యము గలవారగుటచే, నాశ్లోకములను విని, పరమానందము నొంది, గదిలో నున్నశ్రీనాథమహాకవివిరచితనైషధమహాకావ్యమును దెప్పించి, యందలి,

ఉ. అంతరమెట్టిదో యని, నిజాస్యముతోఁ, బ్రతిబెట్టి, రోహిణీ
కాంతుఁ బరీక్షసేయుటకుఁ గానటుపట్టిన భంగిలీల న

య్యెంతిధరించె భూషణములెల్ల వహించిన యంతమీఁద శు
ద్ధాంతవధూటియొక్క తెల్లియంబు నిచ్చినమించుటద్దమున్.

అనుపద్యమును జూపించి, „నాయనా! చదువు” మనిరి, అందులకు, మాయన్నగారు, మొట్టమొదట, నెంతయో యుత్సాహముతో „ఇదెంత” యని, యారంభించి, తికమకలతో, నట్టులో నొకరీతిగా, నాపద్యము నీడ్చి యీడ్చి, తుద ముట్టించిరి. అప్పుడు మానాయనగారు, మాయన్నగారినిఁ జూచి మందహాసముచేసి, „నాయనా! నీవు సంస్కృతమునం దెంత పాండిత్యమును సంపాదించుకొన్నను, ఆంధ్రకావ్యములలోఁ, బ్రధానము లయిన „మనుచరిత్రము” „వసుచరిత్రము” „ఆముక్తమాల్యద” అనుమూఁడుగ్రంథరాజములనుగూడఁ జదివిన, నీకుఁ గీర్వాణాంధ్రంబులయందుఁ, జక్కనిపాండిత్యము, తప్పక కలుగునని చెప్పి, యానాఁడే, యామూఁడుపుస్తకములను కొనుటకుఁ దగిన సొమ్మిచ్చిరి. ఆయన, యాపుస్తకములను గొని, యవిగూడ నిప్పుడు శ్రద్ధగాఁ జదువుకొనుచున్నారు.

ఇంక, నాసంగతి, సూక్ష్మముగాఁ, జెప్పుచున్నాను. వినుము. నేను మొట్టమొదట ప్రైవేటుగా సిగరెట్లెక్కువగాఁ గాల్చునట్టి స్వభావముగలవాఁడ నగుటచేత, ఫస్ట్ ఫెలోస్, నాస్నేహితులు, నాకు, సిగరెట్ రావని పేరుపెట్టి, పిలుచుచుందురు. కాని, మాయింట, నొకశాస్త్రియు, నొకదీక్షితులును, ఒకయవధానియు, నొకసోమయాజులు నుండుటచేతఁ, గాలానుసారముగా „రావు” గల పేరు పెట్టవలయు నని, మా

తల్లిదండ్రులు చక్కఁగా నాలోచించి, నాకు, బ్రహ్మానందరావని పేరుపెట్టి, పిలుచు చున్నారు.

ఈకాలమునందు, జనులలో, యజ్ఞాదులయందుఁ, పూర్వకాలమునందువలె, విశ్వాస మంతగాలేక, క్రమక్రమముగా నట్టివిశ్వాసము క్షీణించిపోవుచుండుటచే వేదశాస్త్రములును, గావ్యములు నంతగాఁ ధనమును సంపాదించుకొనుటకు, బలముగలసాధనములు గావని తలంచి కాఁబోలు, నా కింగ్లీషు విద్యను నేర్పించినచో, నే నే బియ్యే బియలో, యే మెమ్యే యెమ్మెలో, ప్యాసయి, దోసిళ్లతో రూపాయలు దెచ్చి, తమ చేతులలోఁ బోసెద ననునమ్మకము చాలఁ గలిగి యుండెడివారు.

ఈలోకములోఁ, దల్లిదండ్రు లాప్రకారముగాఁ దమ కుమాళ్లనుగుఱించి, యెక్కువ దూరాశలతోఁ గూడినయాలోచనలను గలిగియుండుట, యొకగొప్పవింత గాదుగదా! అయ్యది స్వాభావికము. తరువాత, నన్నొకచిన్నయింగ్లీషుపాఠశాలలోఁ, బ్రవేశపెట్టిరి. నేను, గ్రమక్రమముగా, నక్షరములను, జిన్న చిన్నమాటలను నేర్చుకొనుచుఁ, బ్రతిసంవత్సరపుఁ బరీక్షలలో జయముఁ గనుచుఁ, బ్రథమతరగతిలోకి వచ్చి, చక్కఁగా జదువుకొనుచు, సంవత్సరపుఁబరీక్షలో, జయముపొంది, రెండవతరగతియందుఁ బ్రవేశించి, చదువుకొను చుంటిని.

ఈప్రకారముగాఁ, గాలమొక మహాస్వప్నప్రవాహము వలెఁ గడచిపోవుచుండఁగా నొకనాటి సాయంకాలమున, సూర్యుఁ డస్తమించు చుండుసమయమునకు, నేను, నాస్నేహితు

తులతో నాకుకొని, యింటికి వచ్చునప్పటికి, నూయింటియొద్ద నిద్దఱు నిలచియుండిరి. నేను వారిం జూచి, ,,మీరెవ్వరు? మీ కెవ్వరియిల్లు కావలె" నని యడుగు చుంటిని. అంతలో మా తండ్రిగారు, లోపలినుండి, వీధిగుమ్మముకొద్దకువచ్చి, ,,అమ్మా! మీరెవ్వ" రని యడిగిరి. అందు కామె, ,,అయ్యా!. మాది శ్రీకృష్ణపురము కాపుస్థలము. ఈచిన్నవాడు నాకుమారుడు. తండ్రిలేనియీకుమారున కింగ్లీషు చెప్పించుకొనవలయు నను నుద్దేశముతో, మాయూరు విడిచి, యిక్కడకు వచ్చినాను. మేము మిక్కిలి బీదవారము. నాపేరు లక్ష్మీదేవమ్మ" యని యందురు. అని చెప్పినతోడనే, మార్గాయాసముచే, జాలబడలి యున్నవారిం జూచి, చాల జాలి నొంది, తెలివితేటలు గల మొగముగల యాచిన్నవానివంకం జూచి, ,,అబ్బాయీ! నీపే రేమి? నీవేమిచదువుకొనుచున్నా" వని యడిగిరి. అప్పు డాచిన్న వాడు, ,,అయ్యా! నాపేరు పార్వతీశము. నేను మెట్రిక్యులేషన్ క్లాసులోం జదువుకొను చున్నానండి" అని చెప్పెను.

అంతకుముందే, నాకింటియొద్ద నొకయుపాధ్యాయు నేర్పాటు చేయవలయు నని, మాతండ్రిగా రాలోచించు చుండిరి. కావున, సంతోషించి, నన్నుం జూచి, ,,నాయనా! వీరిని లోప లికిం దీసికొనవెళ్ళి, భోజనము పెట్టింపు" మని చెప్పిరి. అప్పుడు, నేను వారిని, లోపలికిం దీసికొనిపోయి, మాతల్లిగారితోం జెప్పి తిని. మాతల్లిగారును, వారిసంగతి నంతయు విని, స్త్రీస్వభావ మూలకపోదు గావున, గన్నుల నీరుపెట్టుకొని, వారిమొదల

నెంతయో జాలిపడి, యానాటిరాత్రి, వారికి భోజనముపెట్టిరి. తరువాత, మాతండ్రిగారు చిన్నవానిని, నాకింటియొద్దఁ జదువు చెప్పుటకు నిర్ణయించి, తల్లియును, కుమారుఁడును, మాయింటనే భోజనము చేయుచు నుండవచ్చునని, తెలియఁజేసిరి. అందులకు వా రెంతయు సంతసించిరి.

నేను ప్రతిదినమును, బగలు పదిగంటలకు, సరిగఁ బాఠశాలకు వెళ్లవలసి యున్నది. పాఠశాలకు ముందుగా రుదయ మూఁడుగంటలు మొదలుకొని తొమ్మిదిగంటలవఱకును, నాపాఠముల నన్నియుఁ, జక్కఁగాఁ జెప్పి, విడిచిపెట్టుచువారు. అదేప్రకారముగా, సాయంకాల మైదుగంటలకు, నేను బాఠశాలనుండి వచ్చినతోడనే, మరల నాలుగుగంటలవఱకును, మఱునాటి పాఠములను, జెప్పుచుఁ, బ్రతిపాఠముల నక్కడక్కడ నడుగుచువచ్చిరి.

ఇట్లు పగలంతయు, నుదయ మూఁడుగంటలు మొదలుకొని, సాయంకాల మూఁడుగంటలవఱకును, నామనస్సు గానుగలో నాడఁబడునట్లుగాఁ, జదువులో ముంచివేయఁబడుచు, రాపాడఁబడు చుండుటచేఁ, గ్రమక్రమముగా, నాయారోగ్యము చెడిపోవుట కారంభించినది. ఆసంగతిని, శీఘ్రముగా, మాతండ్రిగారు గ్రహించి, యంతటినుంచి, ప్రతిసాయంకాలము, నాయిష్టమువచ్చినట్లుగాఁ, గొన్నినెల లాడుకొను చుండవలయు నని తెలియఁజేసిరి. ఆప్రకారముగాఁ, బ్రతిదిన మాటలాడుకొను చుండుటచే, నా దేహారోగ్యము బాగుపడుట కారంభించుటయే

కాక, నామనస్సునకు సహిత మెంతయు సంతోషకరముగ నుండ నారంభించెను.

ఇట్లొకమాసము గడచినతరువాత, లక్ష్మీదేవమ్మగారును, పార్వతీశముగారును, మాయింటిపొరుగువారు, దమయింట నొకచిన్నభాగ మూరక, యద్దెలేకుండ నిచ్చుటచే, నందుఁ బ్రవేశించిరి. తరువాత, లక్ష్మీదేవమ్మగారు, మాగ్రామములోని ప్రతియింటికి, ముఖ్యముగా, సాయంకాలసమయములయం దందఱును, భోజనములుచేసి, మాటలతోడను, పాటలతోడను, ఆటలతోడను, గ్రంథకాలక్షేపములతోడను, వేదాంత సంభాషణములతోడను, సంతోషముగా నుండునప్పు డరిగి, చిన్నవారలకు, పెద్దవారలకును, గోపుపాట, గోవిందారామపాట, లంకాయాగము, కుశలవకథ, హనుమద్రావణసంవాదము, పార్వతిపెండ్లి, దక్షయాగము, జోలపాటలు, భద్రాద్రియాత్ర, సీతమ్మశోకము, మొదలగుపాటలు నేర్పుచు, గావలసినపదార్థములను దెచ్చుకొనుచు నందఱికిని, దలలోనినాలుకవలె మెలఁగుచు, మిగులశ్రావ్యముగాఁ బాడుటయం దెక్కువసామర్థ్యము గలిగినవా రగుటచే, నందఱిచే, సంతోషపూర్వకముగా, సాయము చేయఁబడుచుఁ, "పాటలలక్ష్మీదేవమ్మగా" రనుపేరిట, నందఱికంటె నెక్కువగా నెంతయు సుఖముగాఁ, గాలము గడపుకొను చుండిరి.

ఇంటియొద్దఁ బార్వతీశముగారు, నాకుఁ జక్కఁగాఁ జదువు చెప్పు చుండుటచేతను, నాశరీరమునం దారోగ్యము

బాగుగా నుండుటచేతను, నాకుఁ జదువునం దభిలాష దినదినాభివృద్ధి నొంద నారంభించెను. నేను గ్రమముగా, నుదయమునను, సాయంకాలమునందును, బార్వతీశముగారు, గ్రొత్తగాఁ గాపుర మున్నయింటికిఁ బోవు చుంటిని. వా రప్పుడు, కాపుర మున్నయింటిదొడ్డిలో, ననేకవిధము లయినపక్షులకలకలధ్వనులతో, నానందజనకంబుగ నుండెడు నొకగొప్ప తియ్యమామిడిచెట్టు గలదు. ఆచెట్టుక్రింద, నొకచాఁపమీఁదఁ గూరుచుండి, నాపాఠములను జదువుకొను చుండెడువాఁడను.

జ్ఞానభాస్కరము.

తొమ్మిదవ ప్రకరణము.

పార్వతీశముగారికిఁ, బదిమంది స్నేహితులు గలరు. ఆకాలములో, దేశమునందు, బ్రహ్మసమాజ మతమునుగుఱించి యెక్కువగా, సంభాషణములు జరుగు చుండెడివి. ఏకాలము నందు నేదేశమునందు నేవిషయమునందును గ్రొత్త యొక వింత గదా! దేశములో, ననేక ముఖ్యపట్టణములయందు, బ్రహ్మసమాజములు స్థాపింపఁబడు చుండెను. వారు ప్రతిదినము, శ్రీరాజారామమోహనరాయలు వారిం గూర్చియుఁ, గేశవచంద్రసేనులుగారినిఁగూర్చియు, ననేకపత్రికలనుండియు, ననేకగ్రంథములనుండియు, నెన్నియో విషయముల నెంతయు నుత్సాహముతోఁ జదువుచుండిరి. అవి యన్నియు, నాకుఁ గొంత దెలియుచుండినను, గొంత దెలియక యుండినను, మిగుల శ్రద్ధతో, వినుచుండెడువాఁడను. వారప్పుడప్పుడు, శనివారముసాయంకాలముననో, యాదివారముసాయంకాలముననో, యందఱుఁ జేరి, కొంతసేపు కీర్తనలు పాడుచుండియుఁ, గన్నులు మూసికొని కొంతసేపు ప్రార్థనచేయుచుండియుఁ, గాలము గడపుచుండెడు వారు. అదియంతయు, నామనస్సునం దేర్పడ నున్నమితమహానందదివ్యభవనమునకుఁ బునాదిగనుండెను.

వారుపాడుచుండెడు కీర్తనలన్నియు మతవిషయములను, విశేషముగాఁ, దెలిసికొనవలయు ననుప్రోత్సాహమును, నామన స్సునందెక్కువగాఁ గలిగింప నారంభించెను. ఆకారణముచే నే నామతమునుగూర్చినయనేకగ్రంథములను జదివి, కొంతకాలము చక్కఁగా నాలోచించినపిమ్మట, నాబ్రహ్మసమాజమతమునం దేయితరమతమునం దును లేనినూతనసుఖదాయకవిషయము లం తగా లేకుండుసట్లే నామనస్సునకుఁ జక్కఁగాఁ బొడకట్ట నారం భించెను. కావునఁ, గ్రమక్రమముగా నామతమునందు నాకు విశ్వాసము, క్షీణింప నారంభించెను.

ఈలోకములో, నేవిషయమునందైనను, భిన్నాభిప్రా యములుండుట స్వభావసిద్ధమేకదా! అట్టు లుండుటవలననే యభివృద్ధి గలుగు చుండును. సత్యము నెఱుంగుటకు సరియగు మార్గ మేర్పడుచుండుటకు, లేశమయినను, సందేహములేదు. నే నాకాలమునందుఁ జదువుకొను చుండెడుపాఠశాలయందు, మతవిషయము లేవియు, నేర్పఁబడు చుండకయున్నను, మతాం శములయం దెక్కువగా, జ్ఞానమును, సంపాదించుకొనవలయు ననెడియభిలాష నాకుఁ గలుగుచుండుటకుఁ బ్రధానకారణము బ్రహ్మసమాజమతమే యని చెప్పవలసి యున్నది. పిమ్మట, నేడెనిమిది వివిధమతములకు సంబంధించిన యనేకగ్రంథములను జదువు చుండెడువాఁడను. అదియంతయు, నీ వెఱుఁగనివిష యము గాదుగదా!

తరువాత, నకస్మాత్తుగా, నొకనాఁడు మనరాధామాధ, వుఁడు, నన్నుఁ జూడ వచ్చెను. వచ్చినతోడ,నే, వానిం జూచి క్షేమసమాచారముల నడిగి తెలిసికొని, ''యీతఁడు, వేదములను, శాస్త్రములను, బురాణములను, జదివి, గొప్పపండితుడయి, దేశములోని గొప్పగొప్పపండితులతో, సహవాసమును గలిగియున్నాఁడు. చాలమంది మతబోధకులతోడఁ, బరిచయము గలిగి యున్నాఁడు. ఇంక నాసందేహములు దీఱవచ్చు" ననుగొప్పయాశతో, వాని కనేకప్రశ్న లడిగితిని. ఆతఁడవి యన్నియుఁ, దలయూఁచుచు వినివిని, ''మిత్రుఁడా! జ్ఞాననేత్రము నించుక, తెఱచిచూడుము. లోకము, వివిధమతాభిప్రాయప్రవాహములలోఁ, గొట్టుకొనిపోవు చుండుట, నీవు సులభముగాఁ, జూడఁగలవు."అని, శ్రీమద్భాగవతమునుండియు, శ్రీమద్భగవద్గీతా గ్రంథరాజమునుండియుఁ, గొన్నిభాగములు భక్తి యెంతయు నుట్టిపడునట్లుగా, నెంతయు శ్రావ్యముగాఁ జదివి, మందహాసము చేయుచు, వెళ్ళిపోవుచు, వెళ్ళిపోవుచు,

గీ. పంచభూతంబులందుండి, ప్రభవమందు
జీవిజాలంబు, జగమునఁ, జిత్రగతులఁ,
గాల మెంతయొ! యెట్లులో! కడవుచుండి,
పంచభూతంబులకు నేగుఁ, బ్రకృతియగుట.

గీ. నీడ, ఫలముల, నొసఁగుచుఁ, బొడిఁ గఱపు
వసుధఁ బొడమచుఁ, బెరుఁగుపాదపముల
పత్రములవలె, పుష్పము, ఫలములవలెఁ

బాణివృక్షంబుపత్రిముల్, ప్రాణికోట్లు,
మేలొ! కీడునొ! చేయుచు, రాలు నెపుడొ!

గీ. శైశవంబున, నిశ్చింత, జరపి జరపి,
యౌవనమున నాశల, విషయములఁ, జిక్కి,
వార్ధకంబున, మునివృత్తి, వశమె యగుచు,
నలసి, మనసునఁ బరమాత్మఁ, దలఁచు చుండి,
తనువుఁ దృజియించు, మనుజుండు, ధరణిఁ దుదకు.

గీ. ఒరులకష్టంబులను గాంచి, యూరకొనక,
చేయుకొలఁదిని సాయంబుఁ జేయు చుంట,
మొల్లవారలఁ, దనవలె, నెంచుకొనుట,
యదియ, మత మంచు, నెంచెద, నాత్మయందు,

గీ. అలసట నొసంగుతలఁపులఁ, దలఁపకుంట
పరుల భాధించుపలుకులఁ, బలుక కుంట,
చింత లొసఁగంగ, మోసముల్, చేయకుంట
యదియఁ మత మంచు, నెంచెదనాత్మయందు.

గీ. తాను జేసినమేలును, దలఁప కుంట,
పరులు మేలును జేయంగఁ, బరముముదముఁ
జెంది, వారికి మేలునె, చేయు చుంట,
కీడు సల్పినవానికిఁ, గీడు నెపుడుఁ,
జేయ కుంటయు, మేలునె, చేయుచుంట,
యదియ మత మంచు, నెంచెద, నాత్మయందు.

గీ. నిర్మలం బగుహృదయంబు, నిర్మల మగు

దేహమును గల్గి, మేలుగా, దేహయాత్రఁ,
జేయు చుండిన, శాంతితోఁ, జెందుసుఖము;
మతము, యది యంచు, నెంచెద, మానసమున.

అని చదివి, ‚‚ఇదియేసుమా లోకసార” మని నాకు నచ్చునట్లుగా జెప్పి, వెళ్ళిపోయినాఁడు. ఇప్పు డెక్కడ నున్నాఁడో నాకుఁ దెలియదు.

బీడీదాస్:—ఓరీ! మిఠాయిరావ్రూ! మీరు వెళ్ళినపని యేమయినది?

మిఠాయి:—బాగుగా జందాలు పోగుపడుచునేయున్నవి. ఉపాయశాలి యయినమన తారకరాంగారి యుపదేశము మీఁదఁ దలపెట్టుటయును, గాకపోవుటయునా? ఇంక మనము స్థాపింపఁ బోవుచున్న ‚‚పక్షిరక్షకసమాజము” తప్పక, బాగుగ నెరవేరుటకు, దోమకాలంతయినను సందేహము లేదు. నామాట నమ్ము. పదిమంది బ్రతుకఁగలరు. అనేకజీవులు సుఖపడు చుందురు. మనమో, లోకోపకారము చేసినవార మగుదుము. ఆపుణ్యము మన కంటకుండగూడ దక్కునుగదా! ఇప్పటి కేఁబదివేల రూపాయలు పోగుపడినవి. మనత్రిలోకచంద్రమహారాజుగారు మనముతలపెట్టినసత్కార్యమున కేఁబదివేలరూపాయల నిచ్చెద మనుసంతోషకరమయిన వార్తను దెలియఁ జేయుచు మనసంఘాధ్యక్షు లగుతారకరాంగారికొకయుత్తరమును వ్రాసియున్నా రనుసంగతి నీవు విని సంతోషించుచునే యుండవచ్చును.

ఆరోగ్య:—స్నేహితులారా ! మీరును, బరోపకారవిషయములనుగుఱించియే, సంభాషించుచున్నారు, అదినాకు, బరమసంతోషమే ఇంక వినుటకు చాలరాత్రి యగుచున్నది. ఈ లోకములో, నారోగ్యమునుగూర్చి, యేమతమువా రయినను, బరమసంతోషముతోఁ, గన్నుల నద్దుకొని, యవలంభింపవలసినయమూల్యము లయినవజ్రములవంటి ముక్కలు నాలుగైదుచెప్పి, నేను జెప్పఁదలచిన దంతయు, సూక్ష్మముగా ముగించెదను.

గీ. జ్ఞాన మెంతయుఁ గలయొకకవివరుండె,
యాశ గలగించు మది, నని, యనుచుఁ దెలిపి,
యాశ బాధించు మది, నని, యనుచుఁ, దెలిపి,
వితుదవలె నంచుఁ, దెల్పఁడే వింత గాఁగ?

గీ. అవని, జీవులబంధనం బాశయొకద!
యాశ లేకున్నఁ, గృషి లేదు, లేశ మైనఁ,
గాంచు నభివృద్ధి జగమాశ గారణముగఁ,
గాన, నాశఁ గల్గి, మనాశ మానవలయు.

గీ. జన్మ, జరయును, దుఃఖముల్, జగమునందు;
జాయ, బిడ్డలుఁ, జంతయే, జగతిఁ; గాన,
నంటి యంటనివిధమున, నవని మనుచు
నున్న, నారోగ్య మెంతయు, నొదవుఁ జుండి!

గీ. సుఖము, మనసునఁ గను చున్న, సుఖమువలెనె,
చింత, మనసునఁ గను చున్నఁ, జింతవలెనె,

యింద్రజాలంబుపగిదిగ నెసఁగుజగము,
మనసుప్రతిబింబ మగుచుండి, మదికిఁ దోఁచు.

గీ. చిత్ర మగు చుండుజగమున, జీవికోట్లు,
సుఖము, దుఃఖంబుఁ, జెందెడు నఖిలగతుల;
సుఖము, దుఃఖంబు, నొకటిగాఁ, జూచుజీవి,
యవని నారోగ్య మెంతయు నందుఁ గాదె?

గీ. చింత, యారోగ్య మంతయుఁ, జెఱచుఁ, గాన,
జ్ఞాన మెంతయు, మదియందుఁ, గాంచు చుండి,
మృతులఁ దలపోసి, సతతంబు, గతముఁ దలఁచి,
చింతఁ జెందంగఁ జన దెప్డుఁ జిత్తమందు.

గీ. కనుచు నుండంగఁ, గాలంబు, గడచు చుండుఁ;
గాల మంతయు, మేలుగాఁ, గడపవలయు;
నెట్టు లున్నను నంతయుఁ, దుట్టతుదకు,
మిథ్య యనుజ్ఞానమును గల్గి, మెలఁగఁ జనును.

గీ. కామలోభాదు లిల, నాశఁ, గలుగఁ జేయు,
బహువిధంబుల, మన ననువాసరంబు,
గంతు లిడు చుండు; జ్ఞానంబుఁ గలిగి, దాని,
నాపి, బంధింప, నారోగ్య మగును జుండి!

తిత్త్వము:—అహా! నీవిప్పుడు చెప్పిన వెంతజ్ఞానబోధ కము లయినసంగతులు! నీ కెంత తెలివి యయిన నున్నదినుమా! ఈలాగున దేశమంతయుఁ దిరిగితిరిగి, లెక్చెర్లమీద లెక్చెర్లిచ్చిన మొదల, నూటికిఁ దొంబదిమంది, తమశరీరములమీఁద నుండెడు

నగలను, చేతియుంగరములును, గంటెలును, గాసులపేర్లును, ఎంతవిలువగలనగలనయిన నూడదీసి, నీచేతిలోఁ బెట్టకమానరు. అప్పుడు, మన మారోగ్యగ్రంథములతోడను, ఆరోగ్యశాలల తోడను, దేశ మంతయు నక్కిఱిబిక్కిఱి యగునట్లుగా ముంచి వేయవచ్చును. నీ కున్న తెలివి సార్థకముగాఁ జేసికొనవలయు నని కోరుచున్నాను. అప్పుడే నీవు దేశమునకు మహోపకారము చేసినవాఁడ వగుదువు.

ఆరోగ్య:—యస్. బయూల్ మీాన్స్. ఈవచ్చువేసవి కాలపుసెలవులలో, నొకబూన్ కొట్టివత్తము, ఆంధ్రదేశమం తయు, హిరణ్యాక్షునివలెఁ, జుట్టఁబెట్టవలయును.

తిత్వము:—మిత్రులారా! నేఁడు మన కందఱకును, వైకుంఠయేకాదశివంటి మహాపుణ్యదిన మని గట్టిగా నమ్మవలెను. మనము చిన్నవాండ్ర మయినప్పటికిని, స్టూడెంట్స్ మయినప్పటికిని, ఇదియే మొదటిమీాటిం గయినప్పటికిని, ఎంత జయప్రదముగా జరగినది! ఇదిగో! నే నిప్పుడే, నాజేబులోని చుట్టలును, సిగరెట్లును, బీడీలును, దీసి, ముక్కలుముక్కలుగా విఱిచి, పారవేయు చున్నాను. చిన్నవాఁ డయినప్పటికి నారోగ్యరావు, శ్రీమయుని యాలోచింపక మనయందఱిమేలు కొఱకును, జెప్పిన హితోపదేశములు, నామనస్సులో, నెంతయో లోతుగా నాటి, యెంతచక్కఁగాఁ బనిచేసినవి! మనమీాటింగు లోఁగూడ, లాంఛనము లన్నియు, బాగుగనే జరగు చున్నవి.

ఎప్పుడు, నల్పారంభమే, మహాఫలమునకును, మహాశ్రేయస్సు
నకును, మూల మగు చుండునుగదా!

వాట్! వాట్! అదిగో! సిగరెట్ రావుగారును, బీడీ
దాసుగారును, మీటిం గని యయిన నాలోచింపక, క్రీపిం
గును గ్రిపింగును బట్టుకొని, ఇంగ్లీషుతోను, దెలుఁగుతోను,
దిట్టుకొనుచు, బాగుగాఁ గొట్టుకొనుచుఁ, దన్నుకొనుచున్నారు.
అయ్యో! పాపము! బీడీదాసుగాఁడు, సిగరెట్ రావును, గూబ
గుంయి మనునట్లుగాఁ, జేతికొద్ది, ఒకలెంపకాయ తీసికొట్టి,
గొడుగుతోఁ, జేతిమీఁదఁ గొట్టినాఁడు. అయ్యో! సిగరెట్
రావుగాఁడు పడిపోయినాఁడు!

భరద్వా:—ఎక్కడిదిరా ఈయాల?

త్రిత్వము:—స్కాటు గాఁబోలు! అదిగో! మనఫ్రెం
డ్స్, ఉపకారరావును, వామనరావును, వచ్చుచున్నారు.

ఉపకార:—అబ్బో! నేటికి, నేఁడుగూడ నొక స్కాటు
నైతిని. డబ్బయినేమి? ఈడ్రెస్సు చూచినమొదలుఁ, జాల
ముచ్చటగా నున్నది. ఇదివేసికొన్నప్పటినుండియు, నెక్కడలేని
తెలివియుఁ, జురుకుతనమును, సత్తువయు, వచ్చుచున్నట్లుతోఁచు
చున్నది. ఈబెల్టు, ఈదుస్తుకట్టయు, ఈరంగురంగులరుమాలును,
నాకొక క్రొత్తయందమును గలిగించుచు, నన్నొకక్రొత్తవాని
వలె మార్చివేయుచున్నవి. స్కాటు నయినా నని, నాలో
నేను, సంతోషించు చుండుటవలన నింతయు లాభము లేదు.

ప్రతిరోజున నేదియో యొక యుపకారకార్యము దప్పక చేయు చుండ వలయును.

గీ. శాంతిఁ జింతింపు మోమానసంబ! పేర్మి
నిష్ట మగుచేల, దైవంబె, సృష్టి చేయుఁ,
గష్టమే, భువి, హెచ్చుగాఁ, గానఁబడదె!
బలులు, దుర్బలులకు, నిల బాధ లిడరె?

గీ. చిత్ర మగుఁ గాదె లోకంబు చింతచేయఁ?
జింత, సుఖమున, భువి నీదుజీవికోట్లు;
జననమరణంబు లివి రెండు, జగమునందుఁ,
బగలు, రాత్రియు, జీవికి; వశమె యెఱుఁగ?

గీ. మనసు, మాటయుఁ, గార్యంబు, మంచి యెపుడుఁ,
గలిసి యుండంగ, మనుజుండు, గాంచు చుండి,
తెల్లవాఱిన దాదిగ, దినదినంబుఁ,
జేత నగునంతమేలునె, చేయవలయు.

ఓహో! నాదెబ్బిస్సును, నాదుస్తుంగన్నియు, నాకీవి నడకయును, జూచుచుండెదుపిల్లలును, బెద్దలును, ముసలి వాండ్రు, నందఱుఁ, దెల్లతెల్లపోయి, చూచుచుఁ, దప్పుకొని పోవుచుందురు. ఇదిగో! స్కూలుపిల్లలు, కొట్టుకొనుచున్నారు. పాపము! ఈచిన్నవాని చెయ్యి, పెద్దకప్పలాగుననే, యుబ్బి పోయినది. అయ్యో! పడిపోయినాఁడే! వీనిని, బుజముమీఁదఁ దీసికొనిపోయి, వైద్యశాలలో నప్పగింపవలసియున్నది. ఒక్కఁ డను మోసికొని పోలేను. ఓరీ! వామనరావూ! రారా! ఓరీ!

ఏమిరా! నీ వంత నీరసముగా నడచుచున్నావు. నీవుచూచిన నింతయున్నావు. నీచేతిలోని దుడ్డుఁగఱ్ఱఁజూచిన నంతయున్నది. నీవు నడచుచు వచ్చునప్పుడు, నీవేదుడ్డుఁగఱ్ఱను దీసికొనివచ్చుచున్నావో! లేక, నీచేతిలోనిదుడ్డుఁగఱ్ఱయే నిన్నుఁదీసుకొనివచ్చుచున్నదో యని, నాకు సందేహాముగలిగి, చాలనవ్వు వచ్చినది.

వామన:—ఇదిగో! వచ్చినాను. (అని యిద్దఱును సిగరెట్ రావును, మోపికొని పోవుచున్నారు.)

జ్ఞానభాస్కరము.

పదవ ప్రకరణము.

తారక:—మిత్రులారా! ఇప్పుడు, సభ ముగిసిన దని మీ రనుకొనవద్దు. దయచేసి, మీరందఱును, బదినిమిషములు కూర్చుండవలయు నని, నాకోరిక. నాప్రార్థన. మన మెప్పుడును బూజ్యు లయినమనపెద్దల మంచిపూర్వాచారములను, దప్పించి వేయఁగూడదు. సభ ముగిసినతరువాతఁగూడ, సభలోనివా రెవ్వరయినను, బుద్ధిమంతులు గొన్నికొన్ని ముఖ్యాంశములు చెప్పవచ్చును.

దేశమును, బాగుచేయుటకు, మనము సదా పాటుపడు చుండవలయు నని, ముఖ్యముగా నుత్తరహిందూస్థానములోను, దక్షిణ హిందూస్థానములోను, దేశమందంతటను, బెద్దపెద్ద యుద్యోగములలో నుండుటచేతను, బాగుగా జరుగుఁబాటుకు దగినంత డబ్బుండుటచేతను, డబ్బున్నను, లేకపోయినను, జీవనము జరగుటకుఁ గావలసినంతమట్టు కెంతయో, యేలాగుననో చేతిలోఁ బనుచుండుటచేతను, విద్యాధికు లయినపెద్దలును, వారిని విడచిపెట్టలేక, యంటిపెట్టుకొని యుండెడుపిన్నలును, గొప్పగొప్పసభలో, చిన్నచిన్నసభలో చేయుచు, దేశము యొక్క పురోభివృద్ధికరతకును, మనవిద్యార్థులే, ముఖ్యముగా

నుండవలసినవా రని, యనేకవిధముల వినువారిమనస్సులలో, బాగుగా నాటుకొనునట్లుగా, గంభీరోపన్యాసములు చేయుచున్నారు.

విద్యార్థులుగా నుండుకాలమునందు, విద్యాభ్యాస మందుమాత్రమే, ముఖ్యముగా దృష్టి యుంచవలసినవిద్యార్థులు, రాజ్యాంగాది విషయములలో సంబంధమును గలిగించుకొనవలయునని బోధించుట, యనర్థదాయక మనునంశము నించుకయు నాలోచింపక, యదియే పనిగాఁ గొందఱు చెప్పుచున్నారు. ఎఱుఁగుదువా? ఇప్పుడు మన ఆరోగ్యరాప్తుచదివిన

గీ. కామలోభాదు లిల నాశఁ గలుగఁజేయ,
బహువిధంబుల, మన సనువానరంబు,
గంతు లిడు చుండు; జ్ఞానంబుఁ, గలిగి, దాని,
నాపి బంధింప, నారోగ్య మగును జుండి!

అనుపద్యములోని ''వానరం'' బనుశబ్దము, నా కిప్పుడొక ముఖ్యాంశమును, జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది.

ఈలోకములోఁ, బ్రధాన మతముగా నుండవలసిన మతము, కరుణమతమేకదా! అట్టివిషయములో, మతగ్రంథములకు, శ్రీశంకరాచార్యులవారును, శ్రీరామానుజాచార్యులవారును, శ్రీమాధవాచార్యులవారును, దమతమజ్ఞానము ననుసరించి, వేలువేలుమహాభాష్యగ్రంథములను వ్రాసి, భక్తికిని, ముక్తికిని, మొట్టమొదట విగ్రహారాధనమే ముఖ్య మని యొకరును బహునామధారణమే ముఖ్య మని యింకొకరును, ముద్ర

ధారణమేముఖ్య మని మఱియొకరును, సిద్ధాంతములను స్థాపించి నట్లే, పైపద్యమునకు భాష్యమును వ్రాసి, సిద్ధాంతమును జేయు చున్నాను. వినండి. నేను హృదయపూర్వకముగా, మేలునే కోరి, చెప్పుచున్నాను. అగ్రహింపవల దని నాప్రార్థన.

వానరము లనఁగా, మర్కటములేకదా! మర్కటము లనఁగాఁ గోఁతులేకదా! కోఁతుల కస్థిరచిత్తము లుండుట, స్వభావసిద్ధమేకదా! బాలురుకూడ, స్థిరచిత్తముగలవారుగ నుండకుం డుట, స్వభావసిద్ధమేకదా!

చదువుకొను చుండుపట్టణములయందుఁ దల్లిదండ్రులు గలపిల్లలవిషయములో, మనమంతగా, నాలోచింపవలసిన పనియే లేదు. కాని, యితరగ్రామములలోఁ, దల్లిదండ్రులు గలపిల్లలవిషయములో, మనము, కొంచెము నిదానించి, బాగుగా నాలోచింపవలసి యున్నది.

„ఏమండీ! ఈలాగున నాటలు మీఱిపోవు చున్నవి! చదువు లీలాగున నయిపోవు చున్నవి! బాలురు స్వేచ్ఛామహా దేవతకుఁ బరమభక్తు లయిపోవు చున్నారు.” అన్నిటికిఁ దోషు, దేశమునందలి కొందఱు బుద్ధిమంతులే, „దేశసేవ” యని, పిల్ల లమనస్సులు, చెడఁగొట్టివేయు చున్నారు.” అని, యనేకు లనుగ నారంభించు చున్నారు.

సంవత్సరముపొడుగునను, బిల్లలమనస్సు లీప్రకారముగా, నాటలలోనే మునిఁగిపోవు చుండుటఁ, జూచుచుఁ జూచుచు. నూరకుండుట, యంతగా, లాభకరముగాఁ గానఁబడదు. మీఁదు మిక్కిలి, తలలు పగులఁ గొట్టుకొను చుండుటయుఁ,

గాళ్లను, జేతులును, విఱుగఁగొట్టుకొను చుండుటయుఁ, బిమ్మట వైద్యశాలలకుఁ బోవుచుండుటయుఁ గూడఁ దటస్థించుచుండుట వినుచున్నాముకదా! పిల్లలందఱు నీకాలములో గొలుసుఁ ద్రెంచుకొని పాఱిపోవుకోతులవలెను, బోనులలోనుండి తప్పించు కొనిపాఱిపోవుపులులవలెను పాఱిపోవు చున్నారుగదా!

సంవత్సరపుఁబరీక్షలింక నధమము, మూఁడుమాసము లున్నవనఁగ నైనను, మంచికట్టుదిట్టములు చేసి, యాటలఁ గట్టిపెట్టించివేసి, పిల్లలమనస్సులు, చదువుమీఁదనే, తదేకదృష్టిగా నుండునట్లు చూచుట, మనకు ముఖ్యాంశ మై యున్నది. మాయుపాధ్యాయుఁడుగారు, దాము చదువుకొను చుండుకాలమునఁ, గొందఱుపిల్లలు, మిక్కిలి తెలివిగలవారై యుండుటచేత, డబ్బుల్ప్రమోషనునకుఁ దగియుండెడువారట! ఈకాలములో, డబ్బుల్ లాన్ డ (ట్రిబ్బుల్ డిప్రి) మోషనునకే, తగిన పిల్లలే, ప్రతితరగతియందును, జాలమంది యున్నారని, చెప్పుటకు వేళనయినను, సందేహము లేదుసుమా!

ఈవిషయమును లక్ష్యమును, జ్ఞానాభివృద్ధి నపేక్షించు మా పైయధికారులకు, వినయపూర్వకముగా, మనవిచేసికొనవలయు ననెడు నాతీర్మానము నామోదించువా రందఱును, జేతు లెత్త వలయు నని ప్రార్థించు చున్నాను.

అందఱు:—హాస్యదృష్టి గలబుద్ధిమంతుఁడ వయిన నీకీ గ్రీకారముగా, నుపకారము చేయఁ దలఁచితివని, నిశ్చయించి మ, మే మందఱ మొప్పుకొన కుందుమా? తప్పక యొప్పు

న్నారము. చేతు లెత్తుటయే కాదు. మీరు చెప్పిన
ం, నవశ్యాచరణీయాంశ మగుటచే,గౌరవసూచకముగా,
ను, నిలువఁబడు చున్నారము.

తారక:— మిత్రులారా! మీ కండఱకును, నాయనేక
ులు. నేను జెప్పఁదలఁచిన సంగతియంతయు, నింత
ముగించుచున్నాను. నేను జెప్పఁదలఁచిన సంగతులింత
గా, యున్నవి. అవియన్నియు, మీ రండఱుఁ బ్రితిదిన
జూచి, తెలిసికొనుచున్న సంగతులే యగును. మనకు
ాలక యున్నది.

ఆరోగ్య:—ఇంక మనమందఱము, సంధ్యాప్రార్థన చేసి,
ే కావచ్చును.

అందఱు:—నిలువఁబడి,కన్నులుమూసి కొనుచున్నారు.

ఆరోగ్య:—(నిలువఁబడి, కన్నులు మూసికొని) స్వయం
వును, సచ్చిదానందస్వరూపుండవును, సృష్టిస్థితి
రణ మహాశక్తిస్వరూపుండవును, సకలచరాచర ప్రపంచ
వెలుపలను, లోపలను, సంపూర్ణముగా నిండియుండు
వును, సర్వలోకారాధ్యుండవును, నగు నోపరమేశ్వరుఁడా!
తాపూర్వకము లగుమావందనములు గైకొనుము. సచ్చిం
జేయుమాప్రియత్నము లన్నియు,సఫలము లగునట్లుగాఁ
దయార్ద్ర హృదయంబున, నాశీర్వదింప, సదా నిన్ను
యపూర్వకముగాఁ బ్రార్థించు చున్నారము.

మాహృదయమును తెప్పించును, ధర్మమార్గములయం
ర్ధించు చుండునట్లును, మాచేయుప్రియత్నము ల

బహోపకారకరంబులుగ నుండునట్లు ననుగ్రహింప, విన
కముగాఁ బ్రార్థించుచున్నారము.

అందఱు:—కన్నులు దెఱచి చూచుచున్నా

ఆరోగ్య:—స్నేహితులారా! మన వేసవికాల రేపటితో ముగిసిపోనున్నవి. ఇంక దేశములో, నించు ప్రతియింటి యందును, „ప్యాసయినాఁడు" „ప్యాసయినది" „ఫెయిలయిపోయినాఁడు" „ఫెయిలయిపోయినది" లును, కొన్నిరోజులవఱకును, బిల్లలేమి, తల్లిదండ్రు తోషించుచుండుటయుఁ, జింతించుచుండుటయు, మటయు నారంభింపనున్నవిసుమా!

మఱియు, „అదృష్టములుతక్కువ" „తెలుస వ" „చదువునకుఁదక్కువ" „ఆటలెక్కువ" „ఫ క్కువ" „జీతములెక్కువ" „ఇంకఁజదువక్కరలేదు న్పించివేయవలయును" అను మొదలగుమాటలుగూడ వినఁ భింపనున్నవిసుమా!

విద్యార్థులారంభమునుండియు, భయభక్తు శ్రద్ధగాఁ జదువుచుండినయెడల, సర్వమును జయ నెఱవేఱుటను సందేహ ముండదుగదా!

సభా దేవుఁ డనుగ్రహించినయెడల మన మిట్లు మఱి యొకసారి చేరవచ్చును. చాలరాత్రి యయినది. రండి. వె

అందఱు:—వెళ్ళిపోవుచున్నారు.

T. V. Subba Rao

శ్రీరామా ప్రెస్, రాజమండ్రి.